Pubilshed from Tirupathi
PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 299 Issue No : 299 | గురువారం Thursday | జూలై 16, 2026 16 JULY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# తూ.. మీ బ్రతుకులు చెడ..!



- ఇవేమి రాజకీయాలు.
- ఎవరికోసం..ఎందుకోసం ఇలా..
- రక్త సంబంధాలలో కూడా రాజకీయాల..?

- కన్న పేగును కూడా కట్టడి చేస్తారా..
- ఈ తప్పు ఎవరిది..నాయకులదా..అధినాయకత్వందా..
- వేదాలు ఏమి చెబుతున్నాయి..
- చరిత్ర నేర్పిన గుణపాఠం ఏమిటీ..
- మనిషి మరణాన్ని కూడా మీకోసం వాడుకొంటారా..
- కుటుంబ కలహాలను ప్రోత్సహించిందెవరు..
- నీతులు చెప్పడానికేనా..ఆచరణ లేదా..
- ఎవడు ఎప్పుడు నేర్పాడురా ఈ విష సంస్కృతి..
- మీతోనే ప్రజా స్వామ్యం..ప్రజా సంక్షేమం..
- బుద్దిలేనిది ప్రజలకా... పాలించే ప్రభువులకా..
- ఓ నీతి లేని మానవ...మానవత్వం ఏదిరా..
- ఓ మనిషి మార్పు చెందురా..





(రామమోహన్ రెడ్డి)

మానవ సమాజానికి కుటుంబ వ్యవస్థ పునాది. వివాహం, రక్త సంబంధం లేదా దత్తత ద్వారా ఏర్పడే వ్యక్తుల సమూహాన్ని కుటుంబం అంటారు. ఇది సమాజంలో సభ్యులకు భావోద్వేగ భద్రతను, సంస్కృతిని మరియు రక్షణను అందిస్తుంది. భారతదేశంలో ఇది ప్రాచీన కాలం నుండి వస్తున్న వ్యవస్థ. తల్లిదండ్రులు దైవంతో సమానం. మనకు జన్మనిచ్చి, ప్రాణంగా చూసుకునే అమ్మ, అడుగడుగునా దారి చూపే నాన్న ఈ ప్రపంచంలో మనకు దొరికిన అత్యంత గొప్ప వరం. వారి స్థానాన్ని ఏదీ భర్తీ చేయలేదు. తల్లిదండ్రులకు ఆడపిల్ల పుడితే ఆ కుటుంబంలో కూతురు ఒక వెలుగు లాంటిది. ఆమె తల్లిదండ్రులకు మంచి స్నేహితురాలు, ఆపదలో ధైర్యం. కొడుకుతో సమానంగా కూతురు కూడా తల్లిదండ్రులకు ఆసరాగా ఉంటుంది.నేటి సమాజంలో ఆడపిల్లలు ఉన్నత చదువులు చదువుతూ, అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారు. కుటుంబానికి ప్రేమను, సంతోషాన్ని పంచడంలో కూతురు ముందుంటుంది.

ఇతరుల ప్రయోజనాలను, భావాలను పట్టించుకోకుండా కేవలం తన స్వంత లాభం, సుఖం లేదా ఆనందం కోసం మాత్రమే ఆలోచించడాన్ని స్వార్థం అంటారు. ఇది పరోపకారం లేదా నిస్వార్థతకు పూర్తిగా విరుద్ధమైనది. పరిమితిలో ఉంటే ఆత్మరక్షణకు అవసరం, కానీ హద్దులు దాటితే సమాజంలో అశాంతికి, బంధాలు దెబ్బతినడానికి కారణమవుతుంది. పుట్టిన ప్రతి జీవికీ తప్పని సరిగా వచ్చేది చావు లేదా మరణం. తప్పించుకోలేనిది ఎప్పుడు వచ్చేదీ తెలియనిది మరణం. హిందూ పురాణాలలో అమృతం సేవించిన దేవతలు మరణం లేకుండా చిరావుయువులుగా ఉన్నారు.

2 లో



## ముద్రగడకు కన్నీటి వీడ్కోలు..

### ముద్రగడ పద్మనాభం పాడె మోసిన వైఎస్ జగన్

ప్రజాభూమి ప్రతినిధి, కాకినాడ :

కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం భౌతిక కాయానికి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళు లర్పించారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో ముద్రగడ కుటుంబ సభ్యులను పరామర్శించిన వైఎస్ జగన్.. వారిని ఓదార్చి, ధైర్యం చెప్పారు. ముద్రగడ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముద్రగడ అంత్యక్రియల్లో పాల్గొన్న వైఎస్ జగన్.. ఆయన పాడె మోశారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకు వైఎస్ జగన్ కిర్లంపూడిలోనే ఉన్నారు. ముద్రగడ ఇంటి ఆవరణలో అంత్యక్రియలు నిర్వహించారు.

- మిగతా 2లో..

## పట్టిసీమ వల్లే కృష్ణా డెల్టాకు సిరులు



**2015 నుంచి ఇప్పటి వరకూ 450 టీఎంసీల తరలింపు**

- పోలవరం లాంటి ప్రాజెక్టులపై గత పాలకుల నిర్లక్ష్యం దేశద్రోహం
- గోల్డెన్ క్వాడ్రిలేటరల్ లాగే నదుల అనుసంధానం జరగాలి
- వంశధార నుంచి పెన్నా వరకూ రివర్ లింకేజి లక్ష్యం
- ఎన్టీఆర్ జిల్లా పవిత్ర సంగమం వద్ద గోదావరి జలాలకు సీఎం జలహారతి
- కేఎల్ రావు 124వ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులు


వివరాలు లోపల పేజీలో

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

పట్టిసీమ ప్రాజెక్టు వల్లే కృష్ణా డెల్టాలో రైతులు సిరులు పండించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 2015 నుంచి ఇప్పటి వరకూ పట్టి సీమ ప్రాజెక్టు నుంచి 450 టీఎంసీల గోదావరి వరద జలాలను తరలించినట్టు వెల్లడించారు. రూ.1300 కోట్లతో నిర్మించిన పట్టి సీమ డెల్టాతో పాటు రాష్ట్రంలో విలువైన సంపద సృష్టికి కారణమైందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం వద్ద కృష్ణా-గోదావరి నదుల పవిత్ర సంగమం వద్ద గోదావరి జలాలకు ముఖ్యమంత్రి జల హారతి ఇచ్చారు. సంప్రదాయ పంచె కట్టులో వచ్చిన ముఖ్యమంత్రి కృష్ణా- గోదావరి నదుల సంగమ ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జలాలకు పుష్పమాల, వస్త్రాలు, పసుపు-కుంకుమలు సమర్పించారు.

అనంతరం ప్రముఖ ఇంజనీరు కేఎల్ రావు 124వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "సాగునీటి రంగానికి సేవలు అందించిన కేఎల్ రావుగారి 124 జయంతిని పురస్కరించుకుని ఇంజనీరుగా స్ఫూర్తిని ప్రతీ గ్రామానికీ తీసుకెళ్లేలా ఆయన ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తుంది. పట్టి సీమ నుంచి గోదావరి జలాలు కృష్ణమ్మ చెంతకు చేరి కృష్ణా డెల్టాను సస్యశ్యామలం చేస్తున్నాయి. ఏడాదిలో పట్టి సీమ పూర్తి చేసి కృష్ణాడెల్టాను కాపాడిన ఘనత తెలుగుదేశం పార్టీది. 80 టీఎంసీలతో కృష్ణా డెల్టాలోని 13 లక్షల ఎకరాలను స్థిరీకరించాం.

## సిఎం, మంత్రి నారాయణలపై సిఐడి కేసు కొట్టివేసిన ఎపి హైకోర్టు




ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాజధానిలోని అసైన్డ్ భూముల అంశంలో సిఎం చంద్రబాబు, మంత్రి నారాయణపై సిఐడి నమోదు చేసిన కేసును ఎపి హైకోర్టు బుధవారం కొట్టివేసింది. ఆళ్ల రామకృష్ణారెడ్డి వేసిన పిటిషన్‌కు ఎలాంటి ఆధారాలు లేవంటూ.. ఈ కేసును హైకోర్టు తిరస్కరించింది.

- మిగతా 2లో..

## "మహిళలకు అభయం.. సమాజానికి గౌరవం"

**అనకాపల్లి జిల్లా పోలీసుల సరికొత్త వినూత్న సేవ: 'అభయ' ఘనంగా ప్రారంభం**

ప్రజాభూమి ప్రతినిధి,నక్కపల్లి:

మహిళల భద్రత, రక్షణ మరియు సాధికారత ధ్యేయంగా అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన "అభయ" ప్రత్యేక కార్యక్రమమును బుధవారం నాడు నక్కపల్లి సమీపంలోని వేంపాడు టోల్ ప్లాజా వద్ద గల భారతీ కన్వెన్షన్ హాల్లో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ?ఈ వినూత్న కార్యక్రమాన్ని హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు.

- మిగతా 2లో..






## ఎపి ఎప్‌సెట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఎపి ఎప్‌సెట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ షెడ్యూల్ బుధవారం విడుదలైంది. ఇటీవల ఎపి ఎప్‌సెట్ ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. దీంతో తొలి విడత ప్రవేశాలకు కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విద్యాశాఖ అధికారులు బుధవారం విడుదల చేశారు. జులై 20 నుంచి 29 వరకు మొత్తం పది రోజుల పాటు రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లింపు ప్రక్రియ కొనసాగనుంది. విద్యార్థులు అప్‌లోడ్ చేసిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ జులై 22 నుంచి 31వరకు చేపట్టనున్నారు.

2 లో

## రోజుకు 280 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం

### వాతావరణ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటున్నాం

- దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను సీఎం గాడిన పెడుతున్నారు
- వరుసగా రెండో ఏడాది ట్రూ డౌన్ అమలు చేయబోతున్నాం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : దేశంలో ట్రూ-అప్ విధానాన్ని అమలు చేసిన ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, ట్రూ-డౌన్ అమలు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వమేనని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

2 లో..

## టిటిడికి ఒక్కరోజే రూ.96.98 కోట్ల విరాళాలు

### కొత్త డోనర్ పాలసీ అమలుకు ముందు టీటీడీ ట్రస్టులకు భారీగా విరాళాలు

ప్రజాభూమి ప్రతినిధి, తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ట్రస్టులకు కొత్త డోనర్ పాలసీ అమలుకు ముందు రోజు భక్తులు భారీ ఎత్తున విరాళాలు సమర్పించారు. మంగళవారం ఒక్కరోజులోనే రూ.96 కోట్ల 98 లక్షల విరాళాలు అందగా, ఇది ఇటీవలి కాలంలో నమోదైన అత్యధిక విరాళాల్లో ఒకటిగా నిలిచింది.



టిటిడిఅధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఆన్‌లైన్ ద్వారా 2,354 మంది, ఆఫ్‌లైన్ ద్వారా 106 మంది భక్తులు విరాళాలు సమర్పించారు. మొత్తంగా 2,460 మంది దాతలు వివిధ ట్రస్టులకు తమ విరాళాలను అందజేశారు.

2 లో..

## సంపాదకీయం

### నదుల అనుసంధానమే పరిష్కారం

ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు వెనక్కి పోయాయి. ఇప్పట్లో వానలు పడతాయన్న భరోసా లేదు. ఈ క్రమంలో తాగు,సాగునీటి సమస్యలతో పాటు ఆహార పదార్థాల లభ్యతపైనా ఆందోళన కలుగుతోంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ చర్యలపై కేంద్రం నిర్ణయాలు తీసుకోవాలి. ఈ నెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ సమావేశాల్లో ఎల్‌నినో పరిస్థితులు, ప్రత్యామ్నాయాలపై చర్చించాలి. సాగు,తాగునీటికి శాశ్వత ప్రణాళికలపై చర్చించాలి. కేవలం రాజకీయ ఎజెండాలతో ముందుకు సాగకుండా, వాటిని పక్కన పెట్టి ప్రజల కోసం నేతలు ఆలోచన చేయాలి. నదుల అనుసంధానం ఇందులో ప్రధానమైన సమస్య. మనదేశంలో ఎన్నో జీవనదులు ఉన్నాయి. వీటిని సన్మార్గం పట్టిస్తే దేశంలో కరువు కాటకాలకు వీలుండదు. నదులను అనుసంధానించడం, జలరక్షణనను జాతీయ విధానంగా తీసుకోవడం తక్షణావసరంగా గుర్తించాలి. రాష్ట్రాల మధ్య తగవులు తీరాలంటే ఇదే మంచి పద్ధతి. నదుల్లో నీరు సముద్రంలోకి వృథాగా పోకుండా మళ్లింపు చర్యలు తీసుకోవాలి. దీనికి నదుల అనుసందానం చేయాలి. అలాగే నీటి సంరక్షణను కేంద్రం ఆధీనంలోకి తీసుకుని ఆయా రాష్ట్రాల అవసరాలను నెరవేర్చగలగాలి. ఇది చాలా ప్రధానమైన సమస్య. ఈ వర్షాకాల సమావేశంలో పార్లమెంట్ దీనిపై ఎన్నిరోజులైనా చర్చించాలి. అలాగే సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఎన్నివేల కోట్లు అయినా నిధులు కేటాయించాలి. అప్పడే దేశం ఎల్‌నినో లాంటి పరిస్థితులు వచ్చినా తట్టుకుంటుంది. ఎల్‌నినో ప్రభావాన్ని మనం ఆపలేం కనుక, దాని వల్ల కలిగే నష్టాన్ని తగ్గించవచ్చు. అందుకు ఇప్పటి నుంచే సరైన ప్రణాళిక, శాస్త్రీయ దృష్టి, సమర్థమైన ప్రభుత్వ విధానాలు, రైతులకు సకాలంలో మద్దతు అత్యవసరం. లేకపోతే వాతావరణ సంక్షోభం కేవలం వ్యవసాయాన్నే కాదు.. దేశ ఆహార భద్రతను, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, కోట్లాది ప్రజల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉంది. భారతదేశంలో దాదాపు 60 శాతం వ్యవసాయం ఇప్పటికీ వర్షాలపైనే ఆధారపడి ఉంది. ముఖ్యంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు, పత్తి వంటి పంటలు ఎక్కువగా వర్షాధార ప్రాంతాల్లోనే సాగవుతాయి. వర్షాలు తగ్గితే దిగుబడులు పడిపోతాయి. రైతుల ఆదాయం తగ్గుతుంది. అప్పులు పెరుగుతాయి. చివరకు దేశ ఆహార భద్రత కూడా ప్రమాదంలో పడుతుంది. అందుకే వాతావరణ మార్పు అనేది కేవలం ప్రకృతి సమస్య కాదు.. అది ఆర్థిక, సామాజిక, ఆహార భద్రతకు సంబంధించిన పెద్ద సవాల్‌గా గుర్తించాలి. ఇటీవలి సంవత్సరాల్లో భారతదేశం తీవ్ర వాతావరణ వైపరీత్యాలను వరుసగా చూస్తోంది. ఒకవైపు రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, మరోవైపు కొద్ది గంటల్లోనే నెల రోజుల వర్షం కురిసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జూన్‌లో భారీ వర్షాలు, ఆగస్టు లేదా అక్టోబరులో తీవ్ర పొడి వాతావరణం వంటి అసాధారణ పరిస్థితులు సాధారణమైపోతున్నాయి. పశ్చిమ వాతావరణ కల్లోలాలు, వేడి గాలులు, ఆకస్మిక తుఫాన్లు సంప్రదాయ వాతావరణ చక్రాన్ని పూర్తిగా మార్చేశాయి. ఈ పరిస్థితుల్లో రైతులు గత అనుభవాల ఆధారంగా పంటలు వేయడం ప్రమాదకరంగా మారుతోంది. ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గితే దాని ప్రభావం కేవలం రైతులకే పరిమితం కాదు. మార్కెట్లో ధరలు పెరుగుతాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతుంది. గోధుమలు, బియ్యం, పప్పులు, వంటనూనెల ధరలు పెరిగితే ద్రవ్యోల్బణం కూడా అధికమవుతుంది. గతంలో గోధుమలు, కొన్ని రకాల బియ్యం, చక్కెర ఎగుమతులపై ఆంక్షలు విధించాల్సి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం దేశీయ అవసరాలను ముందుగా తీర్చాల్సిన పరిస్థితి ఏర్పడటమే. వాతావరణ మార్పులు ఇప్పుడు భవిష్యత్ ప్రమాదం కాదు.. వర్తమాన వాస్తవం. ఒకప్పుడు ఋతువులు సమయానికి వచ్చేవి. వర్షాలు ఒక క్రమంలో కురిసేవి. రైతులు వాటిని ఆధారంగా చేసుకుని సాగు ప్రణాళికలు రూపొందించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రపంచ పరిస్థితులు కూడా భారత్‌కు కొత్త సవాళ్లు విసురుతున్నాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు కారణంగా ఇంధనాలు, ఎరువులు, ఖనిజాల ధరలు పెరుగుతున్నాయి. ఇవి వ్యవసాయ వ్యయాన్ని మరింత పెంచుతున్నాయి. ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల నిల్వలు ఉన్నప్పటికీ, రబీ సీజన్‌కు సరిపోతాయా అనే సందేహాలు ఉన్నాయి. వాతావరణ మార్పుల కారణంగా పంటలపై తెగుళ్లు పెరిగితే పురుగుమందుల అవసరం కూడా అధికమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు మాత్రమే సరిపోవు. రైతులు వాతావరణానికి అనుగుణంగా పంటల ఎంపిక, సాగు పద్ధతులు మార్చుకోవాలి. మట్టిలో సేంద్రియ పదార్థాన్ని పెంచడం కూడా అత్యంత అవసరం. ఆవుపేడ, కంపోస్ట్, పెరటి ఎరువులు, జీవబొగ్గు వంటి సహజ వనరులను వినియోగించడం ద్వారా నేల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది. దీంతో వర్షాలు ఆలస్యమైనా పంటలకు రక్షణ లభిస్తుంది. రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గిస్తూ సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో పంటల బీమా వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. ముఖ్యంగా వర్షాధార ప్రాంతాల్లోని రైతులంద రికీ బీమా రక్షణ కల్పించాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు త్వరితగతిన పరిహారం అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలి. అలాగే బహుళ పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా ఒకే పంటపై ఆధారపడే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. దేశ ఆహార భద్రతను కాపాడాలంటే ఉత్పత్తి పెరగడం మాత్రమే కాదు.. నిల్వ సామర్థ్యం కూడా పెరగాలి. ప్రస్తుతం పంట కోత తర్వాత సరైన గిడ్డంగులు లేక లక్షల టన్నుల ధాన్యం వృథా అవుతోంది. ప్రతి గ్రామం లేదా మండల స్థాయిలో ఆధునిక గిడ్డంగులు నిర్మించి, రైతుల భాగస్వామ్యంతో నిర్వహించే విధానాన్ని అమలు చేయాలి. యువ పారిశ్రామికవేత్తలను ఈ రంగంలో ప్రోత్సహిస్తే గ్రామీణ ఉపాధి పెరగడంతో పాటు ఆహార నిల్వ వ్యవస్థ కూడా బలపడుతుంది. వాతావరణ మార్పులు ఇక తాత్కాలిక సమస్య కాదు. రాబోయే దశాబ్దాల్లో ఇవే వ్యవసాయ విధానాలను నిర్ణయించే ప్రధాన అంశంగా మారనున్నాయి. అందువల్ల ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు, రైతులు, సమాజం కలిసి ముందస్తు ప్రణాళికతో పనిచేయాలి.

## తూ..మీ బ్రతుకులు చెడ..!

మరికొంతమంది చిరంజీవులుగా పేర్కొనబడ్డారు.వారిని చూసామని,ఉన్నారని నిజ నిర్ధారణ చేసిన వారు ప్రస్తుతం లేరనేసి సత్యం. చావు పుట్టుకలు అనేవి ప్రకృతి నియమం మరియు సృష్టి యొక్క చక్రం. "పుట్టిన ప్రతి ప్రాణికీ మరణం తప్పదు" (జాతస్య మరణం ధ్రువం) అనేది సనాతన ధర్మం, భగవద్గీత వంటి గ్రంథాలలో చెప్పబడిన పరమ సత్యం. మనిషి జీవితంలో పుట్టుక ఒక ఆరంభమైతే, చావు అనేది అంతం కాదు.. ఆత్మ ప్రయాణంలో ఒక భాగమని ఆధ్యాత్మిక విశ్వాసాలు చెబుతున్నాయి. ఈ ఉపోద్ఘాతం ఎందుకయ్యా అని అనుకోవచ్చు కొంతమంది అపర మేధావులు.ఈ భూమి మీద పుట్టిన చరా చర జీవ రాశులలో అన్నింటి లో ఉత్తమ జన్మ మానవ జన్మ అని పురాణాలు చెబుతున్నాయి .అసలు భూమిపై మనిషి పుట్టుక అనేది వందల కోట్ల సంవత్సరాల జీవ పరిణామ క్రమంలో ఒక భాగం. దాదాపు 350 కోట్ల సంవత్సరాల క్రితం సముద్రంలో ప్రాణం మొదలైంది. ఆ తర్వాత జరిగిన పరిణామాల ద్వారా ఆదిమానవుడు ఆవిర్భవించి, లక్షల సంవత్సరాల క్రితం ఆఫ్రికాలో ఆధునిక మానవుడు ఉద్భవించాడని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. దీని ఆధారంగా మనిషి పుట్టుక ప్రారంభంలో కులం,మతం, జాతీ వంటి విభేదాలు ఎక్కడ కూడా లేవని చెప్పాలి.కోతి నుండి ఆదిమానవునిగా రూపాంతరము చెందినప్పుడు ఈ బేధాలు ఎక్కడ కూడా చెప్పబడలేదనేది సత్యం.ఆ తరువాత పరిణామ క్రమంలో మనిషి లో మార్పు మొదలై ఈ ఔహిక ప్రపంచంలో కి వచ్చాక అన్ని రకాల భేదాభిప్రాయాలు పుట్టుక రావడం జరిగిందనేది యాదార్థం. ఇలా మారుతున్న కాలాన్ని అనుసరించి మనిషి స్వార్థం వైపు అడుగులు వేయడం ప్రారంభించాడు.ఆ స్వార్థం ప్రేగు బంధాలను సైతం తెంపి వేసే స్థాయికి చేరుకున్నాయంటే నేటి మన పాలకుల తీరని చెప్పక తప్పదు. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చోటు చేసుకోవడం అత్యంత అమాననీయమని చెప్పాలి. నేడు కాపు ఉద్యమనేత మాజీమంత్రి సీనియర్ రాజకీయ నాయకులు



ముద్రగడ పద్మనాభం మరణాంతర పరిణామాలు చూస్తుంటే తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోంది.ముద్రగడ పద్మనాభం (అధికారిక గెజెట్లో ముద్రగడ పద్మనాభరెడ్డి; 1953 జనవరి 22 -- 2026 జూలై 14) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన రాజకీయనాయకుడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, కాపుసంఘం నాయకుడు. గతంలో భారత జాతీయ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు పనిచేసి, 2014 నుండి కొంతకాలం ఏ పార్టీ లోనూ చేరకుండా ఉన్నాడు. ఆ తరువాత 2024 సార్వత్రిక ఎన్నికలు సమయంలో 2024 మార్చి 16న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ)లో చేరాడు.

వైసీపీ పార్టీ లో చేరిన తరువాత ఆయన పై వచ్చిన విమర్శలకు తలోగ్గకుండా కావు నేత ఆయిన ప్పటికి పద్మనాభ రెడ్డి గా గెజిట్ మార్పు చేసుకుని వైసీపీ లోనే కొనసాగుతూ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. బుధవారం ఆయన స్వగ్రామం లో అంత్యక్రియలు అధికార లాంచానాలతో పూర్తి అయ్యాయి.

ఇదంతా ఒక గోప్ప వ్యక్తి కి జరిగే అంతిమ సంస్కారం.ఇక్కడ ముఖ్యమైన అంశం ఏమిటంటే ఆయన మరణాంతరం తరువాత జరిగిన పరిణామాలు చూస్తుంటే రాజకీయ ప్రయోజనాల కోసం రక్త సంబంధాలను కూడా మలినం చేస్తున్నారంటే ఈ రాజకీయ నాయకులను ,ఈ రాజకీయ నాయకుల ముసుగులో పార్టీలు నడిపే నాయకత్వాన్ని చూసి భరతమాత ప్రసవ వేదన పడుతుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నికలు ,ప్రజాస్వామ్య వ్యవస్థ, అధికారులు తీరు చూసి విసిగి వేశారిపోయిన ప్రజలు ఒక నాటి ఆంగ్లేయులు పాలనను గుర్తుకు తెచ్చుకుంటారని స్వాతంత్ర్య ము రాక మునుపే చక్రవర్తి రాజగోపాలాచారి చెప్పిన విదంగా నేటి రాజకీయ నాయకుల తీరు ఉందని గంటా పథంగా చెప్పచ్చు. భరత మాత గడ్డపై కాలు మోపిన పరాయి దేశస్తులు ఈ దేశ సంపదను దోచుకుని పోతే మన పాలకులు వారి సంపాదన కోసం యావత్ భారతావనిని దోచుకోవడం లో తేడాలు వస్తున్న నేపథ్యంలో ప్రేగు బంధాన్ని కూడా అవహేళన చేస్తున్నారా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. తెలుగు ప్రజలకు ఐద దశాబ్దాల క్రితం పురుడు పోసుకున్న విధ్వంసం రాష్ట్ర విభజన తర్వాత అధికార దాహం కోసం ప్రజలిచ్చే అధికారాన్ని అడ్డుపెట్టుకుని అప్పనంగా దోచుకున్న సొమ్ము దాచుకోవడం లో వస్తున్న వచ్చిన తేడాల కోసం రాత్రికి రాత్రే నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి నిస్సిగ్గుగా రక్త సంబందాలను నడి బజారులో నవ్వుల పాలు చేస్తుంటే నేటి ప్రజానీకం నవ్వుకుంటూ ఉండి పోతుంది. వైఎస్ రాజశేఖరరెడ్డి మరణాంతర పరిణామాలు ఆ కుటుంబ పరువు ఒకే గర్భాన జన్మించిన అన్నా చెల్లికి డబ్బులో తేడాలు వచ్చి రోడ్డెక్కారు.ఇక తెలంగాణ లో ఉనికె లేని స్థాయి నుంచి తెలంగాణ రాష్ట్ర విభజన తెలంగాణ లో ముఖ్యమంత్రి గా కేసీఆర్ ఉంటే ఆయన పాలనలో అధికారం డబ్బు అన్ని సంపాదించి లిక్కర్ కేసులో జైలుకూడు తిని బైటికి వచ్చి తండ్రి అన్నపై దుమ్మెత్తి పోస్తోంది అక్క కవితక్క.ఇక ఆంధ్రలో అటు కుల బలం రాజకీయ బలం ఉన్న కాపు నాయకుడిని కులం మార్చుకునెంత స్థాయికి దిగజార్చి వేశారు ఈ నాయకులు. అది చాలక ముద్రగడ కూతురిని జనసేన లోకి తీసుకుని తండ్రిపై రాజకీయ విమర్శలకు ఎక్కుబెట్టారు.మొదట షర్మిలక్క, తరువాత కవితక్క,ఇటు క్రాంతక్క ఇలా రక్త సబంధాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకునే పాలకులతో ప్రజా సంక్షేమం, ప్రజా సేవ అన్నవి పెద్ద బూతు పదాలని ఎందుకు అనకూడదో ఈ నాయకులు చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తండ్రి చివరి చూపు కు కూడా నోచుకోలేని స్థాయికి తెచ్చింది నేటి ఈ నాయకులు కాదా అన్న ప్రశ్నకు సమాధానం చెప్పే ఇది ఉందా అని ప్రజల్లో నుంచి విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఇలాంటి దౌర్భాగ్యకర పరిస్థితులలో మనుషుల జీవన ప్రమాణాలు ఏ విదంగా మెరుగు పడతాయో అన్నది వేచి చూడక తప్పని పరిస్థితి.

## "మహిళలకు అభయం - సమాజానికి గౌరవం"

ఈ వేదికపై అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా , జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ సమక్షులుగా పాల్గొన్నారు.

లి?ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మహిళల రక్షణే ఈ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ప్రకటించారు. 'అభయ' కార్యక్రమం ద్వారా అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ మహిళల రక్షణ కోసం ఒక అద్భుతమైన కవచాన్ని నిర్మించిందని, మహిళలు ఏ సమయంలోనైనా భయం లేకుండా జీవించే వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు.

?వేధింపులకు గురవుతున్నా, సైబర్ నేరాల బారిన పడుతున్నా మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పథకం కేవలం ఒక కార్యక్రమం కాదు, మహిళల ఆత్మగౌరవానికి మరియు సాధికారతకు ఒక బలమైన పునాది అని ఆమె పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రసంగిస్తూ జిల్లాలో మహిళా సాధికారత, భద్రతను పటిష్టం చేయడానికి ఈ 'అభయ' కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని, ఈ అద్భుతమైన



చొరవను తీసుకున్న జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు.

?కేవలం పోలీసుల పరంగానే కాకుండా, జిల్లా యంత్రాంగం తరపున రెవెన్యూ, పోలీస్, మరియు మహిళా-శిశు సంక్షేమ శాఖల (ఔజణ) సమన్వయంతో తామంతా కలిసి పనిచేస్తామని, క్షేత్రస్థాయిలో ప్రతి మహిళకు అత్యంత వేగవంతమైన సేవలు, భద్రత అందేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం 'మీ భద్రత... మా బాధ్యత' అనే నినాదంతో ఈ 'అభయ' ప్రాజెక్టును అత్యంత ప్రణాళికాబద్ధంగా తీసుకువచ్చామని తెలిపారు. అనకాపల్లి జిల్లా పోలీసుల నిరంతర కృషి ఫలితంగా జిల్లాలో మొత్తం నేరాల రేటు 28.42% మేర తగ్గడం విశేషమని ఆయన గర్వంగా ప్రకటించారు. ?ఈ ప్రాజెక్టు కింద మొత్తం 10 ప్రధానాంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెబుతూ, స్కూళ్లు, కాలేజీలలో అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 'శక్తి బీట్' అధికారులను, శక్తి టీమ్స్ మరియు ఉమెన్ సేఫ్టీ బీట్స్ వ్యవస్థలను మరింత పటిష్టం చేస్తున్నామని వివరించారు. బాధితులకు గృహాల వద్దే కౌన్సిలింగ్ ఇవ్వడం, నిరంతరం వేధించే నేరస్థులపై రౌడీ షీట్లు తెరవడం, సోషల్ మీడియాలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు మరింత బాసటగా నిలిచేందుకు 'వన్ స్టాప్ సెంటర్' మరియు కదలికల ద్వారా అవగాహన కల్పించే 'అవేర్‌నెస్ ఆన్ వీల్స్' సేవలను కూడా జోడించామని వివరించారు.

## రోజుకు 280 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం

గత రెండేళ్లుగా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా మూడో ఏడాదిలోకి అడుగుపెట్టామని, ఐదేళ్ల పాటు విద్యుత్ ఛార్జీలు పెంచబోమన్న హామీకి కట్టుబడి ఉన్నామని చెప్పారు. రాష్ట్రంలో వాతావరణ హెచ్చుతగ్గుల కారణంగా రోజుకు సుమారు 280 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదవుతున్నప్పటికీ, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందన్నారు.

బలమైన గాలుల కారణంగా విద్యుత్ లైన్లకు తాత్కాలిక అంతరాయాలు ఏర్పడుతున్నా, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరిస్తున్నారని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వల్పకాలంలోనే గాడిలో పెట్టారని మంత్రి అన్నారు. ట్రాన్స్‌కోను బలోపేతం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని, కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల నిర్మాణం వేగంగా సాగుతోందని వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక సదుపాయాలను విస్తరిస్తున్నామని తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించిన ఖీబ.6,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రస్తుతం వివిధ దశల్లో అమలవుతున్నాయని, నిర్ణీత గడువులో అవసరమైన అన్ని సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

## టిటిడికి ఒక్కరోజే రూ.96.98 కోట్ల విరాళాలు

విరాళాల వివరాల్లో రూ.1 లక్ష నుంచి రూ.10 లక్షల లోపు 1,212 మంది దాతలు విరాళాలు సమర్పించగా, రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల లోపు 1,246 మంది భక్తులు విరాళాలు అందించారు. అలాగే రూ.1 కోటి లేదా అంతకంటే ఎక్కువ మొత్తాన్ని ఇద్దరు భక్తులు విరాళంగా సమర్పించినట్లు అధికారులు తెలిపారు. నేటి నుంచి టిటిడి కొత్త డోనర్ పాలసీ అమల్లోకి రావడంతో, పాత విధానంలో ఉన్న ప్రయోజనాలను పొందేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ముందుగానే విరాళాలు సమర్పించినట్లు అధికారులు పేర్కొన్నారు. సామాన్య భక్తుల దర్శన అవకాశాలను దృష్టిలో ఉంచుకుని డోనర్ ప్రివిలైజెస్‌లో మార్పులు చేస్తూ టిటిడి బోర్డు ఇటీవల కొత్త విధానాన్ని ఆమోదించింది. ఈ పాలసీ ప్రకారం దాతలకు కల్పించే కొన్ని ప్రత్యేక సదుపాయాలను పరిమితం చేయడంతో పాటు కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకొచ్చింది. టిటిడి గణాంకాల ప్రకారం, ఈ ఏడాది జూన్ 26 నాటికి మొత్తం 1,97,888 మంది దాతలుగా నమోదు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ముద్రగడకు కన్నీటి వీడ్కోలు..

అంతకుముందు పశ్చిముగోదావరి జిల్లా భీమవరంలో పర్యటించిన వైఎస్ జగన్.. ఆక్వా రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనంతరం అక్కడ నుంచి హెలికాప్టర్‌లో జగ్గంపేటకు చేరుకున్నారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో కిర్లంపూడి ముద్రగడ నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభం పార్థివ దేహానికి రాజకీయ ప్రముఖులు, ప్రజలు, అభిమానులు నివాళులు అర్పించారు. అభిమానులు కిర్లంపూడికి పోటెత్తారు. కడసారి ఆయనను చూసేందుకు భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, అభిమానులు..అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## సిఎం, మంత్రి నారాయణలపై సిఐడి కేసు కొట్టివేసిన ఎపి హైకోర్టు

అసైన్డ్ భూముల్లో అవకతవకలు జరిగాయని వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో 2021 ఫిబ్రవరి 24న ఆళ్ల రామకృష్ణారెడ్డి సిఐడికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా ఎపి అసైన్డ్ భూముల బదిలీ నిరోధక చట్టం, ఐపిసి సెక్షన్ల కింద సిఎం చంద్రబాబు, మంత్రి నారాయణపై సిఐడి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసింది.

## ఎపి ఎప్‌సెట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల

జులై 25 నుంచి 31వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించనున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 1న వెబ్‌ఆప్షన్లు మార్చుకొనేందుకు అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 6న తొలి విడత సీట్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసి ఆగస్టు 7 నుంచి 13వ తేదీ వరకు కాలేజీలో సెల్ఫ్ జాయినింగ్/ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 10 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

## పట్టిసీమ వల్లే కృష్ణా డెల్టాకు సిరులు

మొదటి పేజీ తరువాయి

నాకు ఎక్కడ పేరు వస్తుందో అని నాడు పట్టి సీమ నిర్మిస్తుంటే కొందరు విమర్శించారు. పట్టి సీమ, ఒట్టిసీమ అన్నారు. విమర్శలు పట్టించుకుని ప్రాజెక్టు పూర్తి చేయకుండా వదిలేస్తే కృష్ణా డెల్టా ఏమయ్యేదో. విమర్శలు పట్టించుకోకుండా రూ.1300 కోట్లు ఖర్చు చేసి పట్టి సీమ పూర్తి చేశాం. గోదావరి నుంచి కృష్ణా నదికి 450 టీఎంసీల వరద జలాలను తీసుకువచ్చాం. పట్టి సీమకు చేసిన ఖర్చుతో కృష్ణా డెల్టా మొత్తం స్థిరీకరణ జరిగింది. ఎకరాకు రూ.1200 ఖర్చు అవుతోంది. వనరులు వృధా కాకుండా రైతులకు మేలు చేయాలన్న లక్ష్యంతోనే పనిచేస్తున్నాం. వచ్చే వరద జలాలను సముద్రానికి వదిలేసి ఇతర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవటం తెలివైన పని అనిపించుకోదు. పట్టి సీమ నీటితో కృష్ణా డెల్టాలో రైతులు బంగారం పండిస్తున్నారు. పోలవరం కుడి కాలువ నుంచి నీటి తరలింపు కారణంగానే శ్రీశైలంలో కృష్ణా నీటిని పొదుపు చేసి రాయలసీమకు నీరందిస్తున్నాం. రాష్ట్రంలో ప్రతీ ఎకరాకి సాగునీరు అందించాలన్నదే కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

### ప్రాజెక్టులపై గత పాలకుల నిర్లక్ష్యం

2014-19 మధ్య రూ.68 వేల కోట్లు సాగునీటి రంగానికి ఖర్చు చేశాం. 2024 నుంచి రెండేళ్లలో రూ.24 వేల కోట్లు ఖర్చు పెట్టాం. గత పాలకులు అన్నమయ్య డ్యామ్ కొట్టుకు పోయినా పట్టించుకోలేదు. గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకు పోయినా మాట్లాడలేదు. ప్రాజెక్టుల మరమ్మతులకు పైసా ఇవ్వలేదు, గ్రీజు కూడా పూయలేదు. తుంగభద్ర డ్యామ్ కు కొత్త గేట్లను ఏర్పాటు చేయించాం. నిన్న ధవళేశ్వరం బ్యారేజికి కూడా రూ.152 కోట్లుతో కొత్త గేట్లు ఏర్పాటు చేసే పనులు ప్రారంభించాం. 2014-19లో పోలవరం ప్రాజెక్టులో 72 శాతం పనులు పూర్తి చేశాం. గడచిన రెండేళ్లలో ప్రాజెక్టును 89 శాతం మేర పూర్తి చేశాం. కానీ 2019-24 మధ్య కనీసం 2 శాతం కూడా పనులు చేయలేదు. పూర్తి నిర్లక్ష్యంతో డయాఫ్రామ్ వాల్ కూడా కొట్టుకు పోయేలా చేశారు. అతి ముఖ్యమైన ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం చేయటం దేశ ద్రోహం, రాష్ట్ర ద్రోహం. ప్రాజెక్టులను గాలికి వదిలేసిన గత పాలకులు రాష్ట్ర రైతులకు ద్రోహం చేశారు. ఇప్పుడు అమరావతిని కూడా అద్భుతమైన నగరంగా నిర్మిస్తుంటే కొందరు అడ్డుపడుతున్నారు. ప్రతిపక్షంలోని కొందరు రైతుల్ని రెచ్చగొట్టి సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు.

### సాగునీటికి ఎక్కువ నిధులు

వంశధార నుంచి పెన్నా వరకూ రాష్ట్రంలో నదులు అనుసంధానం జరగాలన్నదే నా ఆకాంక్ష. గోల్డెన్ క్వాడ్రిలేటరల్ తరహాలో నదులు అనుసంధానమైతే భారత్ దేశానికి తిరుగు ఉండదు. సముద్రంలోకి వెళ్లే నీటిని సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలకు వినియోగిస్తే పెద్ద ఎత్తున సంపద సృష్టి జరుగుతుంది. ప్రాధాన్యతా క్రమంలో 36 ప్రాజెక్టులను వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో పూర్తి చేస్తాం.ఈ ఏడాది జూన్ లో తుంగభద్ర ప్రాజెక్టు కు కొత్త గేట్లు ఏర్పాటు చేసి ప్రారంభించాం. కాటన్ బ్యారేజికి కూడా కొత్త గేట్ల పనులు ప్రారంభించాం. వచ్చే ఏడాదికి ఈ పనులు పూర్తి అవుతాయి. గుంటూరు ఛానల్ ఆధునీకరణ పనులకు కూడా ఈ నెలలోనే శంకుస్థాపన చేసి రెండేళ్లలో పూర్తి చేస్తాం. పోలవరం ఎడమ కాలువ పూర్తి అయ్యింది. ఆగస్టు 14 తేదీన గోదావరి జలాలకు అనకాపల్లి వద్ద స్వాగతం పలుకుతాం. వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ను 2026 సెప్టెంబరు 1 తేదీన జాతికి అంకితం చేస్తాం. ఈ ప్రాజెక్టులో రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్ లో ఉన్నా గత పాలకులు ప్రాజెక్టు ప్రారంభించామని నాటకాలు ఆడారు. సొరంగంలో టన్నెల్ బోరింగ్ యంత్రం ఇరుక్కు పోయి ఉన్నా జాతికి అంకితం అన్నారు. గత పాలకులు చేసిన మోసాన్ని కూడా ప్రజలకు చెబుతాం. రాష్ట్రంలో కురిసే ప్రతీ వర్షపు చుక్కనూ భూగర్భ జలంగా మార్చుకోవాల్సి ఉంది. జలధార కింద ఈ పనులు పెద్ద ఎత్తున చేపట్టాం. రాష్ట్ర భవిష్యత్తుకు విరోధంగా పనిచేసే వారి పట్ల మనం అంతా అప్రమత్తంగా ఉండాలి. " అని ముఖ్యమంత్రి అన్నారు.

### సాగునీటి రంగంలో కేఎల్ రావుది ఎనలేని కృషి

శ్రీశైలం, నాగార్జున సాగర్, హీరాకుడ్, కోసీ లాంటి ప్రధానమైన డ్యామ్ ల నిర్మాణంలో కేఎల్ రావు కీలక పాత్ర పోషించారు. ఐక్యరాజ్య సమితి తరపున అంతర్జాతీయ జల నిపుణులుగా ఈజిప్ట్, సూడాన్ లాంటి దేశాల్లోనూ సేవలందించారు. విజయవాడలో జన్మించి ఎంపీగా ఎన్నికై ముగ్గురు ప్రధానుల వద్ద కేంద్ర మంత్రిగా పనిచేశారు. నీటి పారుదల రంగం, జల విద్యుత్ ఉత్పత్తి లాంటి అంశాలపై పనిచేసి దేశానికి సేవలందించారు. శివ రామకృష్ణయ్య, కేఎల్ రావుల తర్వాత ఆంధ్రప్రదేశ్ సాగునీటి రంగంపై ఆలోచించిన వ్యక్తి ఎన్టీఆర్. సాగునీటి రంగాన్ని తీర్చిదిద్దటంలో వీరంతా నాకు ఎంతో స్ఫూర్తి. జలధార కార్యక్రమంతో భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారిపోకుండా చర్యలు చేపట్టాం. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ సహా ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య , మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



షేర్ మహమ్మద్ పేట లో విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

జగ్గయ్యపేట, ప్రజాభూమి

గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం ,విద్య, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందనిఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.జగ్గయ్యపేట మండలం, షేర్ మహమ్మద్ పేట గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఫేజ్-1లో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని బుధవారం శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా ప్రారం భించారు.రూ.36 లక్షల వ్యయంతో, 155 రోజుల వ్యవధిలో నిర్మించిన ఈ ఆధునిక విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి భవనా న్ని ప్రజలకు అంకితం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లా డుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య, విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేయాలనే లక్ష్యంతో విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింద న్నారు.ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా మౌలిక వసతులు కల్పిస్తున్నారని ఎమ్మెల్యే రాజగోపాల్ పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా భావిస్తూ, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇలాంటి ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సీతారామస్వామి మందిర నిర్మాణానికి 7 సెంట్ల స్థలాన్ని అందించిన రాంకో సిమెంట్స్

జగ్గయ్యపేట, ప్రజా భూమి

శ్రీ సీతారామస్వామి మందిర నిర్మాణానికి 7 సెంట్ల స్థలాన్ని ధర్మవరప్పాడు తండా గ్రామపంచాయతీకి రాంకో సిమెంట్ వారు దానంగా అందజేశారు.జగ్గయ్యపేట మండలంలోని ధర్మపాడు తండా గ్రామ కమిటీ విజ్ఞప్తి మేరకు రాంకో సిమెంట్స్ లిమిటెడ్ జయంతిపురం వారు శ్రీసీతారామస్వామి మందిర నిర్మాణానికి 7 సెంట్లు స్థలాన్ని ధర్మవరపడు తండా గ్రామపంచాయతీ కి దానంగా అందించారు. ఈ కార్యక్రమంలో రామ్ కో సిమెంట్స్ సీనియర్ ప్రెసిడెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆశిష్ కుమార్ శ్రీ వాస్తవ, సీనియర్ జీఎం (అడ్మిన్ మరియు అకౌంట్స్) ఫరూక్ మొహమ్మద్ స్థానిక గ్రామ కమిటీ, గ్రామ పెద్దలు మరియు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు తమ గ్రామంలో ఆలయ నిర్మాణానికి స్థలాన్ని దానంగా అందించిన రాంకో సిమెంట్ యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# జగ్గయ్యపేట మున్సిపాలిటీలో పడకేసిన పౌర సేవలు

## అధికారుల నిర్లక్ష్యంపై ఆర్జేడీ, డీఎంఏలకు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు

జగ్గయ్యపేట, ప్రజాభూమి

జగ్గయ్యపేట మున్సిపాలిటీలో పౌర సేవల డెలివరీ పూర్తిగా విఫలమైందని, స్థానిక మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరిందని కన్ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కన్సుమర్స్ ఆర్గనైజేషన్ క్యాపో్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మరియు ఎన్టీఆర్ జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు కర్లపాటి వెంకట శ్రీనివాస రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగ్గయ్యపేట పట్టణం లో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్య మరియు రోడ్ల భద్రతపై స్థానిక అధికారులు స్పందించకపోవడంతో, ఆయన బుధ వారం మున్సిపల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులకు ఈమెయిల్ ద్వారా అధికారికంగా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కర్లపా టి వెంకట శ్రీనివాస రావు మాట్లాడుతూ.. తన ఇంటి ముందున్న మున్సిపల్ ప్రధాన తాగు నీటి పైప్‌లైన్ పగిలిపోయి 20 రోజులు దాటినా అధి కా రులు పట్టించుకోకపోవడం దారుణమన్నా రు. దీనివల్ల గత 20 రోజులుగా తమకు తాగు నీటి సరఫరా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా మున్సిపల్ ఆస్తి పన్ను, నీటి పన్ను కడుతున్నప్పటికీ కనీస సేవ లం దించడంలో మున్సిపాలిటీ విఫలమైందన్నా రు. పైప్‌లైన్ లీకేజీపై స్థానిక మున్సిపల్ ఇంజ నీర్లకు, అలాగే మున్సిపల్ కమిషనర్‌కు స్వ యంగా అనేక పర్యాయాలు విన్నవించినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. మధ్యలో ఒకరోజు ఒక సి బ్బం ది వచ్చి చూసి వెళ్ళారే తప్ప, ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతు పనులు చేపట్టలేదన్నారు. ప్రమాదకరంగా రహదారులు - బుషింగ్ క్లియరెన్స్ ఏది?:కేవలం తాగునీటి సమస్యే కాకుండా, పట్టణంలోని రహదారులకు ఇరువైపులా ఉన్న చెట్లు విపరీతంగా పెరిగిపోయి ప్రమాదకరంగా మారాయని ఆయన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. చెట్ల కొమ్మలు రోడ్డుపైకి వేలాడుతూ ద్విచక్ర వాహనదారుల తలలకు తగులుతున్నాయని, దీనివల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా మున్సిపల్ సిబ్బంది కనీసం వాటిని కత్తిరించే ప్రయత్నం కూడా చేయడం లేదని విమర్శించారు. ఉన్నతాధికారుల జోక్యానికి డిమాండ్:ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన పగిలిన వాటర్ పైప్‌లైన్‌ను రిపేర్ చేసి, తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని, రహదారులపై ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తక్షణమే తొలగించాలని, 20 రోజులుగా ప్రజా సమస్యను



నిర్లక్ష్యం చేసిన స్థానిక అధికారులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వినియోగదారుల వేదిక ద్వారా చట్టపరమైన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు.

# ప్రజా జీవితంలో ముద్రగడ సేవలు చిరస్మరణీయం

## ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను ఘన నివాళులు



జగ్గయ్యపేట , ప్రజా భూమి

ప్రజా జీవితంలో నిబద్ధత నిజాయితీ సామాజిక బాధ్యత తొ పనిచేసిన మహోనీయుడు ముద్రగడ పద్మనాభం అని ప్రజా జీవితంలో ముద్రగడ సేవలు చిరస్మరణీయమని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు.జగ్గయ్యపేట పట్టణం, కోదాడ రోడ్డులోని శ్రీ కృష్ణదేవ రాయ సేవా సమితి ఆధ్వర్యంలో వారి కార్యాలయ ఆవరణ నందు నిర్వహించిన దివంగత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సంతాప సభలో జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని, ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ, ముద్రగడ పద్మనాభం ప్రజా జీవితంలో నిబద్ధత, నిజాయితీ, సామాజిక బాధ్యతతో పనిచేసిన నాయకుడని కొనియాడారు. సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు, ప్రజల హక్కుల సాధన కోసం సాగించిన ఉద్యమాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజం పట్ల ఆయనకు ఉన్న అంకిత భావం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరా లని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు._ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవ రాయ సేవా సమితి సభ్యులు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, అభిమానులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొని ముద్రగడ పద్మనాభం కి ఘనంగా నివాళులర్పించారు.

# అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకూడదు



**కలెక్టర్ డీకే బాలాజి**

**తాడిగడపలో 14 మంది ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష**

**నాట్ ట్రేసబుల్, అన్ కలెక్టబుల్, అనామలీస్ ఫారాలపై క్షుణ్ణ పరిశీలన**

**ఫారాలను జూలై 20 లేదా 21లోపు సమర్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణజిల్లా

ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని పకడ్బందీగా పూర్తి చేసి, ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుం డా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్‌తో కలిసి పెనమలూరు ఎంపీడీవో కార్యాలయంలో తాడిగడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్ కార్యక్రమం కోసం నియమించిన 14 మంది ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. నాట్ ట్రేసబుల్, అన్ కలెక్టబుల్, అనామలీస్ కేటగిరీలకు సంబంధించిన ఫారాల స్థితిగతులు, పురోగ తి ని సమీక్షించి అధికారులకు అవసరమైన దిశాని ర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఇప్పటికే డిజిటలైజేషన్ పూర్తయి న ఫారాలు, ఇంకా డిజిటలైజేషన్ కాని ఫారాలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిం చారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు స్వయంగా మొబైల్ యాప్ ద్వారా రాండమ్‌గా వివరాలను పరిశీలించి, సంబంధిత ఓటర్లతో ఫోన్‌లో మాట్లాడి సమాచారాన్ని ధృవీకరించారు. బీఎల్‌వోలు చేపడుతున్న క్షేత్రస్థాయి పరిశీలనపై అధికారులను ప్రశ్నించి, సందేహాలను నివృత్తి చేశారు . తాడిగడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నియమించిన 14 మంది ప్రత్యేక అధికారులు, బీఎల్‌వో సూపర్వైజర్లు, బీఎల్‌వోల సమన్వయంతో ప్రతి ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం సర్ కార్యక్రమానికి గడువును మరో పది రోజుల పాటు పొడిగించిన నేపథ్యంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తాడిగడప మున్సిపల్ పరిధిలో ఇంకా సేకరించాల్సిన ఎన్యుమరేషన్ ఫారాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ బీఎల్‌వో సూపర్వైజర్లు, ఏఈఆర్‌వోలు, జిల్లా యంత్రాంగం నుంచి నియమించిన ప్రత్యేక అధికారులతో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు పలు సూచనలు అందినట్లు పేర్కొన్నారు.ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే ఎన్యుమరేషన్ ఫారం అందుకున్న వారు వెంటనే నింపి సంబంధిత బీఎల్‌వోకు అందజేయాలని కోరారు. ఇంకా ఫారం అందని వారు తమ బీఎల్‌వోను సంప్రదించి ఫారం తీసుకుని పూర్తి చేసి సమర్పించాలని సూచించారు. జూలై 24 వరకు గడువు ఉన్నప్పటికీ చివరి రోజు వరకు వేచి చూడకుండా జూలై 20 లేదా 21లోపు ఫారాలను సమర్పిస్తే డిజిటలైజేషన్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయడానికి వీలవుతుందని తెలిపారు. సమావేశంలో ఉయ్యూరు ఆర్డీవో ఎస్ కరుణ కుమారి, తాడిగడప మున్సిపల్ కమిషనర్ నజీర్, ప్రత్యేక అధికారులు, బీఎల్‌వో సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ముద్రగడ పద్మనాభం మరణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**పదవులు కన్నా ప్రజా సేవ గొప్పదని భావించిన వ్యక్తి ముద్రగడ పద్మనాభం**

**జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**

**జగ్గయ్యపేటలో ముద్రగడ పద్మనాభం**




**చిత్రపటం వద్దఘన నివాళులర్పించిన జగ్గయ్యపేట వైసిపి నేతలు**

జగ్గయ్యపేట , ప్రజాభూమి

పదవులు కన్నా ప్రజాసేవ గొప్పదని భావించిన వ్యక్తి ముద్రగడ్డ పద్మనాభం అని ముద్రగడ్డ పద్మనాభం మృతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని జగ్గయ్యపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.జగ్గయ్యపేట పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మృతికి సంతాపంగా ఘన నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూయడం పట్ల నేతలుతీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు._ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావుమాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం కాపు సామాజిక వర్గ హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఉద్యమ నాయకుడనీ. ఆయన రాజకీయంగా నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా, మంత్రివర్యులుగా సామాజిక సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన మరణం రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు.వారు చేసిన ఉద్యమాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడుస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు బూడిద నర్సింహారావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాపు నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# నర్సింగ్ వృత్తి అనేది ఉద్యోగం కాదు..మానవ సేవకు ప్రతీక





## నర్సింగ్ ల్యాంప్ లైటింగ్ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట, ప్రజాభూమి

నర్సింగ్ మృతి అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని అది మానవ సేవకు ప్రతీక అనినర్సింగ్ విద్యార్థులు సేవా దృక్పథం, అంకితభావం, క్రమశిక్షణతో వైద్య రంగంలో రాణించి సమాజానికి ఉత్తమ సేవలు అందించాలని మాజీ ప్రభుత్వవిప్, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు.జగ్గయ్యపేట పట్టణం కోదాడ రోడ్డు వధూవర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన నర్సింగ్ ల్యాంప్ లైటింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో దీప ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం నర్సింగ్ విద్యార్థులు సేవా ప్రమాణం చేయగా, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ, నర్సింగ్ వృత్తి అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, అది మానవ సేవకు ప్రతీక అని అన్నారు. రోగుల పట్ల కరుణ, బాధ్యత, నిబద్ధతతో సేవలందించడం ద్వారా నర్సింగ్ వృత్తికి మరింత గౌరవం తీసుకురావాలని సూచించారు. నర్సింగ్ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించి వైద్య రంగంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, నర్సింగ్ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, జనసేన పార్టీ నాయకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 16 జూలై 2026


## రైతుల పంటల మార్కెటింగ్ బాధ్యత ప్రభుత్వాలదే

- కార్పొరేట్ కంపెనీల లాభాలకు రైతులను బలి చేయడం తగదు.
- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య.




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

రైతుల పంటల మార్కెటింగ్ బాధ్యత ప్రభుత్వాలదేనని, కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం రైతులను బలి చేయవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య కోరారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు జయప్రదం చేసిన వలంటీర్లకు,కార్యకర్తలకు అభినందన సభ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి.ప్రసాద్ అధ్యక్షతన ఏలూరులోని సిఐటియు జిల్లా కార్యాలయం హాలులో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వి.కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు ఏలూరులో ఘనంగా నిర్వహించిన ఆహ్వాన సంఘం కమిటీ వారికి, వాలంటీర్స్ గా సేవలు అందించిన వివిధ సంఘాల వారికి, పెద్దలు,ప్రముఖులు, దాతలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదములు తెలియజేశారు. రాష్ట్ర రైతు ఉద్యమానికి ఈ మహాసభలు ఎంతగానో తోడ్పడతాయని చెప్పారు. ఈ రైతు రాష్ట్ర మహాసభల్లో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఏడు కమీషన్లుగా చర్చించామని,పంటల వారీగా ఆయా పంటల రైతుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పంటల రైతుల సమస్యలపై, సాగునీటి ప్రాజెక్టుల సమస్యలపై, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందించామని చెప్పారు. మహాసభలో చేసిన తీర్మానాలు అనుగుణంగా రైతాంగ సమస్యలపై సంబంధిత రాష్ట్ర మంత్రులకు, రాష్ట్ర ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు వివరించారు. రైతులు కష్టపడి పండించిన పంటలు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటల మార్కెటింగ్ అంతా ప్రైవేటు వ్యాపారుల చేతుల్లో ఉండడం వలన వారి కబంధహస్తాల్లో రైతు నలిగిపోతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలంలో మొక్కజొన్న, కందులు, శనగలు, వర్జీనియా పొగాకు, మామిడి,జీడి మామిడి, పత్తి,కోకో,రొయ్యలు తదితర పంటల రైతులు మార్కెటింగ్ మాయాజాలంతో నష్టపోయారని చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యం చూశాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలోని రైతులు రోజురోజుకి సంక్షోభంలో కూరుకుపోతున్నారని, ఈ సంక్షోభ కాలంలో రైతును రక్షించుకునేందుకు సమస్యల పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. కార్మిక,కర్షక ఐక్యతతో ముందుకు సాగుదామని చెప్పారు. అసంపూర్ణంగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, సిఐటియు నాయకులు కె. పోశమ్మ, పంపన రవికుమార్, ఎం.ఇస్సాకు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పి.మంగరాజు, ఐద్వా నాయకురాళ్లు హైమావతి, అరుణ కుమారి, వివిధ సంఘాల నాయకులు సిహెచ్. సుందరయ్య, ముస్తఫా ఆలీ, జి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

నూతనప్రధానోపాధ్యాయురాలికి ఎస్ టీ యూ తరపున అభినందనలు....పి.ఎం. శ్రీ.బి. ఆర్. ఎం. వి. ఎంఉన్నతపాఠశాల,పాలకొల్లు కు నూతనంగా ఎఫ్ఎసి ప్రధానోపాధ్యాయురాలిగా నియమితులైన ఎం శివలీల కి పాలకొల్లు ఎస్ టి యు పట్టణ శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి డి. రాజకుమార్ మాట్లాడితు పాఠశాలను అభివృద్ధి పదం లో నడపాలని , పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని తెలిపారు.కార్యక్రమంలో ఎస్టి యు పట్టణ శాఖ అధ్యక్షులు ఆర్.భవానీ ప్రసాద్ మరియు మహిళా అధ్యక్షురాలు రాలు ఈ. రమాదేవి ఎస్ టీ యూ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షీరపురి లో దివంగత నేత ముద్రగడకు ఘనంగా నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఆత్మగౌరవానికి, నిజాయితీకి, వ్యక్తిత్వానికి, విశ్వాసానికి,బలహీనమైన తన వాళ్ళ అభివృద్ధి కోసం నిలబడి పోరాడే ప్రజానాయకుడు మచ్చలేని మహానేత మన దివంగత ముద్రగడ పద్మనాభం అని పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్ లో శ్రీ కృష్ణ దేవ రాయ సేవా సమితి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి వారి అభిమానులు పుష్పమాలలతో ఘన నివాళులు సమర్పించారు.ముఖ్యంగా ముద్రగడ నాయకత్వంలో కాపులకు రిజర్వేషన్ సాధన కోసం 2016 జనవరి 31 తుని లో నిర్వహించిన "కాపుగర్జన " సభ విజయవంతం చేయడంలో పాలకొల్లు నియోజకవర్గంముందుందని అందుకే ముద్రగడ పద్మనాభం గారు బాడవ గ్రామంలో శ్రీకృష్ణ దేవరాయలు, వంగవీటి రంగా, విగ్రహాలు ఆవిష్కరణ కు,పాలకొల్లు లో దాసరి విగ్రహ ఆవిష్కరణ మరునాడు, వన సమారాధన సందర్భంగాను, తన ముఖ్య అనుచరులు, సహచరుల కోసం తరచూపాలకొల్లువస్తుండేవారని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమం లో శ్రీ కృష్ణ దేవరాయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రత్నం, కాపు సంఘ నియోజకవర్గం నాయకులు వంగా నరసింహరావు, వై ఎస్ ఆర్ సి పి నాయకులు చేగొండి సూర్య ప్రకాష్,బీజేపీ నియోజకవర్గం నాయకులు జక్కంపూడి కుమార్, టిడిపి నాయకులు గంటాశ్రీనివాస్, కాపిశెట్టి సోంబాబు,జనసేననాయకులు గుండుమోగుల వీరాస్వామి,కశెట్టి సురేంద్ర, మండెల పణినాథ్, చవాకుల నరేష్ బాబు, కటికరెడ్డి చంద్ర శేఖర్, గుర్రాల వెంకట్రావు, గంధం శ్రీనివాస్, చెరుకూరి శ్రీనివాస్,అడబాలరాము,సారిక రామచంద్రరావు (నటరాజ్)మండెల పెద్ద, చేగొండిబాబి,రావిసిద్దార్ధ లంకలపల్లిఖగరాజు,అనిశెట్టిసుబ్బరాజు, తమాడ విజయ్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు నుండి భీమవరంకు తరలి వెళ్లిన వైసిపి శ్రేణులు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం నుంచి భీమవరం కు ఆక్వా రైతాంగం కోసం విచ్చేసిన జగన్మోహన్ రెడ్డి కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు పాలకొల్లు పట్టణ, మండలం, ఎలమంచిలి మండలం, పోడూరు మండలం నుంచి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నేతలు గుడాల గోపి, గుణ్ణం నాగబాబు, ఎడ్ల తాతాజీ, సిహెచ్ ఆనంద ప్రకాష్,మేక శేషుబాబు, కోరడ శ్రీనివాస్, కర్ర జై చరిత, మద్ద చంద్రకళ నేతృత్వం వహించారు. కార్యకర్తలు మోటార్ సైకిల్ పైన, ఆటోలోను బయలుదేరి వెళ్లారు.

## ఉద్యోగాల నియామకాలు పారదర్శకం నకిలీ ఏజెంట్లను నమ్మొద్దు

- పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్
- పాత ముప్పరులో జాబ్ క్యాలెండర్‌పై పోలీసుల అవగాహన సదస్సు.
- ఉద్యోగ నియామకాలు పారదర్శకం నకిలీ ఏజెంట్లను నమ్మవద్దు.
- పెదవేగి ఇన్స్పెక్టర్ చిన్నం రాజశేఖర్.

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

నిరుద్యోగ యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, వారి భవిష్యత్తును తీర్చి దిద్దడమే లక్ష్యంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాలపై పెదవేగి ఇన్‌స్పెక్టర్ శ్రీ సిహెచ్. రాజశేఖర్ ఆధ్వర్యంలో పెదపాడు సిబ్బందితో కలిసి పాత ముప్పరు గ్రామంలో నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్‌పై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అభ్యర్థులతో మాట్లాడి, ఉద్యోగ సాధనలో వారు పాటించవలసిన జాగ్రత్తలు, నకిలీ ఏజెంట్ల పట్ల వహించాల్సిన అప్రమత్తతపై క్షుణ్ణంగా దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం విడుదల చేసే జాబ్ క్యాలెండర్ ద్వారా భర్తీ చేసే ప్రతి ఉద్యోగ నియామకం పూర్తిగా పారదర్శకంగా, కేవలం అభ్యర్థుల ప్రతిభ ఆధారంగానే జరుగు తుందని స్పష్టం చేశారు. ఎవరైనా కష్టపడి చదివితే సొంతంగా ఉద్యోగాలు సాధించవచ్చని భరోసా ఇచ్చారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఆశ చూపి నిరుద్యోగుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసే నకిలీ బ్రోకర్లను, దళారులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. రిక్రూట్‌మెంట్లు అన్నీ ఆన్‌లైన్ విధానంలో పక్కాగా జరుగు తాయని, ఎవరికైనా డబ్బులు ఇచ్చి మోసపోవద్దని హితవు పలికారు.ఉద్యోగాల



పేరుతో ఎవరైనా మోసాలకు పాల్పడినా లేదా డబ్బులు డిమాండ్ చేసినా ఆ సమాచారాన్ని వెంటనే పెదపాడు పోలీసులకు అందించాలని కోరారు. అలాంటి నకిలీ ఏజెంట్లపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత సోషల్ మీడియా, ఇతర అసాంఘిక వ్యసనాలకు దూరంగా ఉండి, ప్రభుత్వం ఇచ్చే నోటిఫికేషన్లను గమనిస్తూ పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, లైబ్రరీలను మరియు డిజిటల్ వనరులను వాడు కుంటూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.యువత దేశానికి సంపద. మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసే ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. కడిమి గుంట యువతకు ఉద్యోగ సాధనలో ఏవైనా సందేహాలు ఉంటే పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సరైన మార్గదర్శకత్వం అందించడానికి సిద్ధంగా ఉంటుంది అని పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ గారు పేర్కొన్నారు.ఈ అవగాహన సదస్సులో పాత ముప్పరు గ్రామ ప్రముఖులు, నిరుద్యోగ యువతీ యువకులు మరియు పెదవేగి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్వా రైతులకు గుర్తింపు తెచ్చింది జై భారత్ క్షీరారామ ఆక్వా రైతు సంఘమే

- రాజకీయ పార్టీలకు అతీతంగా ఆక్వా రైతులకు సేవలందిస్తున్నాం
- సంఘ అధ్యక్షుడు బోనం వెంకట నరసయ్య

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

రాజకీయ పార్టీలకు అతీతంగా ఆక్వా రైతుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం జయభారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంగం రాష్ట్రంలోనే ముందుందని,రైతుల కోసం నిరంతరం శ్రమిస్తుండడంతో సంఘ అధ్యక్షులుగా గాంధీ భగవాన్ రాజును రాష్ట్రవ్యాప్త రైతులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని జయ భారత క్షీరా రామా ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు బోనం వెంకట నరసయ్య (చినబాబు) అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అండగా అనుబంధంగా ఉంటూ రైతు సంఘాల ముసుగులో తమ సంఘం పనిచేస్తుందని వైసిపి నాయకుడు బాధ్యతారహితంగా మాట్లాడటాన్ని ఖండిస్తున్నట్లు చినబాబు తెలిపారు. మొదట ఆయన ఆక్వా రైతు కాదని, ఆక్వారైతు అయితే సమస్యల గురించి అర్థం అయ్యేదని ఆయన అన్నారు. వైసిపి హయంలో 12 రూపాయలు కిలోకి మేత ధర పెంచితే ప్రశ్నించకుండా ఏమైపోయారని అన్నారు. ఓట్లు దండుకోవడానికి రూపాయి నరకే విద్యుత్తు ఇస్తామని చెప్పి ఎవరికీ ప్రయోజనం లేకుండా చేశారని విమర్శించారు. ఇదే పరిస్థితిలో వైసీపీ నాయకులు ఉంటే రాష్ట్రంలో రైతులు వైసీపీ ని దూరం పెడతారని తెలుసుకోవాలని చినబాబు హితవు పలికారు. తమ సంఘం ఏ పార్టీకి సంబంధం లేకుండా నిష్పక్షపాతంగా రైతుల పక్షాన ఉంటూ రైతు సమస్యల కోసం నిరంతరం పోరాడుతుందని, రైతు ముసుగులు ధరించాల్సిన అవసరం లేదని చినబాబు స్పష్టం చేశారు. సంఘ ప్రధాన కార్యదర్శి పి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ రైతు ఉద్యమానికి జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం రాష్ట్రంలోనే నాంది పలికిందని, అలాంటి రైతు సంఘాన్ని చిన్నచూపు చూడడం తగదని అన్నారు. రైతుల కోసం తన సంఘం కూటమి ప్రభుత్వంతో ఎన్నో పోరాటాలు చేసిందని అది గుర్తు చేసుకోవాలని అన్నారు. సంఘ ఉపాధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ ఎక్స్పోర్టర్స్, సీడ్, ఫీడ్ కంపెనీల యజమానులు ఆక్వా రైతులను నడ్డి విరుస్తుంటే, వారికి, ప్రభుత్వాలకు వ్యతిరేకమైనప్పటికీ రైతుల పక్షాన నిరంతరం పోరాడుతున్న తమ సంఘాన్ని అనుబంధ సంఘం అనడం వైసిపి నాయకుడికి తగదని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ మీటింగ్ కి రైతులను వెళ్ళొద్దని తాము ఎవరు చెప్పలేదని తమ సంఘాన్ని కూడా పిలుసుంటే తాము కూడా వెళ్లేవారమని అని ఆయన అన్నారు. వైసిపి నేత తాతాజీ రైతు కానప్పటికీ ఇలా రైతు సంఘాలపై అపవాదులు వేయవద్దని సూర్యనారాయణ రాజు కోరారు. సమావేశంలో బోనం వెంకటరంగయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## 2027 మార్చి కల్లా పోలవరం ఫేజ్-1 పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం

ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

పోలవరం బహుళార్ధ సాధక ప్రాజెక్టు ఫేజ్-1ను నిర్మాణాన్ని 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేయాలనే కృతనిశ్చయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ప్రాజెక్టు పనుల పురోగతిని సీఎం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు,దిశానిర్దేశం చేస్తున్నారని చెప్పారు.నెలల వారీగా, తేదీల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా పనులు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నిర్లక్ష్యానికి గురైందని విమర్శించిన ఎమ్మెల్యే చంటి, ఐదేళ్ల పాలనలో ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆ ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మాత్రం పోలవరం నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పనులు పూర్తి చేస్తోందని చెప్పారు. సంక్షేమ పథకాల అమలుపై వైసీపీ చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు.

తమ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తోందని, గత ప్రభుత్వంలా ఒకరి పొట్టకొట్టి మరొకరికి పెట్టే విధానం తమకు లేదని స్పష్టం చేశారు. అలా గే మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శల పేరుతో ప్రజలను మరోసారి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మృతిపట్ల ఎమ్మెల్యే బడేటి చంటి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన రాజీలేని నాయకుడిగా, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం చివరివరకు కట్టుబడి పనిచేసిన వ్యక్తిగా కొనియాడారు.సమావేశంలో టీడీపీ నగర అధ్యక్షుడు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మార్కెట్‌యార్డు ఆర్‌వోబీ నిర్మాణానికి వేగం.. నిర్వాసితులకు పూర్తి న్యాయం

-ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా మార్కెట్‌యార్డు రైల్వే గేటు వద్ద నిర్మించనున్న ఆర్‌వోబీ పనులను ఎమ్మెల్యే బడేటి చంటి బుధవారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్టు వివరాలను మ్యాప్ ద్వారా తెలుసుకుని, పనులు వేగంగా పూర్తి చేసేలా అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర భాగస్వామ్యంతో ప్రతిపాదించిన ఈ ఆర్‌వోబీని తన విజ్ఞప్తితో పూర్తిగా రైల్వే శాఖ ఆధ్వర్యంలో చేపట్టేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహకారం కూడా ఇందుకు దోహదపడిందన్నారు.బ్రిడ్జి నిర్మాణం వల్ల ఇళ్లు కోల్పోయే నిర్వాసితులకు ఎలాంటి అన్యాయం జరగకుండా తగిన పరిహారం, పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. శాశ్వత పట్టాలు ఉన్న వారికి భవనాల విలువ చెల్లించడంతో పాటు, బి-ఫార్మ్ పట్టాలు ఉన్న వారికి కూడా ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు.నగరాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు. ఈ పాపానికి బాధ్యులు మీరు కాదా?

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

రైతు 9 ఎకరాల వరి పంట సాగునీరు లేక పూర్తిగా ఎండిపోయింది. ఈ నష్టానికి బాధ్యులు మీరు కాదా?ఇలాంటి కరువు కాలాల కోసమే గ్రామ చెరువులు నిర్మించారు. ఈ కనీస వాస్తవం కూడా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలియదా? లేక తెలిసీ నిర్లక్ష్యం చేస్తున్నారా?ఏలూరు జిల్లాలో, ముఖ్యంగా దెందులూరు మండలంలోని అనేక గ్రామాల్లో వందల ఎకరాల ప్రభుత్వ సంప్రదాయ చెరువులు ఆక్రమణలకు గురవుతున్నా, వాటిని పరిరక్షించడంలో పాలనా వ్యవస్థ ఘోరంగా విఫలమైంది.గ్రామదీప్ ట్రస్ట్ వంటి స్వచ్ఛంద సంస్థలు లక్షల రూపాయలు ఖర్చు చేసి హైకోర్టు నుంచి చెరువుల పునరుద్ధరణకు, సాగు-త్రాగునీటి వనరుల పరిరక్షణకు ఆదేశాలు తీసుకొచ్చినా, వాటిని అమలు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం?పి.జి.ఆర్.ఎస్.లో ఫిర్యాదులు చేసినా, ప్రజల పక్షాన నిలవాల్సిన అధికారులు ఆక్రమణలను సమర్థించే ఎండార్స్‌మెంట్లు ఇవ్వడం మరింత బాధాకరం.ఫలితం ఏమిటి? చెరువులు కబ్జాలయ్యాయి. భూగర్భ జలాలు అడుగంటాయి. వాటర్ టేబుల్ పడిపోయింది. బావులు, బోర్లు ఎండిపోయాయి. రైతులు పంటలు కోల్పోతున్నారు. గ్రామాలు తాగునీటి కోసం కూడా ఇబ్బందులు పడుతున్నాయి. ఒకవైపు ఏలూరు నగరానికి తాగునీటి కోసం, మరోవైపు రైతులకు సాగునీటి కోసం గోదావరి కాలువ చివరి నీటిపై ఘర్షణలు జరుగుతున్నాయి. ఇప్పుడు తీవ్ర కరువు ఉంది. వర్షాలు లేవు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపయోగపడటానికే చెరువులు. మరి ఇప్పటికీ



చెరువుల అవసరం అధికారులకు, ప్రజాప్రతినిధులకు అర్థం కాకపోతే, ఇంకెప్పుడు అర్థమవుతుంది?ఇంకెంత మంది రైతులు నష్టపోవాలి? ఇంకెన్ని పంటలు ఎండిపోవాలి? ఇంకెంత దుర్భర పరిస్థితి వస్తే మీరు స్పందిస్తారు?రాజ్యాంగబద్ధంగా ప్రజల సహజ వనరులను పరిరక్షించాల్సిన బాధ్యతను నిర్వర్తించకపోవడం వల్ల రైతులకు, గ్రామాలకు జరుగుతున్న ఈ అపార నష్టానికి బాధ్యులు మీరు కాదా? గ్రామాలకు చెందిన ఒక రైతు తన ఆవేదనను వెలిబుచ్చాడు.

# ఆక్వా రైతుల జీవితాలతో షిండికేట్లు ఆటలు

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ధ్వజం





ప్రజాభూమి ప్రతినిధి-భీమవరం

అప్పులు చేసి రైతులు ఆక్వా సాగు చేస్తే సిండికేట్లుగా మారి రేట్లు పడేస్తూ రైతులు జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలు ఆడుకుంటున్నారని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రైతుల జీవితాలు సిండికేట్ల చేతుల్లో నలిగిపోతున్నాయని. చంద్రబాబు పదవిలోకి వస్తే సిండికేట్లకు పండగ వాతావరణం నెలకొంటుందని . రైతన్నకు మాత్రం మిగిలేవి కన్నీళ్లని జగన్ దుయ్యబట్టారు.రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై విపక్షాలు, ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్న . ప్రభుత్వం పట్టించుకోవటం లేదని,ముఖ్యమంత్రి చంద్రబాబు చర్మం చాలా మందమని, ప్రజా సమస్యలపై ప్రభుత్వం కనీసం స్పందన లేదని దుయ్యబట్టారు . దున్నపోతు మీద వర్షం పడితే అది ఏ విధంగా చలించదో.. ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా ఈ ప్రభుత్వం కూడా అదే రీతిలో మొండిగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు, ఆక్వా రైతులకు వైయస్సార్ ప్రభుత్వ హాల్లో రూపాయి నరకే విద్యుత్ సబ్సిడీ ఇచ్చామని, ఇదే కరెంటుపై కూటమి ప్రభుత్వం మొండి చేయి చూపిందని ఆర్ టి 169 జీవో తీసుకువచ్చి పవర్ సెక్షన్ 0.90 నుండి 0.95 వరకు రైతులే భరించాలని ఆంక్షలు విధిస్తున్నారని అదే కాకుండా త్రీ ఫేస్ కరెంట్ ఇవ్వాల్సింది సింగిల్ ఫేస్ మాత్రమే ఇస్తున్నారని, దీంతో నాణ్యమైన కరెంటు, రైతులకు అందటం లేదని అన్నారు, అలాగే 12 వేల విద్యుత్ కనెక్షన్లు పెండింగ్లో ఉన్నాయన్నారు, రాష్ట్రంలో 4 లక్షల పైచిలుకు ఆక్వా రైతులు ఉన్నారని వీరు 5 లక్షల హెక్టార్లలో ఆక్వా సాగు చేస్తున్నారని ఒక ఆక్వా సాగుపైనే 15 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు.

ఆక్వా రైతులకు ఫీడ్ తయారు చేసేది వారే, సీడ్ తయారు చేసేది వారే, ఎక్స్పోర్టర్స్ కూడా వారే, కావటం మూలంగా, ఫీడ్ రేట్ పెంచుతున్నారు తప్ప, రైతు పండించిన పంటకు మాత్రం మద్దతు రావడంలేదని, ఇదేమీ అని ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారన్నారు, ఒకపక్క పొగాకు రైతులకు గిట్టుబాటు ధర లేక రోడ్లెక్కుతుంటే పట్టించుకో ని కూటమి ప్రభుత్వం నిద్రమత్తులో ఉందన్నా రు, ఈ రైతులకు వైసిపి కార్యకర్తలు అండగా నిలుస్తామని మీతో పాటు మేము ఉద్యం చేయటానికైనా సిద్ధమే అన్నారు, ఈ కార్యక్రమానికి ముందుగా ముద్రగడ పద్మనాభం, వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఫోటోలకు పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నాని, గుడివాడ అమర్నాథ్, వైయస్సార్ పార్టీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు, గూడూరి ఉమా బాల, మేడిది , భీమవరం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ చిన్నిమిల్లి రాయుడు, పలువురు మాజీ ఎమ్మెల్యేలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సంపూర్ణ విజయమే లక్ష్యం

-అభివృద్ధి, సంక్షేమంతో ప్రజల మద్దతు పొందాలని పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



తోటపల్లి గ్రామంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామా ల్లో పార్టీ విజయం సాధించేలా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గత రెండేళ్లలో మండలంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీటి సౌకర్యాలు, సాగునీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పోలవరం, చింతలపూడి వంటి కీలక ప్రాజెక్టుల పూర్తి దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కృషి చేస్తోందని, వివిధ సామాజిక వర్గాల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొ న్నారు. గ్రామస్థులు ఉంచిన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వరి, మినుము రైతులు పంటల బీమా చేయించుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఈదర గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జే. భవాని రైతులకు పంటల బీమా పై అవగాహన కల్పించారు. వరి రైతులు ఎకరానికి రూ.840 ప్రీమియంతో ఆగస్టు 15లోపు, మినుము రైతులు ఎకరానికి రూ.300 ప్రీమియంతో జూలై 31లోపు పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. క్రాప్ లోన్ తీసుకోని రైతులు రైతు సేవా కేంద్రాలు లేదా మీ సేవ కేంద్రాల ద్వారా బీమా నమోదు చేసుకోవచ్చని, క్రాప్ లోన్ తీసుకున్న రైతుల ప్రీమియాన్ని బ్యాంకులే నేరుగా బీమా సంస్థకు చెల్లిస్తాయని తెలిపారు.

## విఆర్ పురం టీడీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి సూచనల మేరకు, మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షుడు బొర్ర నరేష్ కుమార్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల క్లస్టర్ ఇంచార్జ్ వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి పార్టీ సంస్థాగత ఎన్నికలకు సంబంధించి పార్టీ పలు తీర్మానాలు చేశారు.1, 2024-2025 కు సంబంధించి వరద నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని, 2, పెదమట్టపల్లి నుండి తెల్లవారిగూడెం మీదగా నర్సింగపేట రహదారి నిర్మాణం, 3, పోలవరం ప్రాజెక్టు వలన విఆర్ పురం మండలంలో సుమారు 80% ముంపుకు గురవుతుంది కావున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మా మండలం పై ప్రత్యేక శ్రద్ధతో ఆర్ అండ్ ఆర్, పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడం అంశాలను మండల కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జులు బొర్రా నరసింహారావు, బీరకా ప్రకాష్ రావు, ముత్యాల చంద్రశేఖర్, బోదు బోయిన సురేష్, కోట్ల శ్రీను, నాలారపు సత్యనారాయణ, బొర్ర సూరి , రేపు సింహాచలం, వడ్డానపూ సత్యనారాయణ, పెట్టా ముత్యాల రావు, శ్రీధర్, అప్పాజీ, శంకర్, చక్రపాణి, దుర్గారావు, వెంకన్న, పోసి బాబు, మామిడి రాజు, బింగి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## సీబీజీ పరిశ్రమతో ఉపాధి..

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు

అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని కొలుసు పార్థసారథి విమర్శ



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

అగిరిపల్లి మండలం తోటపల్లిలో నిర్వహించిన గ్రామసభ అనంతరం పాత్రికేయులతో మాట్లాడిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అగిరిపల్లిలో రూ.120 కోట్లతో, నూజివీడు మండలం తుక్కులూరులో రూ.200 కోట్లతో కంప్రెస్డ్ బయో గ్యాస్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిశ్రమల ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, సీబీజీ తయారీలో నేపియర్ గడ్డి, మొక్కజొన్న వ్యర్థాలు, ఆవు పేడ వంటి సహజ పదార్థాలనే వినియోగిస్తారని, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేదా దుర్వాసన ఉండదన్నారు. ఇప్పటికే ఇలాంటి ప్లాంట్లను ప్రజాప్రతినిధులు, స్థానికులతో కలి సి పరిశీలించినట్లు చెప్పారు. పరిశ్రమల ద్వారా సీఎస్ఆర్ నిధులతో ప్రాంత అభివృద్ధికి అవకా శం ఉంటుందని, అయితే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలతో అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలకు అభివృద్ధి, ఉద్యోగాలు అవసరం లేదని గ్రామస్థులు తీర్మా నం చేస్తే పరిశ్రమను వేరే ప్రాంతానికి తరలించేందుకు సిద్ధమని తెలిపారు. చర్చికి సంబం ధించిన అంశంలో చర్చ్ ప్రతినిధుల అభిప్రాయానికే ప్రాధాన్యం ఇచ్చామని, ప్రస్తుతం ఉన్న చర్చ్ అభివృద్ధికి కూడా సహకరిస్తామని చెప్పారు.ఈ పత్రికలు సమావేశంలో ఆరేపల్లి శ్రీనివాసరావు నక్కన బోయిన వేణు శివరామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి దేవస్థానం పుష్కరాలు -2027 ఏర్పాట్లపై కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పేరవరం బొబ్బర్లంక గ్రామంలోని పిచ్చుకలంక విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా రాబోవు పుష్కరాలు -2027 వాడపల్లి దేవస్థానం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ తో మాట్లాడడం జరిగింది. బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ డా.మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ, శ్రీవత్స కన్సల్టెంట్ బి. కిరణ్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలు-2027 సందర్భంగా వాడపల్లి దేవస్థానంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం "వన్ ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్" రూపొందించి ముందస్తు ఏర్పాట్లను వేగవంతం చేయాలని సూచించారు. వాడపల్లి దేవస్థానం పరిధిలోని చుట్టుపక్కల ఉన్న దేవదాయ భూమి, గ్రామ కంఠం, ప్రైవేట్ ల్యాండ్ డ్రోన్ సహాయంతో సర్వే చేయించి రూట్ మ్యాపింగ్, 3డి మ్యాపింగ్ సిద్ధం చేసి వుంచాలని సూచించారు.వాడపల్లి దేవస్థానం ఆవరణంలో ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు తాకిడి ఎక్కువ అయినందున ట్రాఫిక్ జామ్ కలిగిన రోడ్లను గుర్తించి ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని తెలిపారు. పుష్కరాల నిర్వహణకు అన్ని శాఖల సమన్వయంతో వన్ ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. ప్రభుత్వ మరియు సంస్థాగత భూములను గుర్తించి పార్కింగ్, యాత్రికుల వసతి, ప్రజా సౌకర్యాలు, పర్యాటక అభివృద్ధి, హోటళ్లు మరియు ప్రజా--ప్రైవేటు భాగస్వామ్య ప్రాజెక్టులకు అనువైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. గోదావరి నదీ తీర ప్రాంతం, ఘాట్ల అభివృద్ధి, వరదలకు అనుగుణమైన రూపకల్పన, సురక్షిత యాత్రికుల రాకపోకలు, నాణ్యమైన వసతి సౌకర్యాలు, పర్యాటక పెట్టుబడుల అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.వాడపల్లి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక ద్వారా ఈ ప్రాంతాన్ని కోనసీమలో ప్రముఖ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, నదీ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు, 2027 గోదావరి పుష్కరాలకు శాశ్వత వారసత్వ మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అధికారులు అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ, కాకినాడ డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు, జిఐయస్ కోఆర్డినేటర్ లీర్తి కుమార్ దేవాదాయ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగ్గిరెడ్డి ఆరోపణలు నిరాధారం

నియోజకవర్గ అభివృద్ధి చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని టీడీపీ కొత్తపేట మండల అధ్యక్షుడు వీరేష్ ధ్వజం.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఎమ్మెల్యే బండారు సత్యానందరావుపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్ విమర్శించారు. బుధవారం కొత్తపేటలో నిర్వహించిన మండల తెలుగుదేశం పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశం ప్రారంభంలో మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం, మాజీ బూత్ కన్వీనర్ సీతారామరాజు మృతికి సంతాపం ప్రకటించారు. అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి నాయకులపై చిర్ల జగ్గిరెడ్డి ఆధారాలు లేని విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాజకీయ విమర్శల కంటే ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. నిరాధార ఆరోపణలు కొనసాగిస్తే ప్రజలే వైఎస్సార్సీపీ నాయకులకు తగిన సమాధానం చెబుతారని వీరేష్ హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు, కూటమి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గిరెడ్డి వ్యాఖ్యల వక్రీకరణ దురుద్దేశపూర్వకం: కొత్తపేట బీసీ నాయకులు

### రైతు సమస్యలను పక్కనబెట్టి కుల రాజకీయాలు చేయెుద్దని హితవు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించి బీసీ వర్గాలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని కొత్తపేట నియోజకవర్గ బీసీ నాయకులు ఆరోపించారు. రావులపాలెంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత, ఆక్వా రంగ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో జగ్గిరెడ్డి చేసిన వ్యాఖ్యలను కులాలకు ఆపాదించడం పూర్తిగా దురుద్దేశపూర్వక ప్రచారమని వారు పేర్కొన్నారు. హిందూ సంప్రదాయంలో సంక్రాంతి సందర్భంగా వచ్చే హరిదాసులు, గంగిరెద్దు, బుడబుక్కల వారి ఆశీర్వాదాల సంప్రదాయాన్ని ఉదాహరణగా మాత్రమే ప్రస్తావించారని, ఏ సామాజిక వర్గాన్నీ కించపరిచే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. బీసీల సంక్షేమంపై మాట్లాడే ముందు తెలుగు దేశం పార్టీ తమ పాలనలో వెనుకబడిన వర్గాలకు చేసిన మేలు ఏమిటో ప్రజలకు వివరించాలని సవాల్ విసిరారు. కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చరిత్రలో తొలిసారిగా బీసీ వర్గానికి చెందిన నాయకుడికి ఛైర్మన్ పదవి ఇవ్వడంతో పాటు చిన్న స్థాయి కార్యకర్తలను కీలక పదవులకు తీసుకురావడం సామాజిక న్యాయానికి నిదర్శనమని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కులాలు, మతాల మధ్య విభేదాలను ప్రోత్సహించలేదని, అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యం కల్పిస్తూ రాజకీయ అవకాశాలు కల్పించిన నాయకుడు చిర్ల జగ్గిరెడ్డి అని కొనియాడారు.

ప్రజల అసలు సమస్యలను పక్కన బెట్టి రాజకీయ లబ్ధి కోసం అసత్య ప్రచారాలు చేసే వారిని ప్రజలు విశ్వసించరని అన్నారు. అలాగే వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాజ్యసభ సభ్యత్వాల నుంచి నామినేటెడ్ పదవులు, కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు, స్థానిక సంస్థల వరకు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలకు అపూర్వమైన రాజకీయ ప్రాధాన్యం కల్పించారని పేర్కొన్నారు. బీసీల పేరుతో చౌకబారు రాజకీయాలు మానుకుని రైతుల సమస్యలు, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికార పార్టీ దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవని వంటిదని రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధ సారథి అన్నారు. ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామ సచివాలయంలో ఇటీవల వైద్యం చేయిం చుకున్న సుమారు 20 మంది బాధిత కుటుంబాలకు రూ.11 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్య భద్రతకు వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. 109 ఆరోగ్య సేవల ద్వారా గ్రామ స్థలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. నూజివీడు నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు రూ.15 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య పరికరాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్. వేణు, తహసీల్దార్, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విలువల రాజకీయాలకు చిరునామా ముద్రగడ పద్మనాభం: చిర్ల జగ్గిరెడ్డి

### కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం.

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.



కాపు ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మరణం రాష్ట్ర రాజకీయాలకు, సమాజానికి తీరని లోటని కొత్తపేట మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ముద్రగడ పద్మనాభం స్వగృహానికి వెళ్లిన జగ్గిరెడ్డి, ఆయన భౌతికకాయానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముద్రగడ కుమారుడు, పత్తిపాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ, ముద్రగడ పద్మనాభం విలువలకు కట్టుబడి ప్రజా ప్రయోజనాల కోసం రాజకీయాలు చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన ఉద్యమాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజకీయాల్లో నిబద్ధత, నిజాయితీ, ప్రజాసేవకు ఆయన ఆదర్శంగా నిలిచారని అన్నారు. ముద్రగడ పద్మనాభం సేవలు, ప్రజల పట్ల ఆయనకున్న అంకిత భావం తరతరాలకు స్ఫూర్తిదాయకంగా నిలు స్తాయని జగ్గిరెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని ముద్రగడ పద్మనాభంకు ఘనంగా నివాళులర్పించారు.

# పిజిఆర్ఎస్ అర్జీలకు తక్షణమే పరిష్కారం చూపించాలి

**- : ఈ నెల జులై 18న నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమానికి సంబంధించి "వరదలు - సిద్ధంగా ఉన్న ఆంధ్ర" థీమ్ తో కార్యక్రమం నిర్వహణ: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, సివిల్ సప్లయిస్ డిఎం రమేష్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 520 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలకు తక్షణమే పరిష్కారం చూపించాలని ఆదేశించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిత్యం మానిటర్ చేస్తూ నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం చేయాలని ఆదేశించారు. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. పెండింగ్ లో ఉన్న అర్జీలను కూడా గడువులోపు పరిష్కరించాలని, ఇప్పటికప్పుడు పెండింగ్ లేకుండా పరిష్కరించడం ముఖ్యమైనదన్నారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సత్వరమే పరిష్కారం చూపించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం చూపించరాదన్నారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈనెల 18వ తేదీన "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, జులై నెలకు సంబంధించి "వరదలు – సిద్ధంగా ఉన్న ఆంధ్ర" థీమ్ తో కార్యక్రమం నిర్వహించాలని, ఇందుకు అన్ని విధాలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డిపిఓ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, డ్వామా పిడి సలీమ్ భాష, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిసిఓ అరుణకుమారి, హౌసింగ్ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిఆర్డీఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజునాయుడు, డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి వరప్రసాద్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి అర్చన, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, సెక్షన్ సూపరింటెండెంట్లు వసంతలత, యుగేశ్వరిదేవి, రియజుద్దీన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడకు వైకాపా ఘన నివాళి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక నేత ముద్రగడ పద్మనాభంకు వైకాపాశ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో వైకాపా నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి నేతృత్వంలో ముద్రగడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ ముద్రగడ పద్మనాభం అంటూ నినదించారు. అనంతరం వేణురెడ్డి ముద్రగడ వ్యక్తిత్వం, ముక్కుసూటి తనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్రని, రాష్ట్ర వర్ఫ్ బోర్డ్ సంక్షేమ శాఖ సలహాదారు ఫరూక్ ని కలసిన: ఎంపీ అంబిక



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
అనంతపురం నగరంలోని ఆర్ ఽ బి అతిథి గృహంలో బుధవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి శ్రీ కొల్లు రవీంద్రని, రాష్ట్ర వర్ఫ్ బోర్డ్ సంక్షేమ శాఖ సలహాదారు ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వారితో ఆత్మీయంగా చర్చించాను. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు, ధర్మవరం టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, టీడీపీ యువ నాయకుడు, డాక్టర్ ఉమర్ ముక్తార్, పామిడి మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధ్యాపన్ బృందానికి అభినందనలు తెలిపిన పేరూరు బాలకృష్ణ



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
అత్యాధునిక సాంకేతికతను విద్యార్థుల కు చేరువ చేస్తూ వారిని పురోగతి బాట పట్టిస్తున్న... అధ్యాపన్ ఎడు టేక్ బృందానికి నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధికార ప్రతినిధి పేరూరు బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపి..అభినందిచారు...గచ్చిబౌలి లోని వారి కార్యాలయం లో కలిసి కంపెనీ ప్రతినిధులు సాయి చేరన్, నిరంజన్ రెడ్డి లను ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు...మునుముందు విద్యా రంగంలో సాంకేతికత జోడించి సంచలనాలు సృష్టించాలని ఆయన అన్నారు, విద్యా రంగంలో నేడు అనేక పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయని వాటిపట్ల విద్యార్థులలో అవగాహనా కల్పించాలి ఆయన వారిని కోరారు.

## కార్యకర్తలే పార్టీకి వెన్నెముక


**-బూత్ స్థాయి నుండి బలోపేతమే టిడిపి లక్ష్యం**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తెలుగుదేశం పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయడమే లక్ష్యమని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. ప్రతినెలా నిర్వహించే బూతు స్థాయి పార్టీ సమావేశం బుధవారం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాస ఆవరణ లో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నేతలు మాట్లాడుతూ, క్రమశిక్షణకు తెలుగుదేశం పార్టీ పెట్టింది పేరన్నారు. ప్రతి కార్యకర్త అధిష్టాన నిబంధనలు మేరకు వ్యవహరించాలన్నారు. పార్టీ బలోపేతం, బూత్ కమిటీల సమన్వయం, సభ్యత్వ నమోదు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రజల్లోకి తీసుకెళ్లడం, రాబోయే పార్టీ కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ, ప్రతి బూత్లో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జీలు, కో–క్లస్టర్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ ఇన్చార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పార్టీ నిర్దేశించిన కార్యాచరణను విజయవంతంగా అమలు చేయాలని సంకల్పించారు. బూత్ బలంగా ఉంటే పార్టీ విజయపథంలో దూసుకెళ్తుందని, ప్రతి కార్యకర్తే పార్టీకి వెన్నెముకని, ప్రతి బూత్నే విజయానికి పునాదిగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు అమర్నాథ్, చంద్రమోహన్, భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నైపుణ్య దినోత్సవం



ప్రజాభూమి, హిందూపురం టౌన్ అంతర్జాతీయ నైపుణ్య దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో ప్రిన్సిపాల్ వీకే మురళీకృష్ణ నైపుణ్యం, ఉపాధి అవకాశాలపై తెలియజేశారు. నైపుణ్యం కార్యక్రమం లక్ష్యాలు, ప్రయోజనాలు, నైపుణ్యాభివృద్ధి, అప్రెంటిస్షిప్ అవకాశాలు, జాబ్ క్యాలెండర్, జాబ్ మేళాల నిర్వహణ, ఉపాధి అవకాశాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసే విధానం గురించి వివరించారు. నైపుణ్యం కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఒక కార్యక్రమంగా చెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతలో ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ నైపుణ్యాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. దీనికి తోడు అప్రెంటిస్షిప్, ఉద్యోగ అవకాశాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడం, ఉద్యోగ మేళాలు, పరిశ్రమలతో అనుసంధానం, కెరీర్ మార్గదర్శకత్వం అందించడం జరుగుతుందని, శిక్షణ అనంతరం మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# భారత అమెరికాల మధ్య కుదరనున్న ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ తక్షణం నిలిపివేయాలి - సతీష్ భూపాలం డిమాండ్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



భారత్–అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని భారతీయ కిసాన్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు భూపాలం సతీష్ బాబు, ఆల్ ఇండియా తన్జీమ్ ఈ ఇన్సాఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాఫర్, సీనియర్ జర్నలిస్ట్ బాబా షా బుధవారం ఒక వినతి పత్రం ద్వారా జిల్లా కలెక్టర్ గారికి అందజేశారు. ఆ వినతి పత్రంలో దేశ్ బచావో మోర్చా మరియు భారతీయ కిసాన్ సంఘటన్ తరపున భారత్–అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గురించి మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాము. ప్రతిపాదిత భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం దేశ రైతులకు, వ్యవసాయ కూలీలకు, పశుపోషకులకు, చిన్న వ్యాపారులకు, చిన్న పరిశ్రమలకు, దేశ ఆహార, ఆర్థిక సార్వభౌమాధికారానికి తీవ్రమైన ముప్పును కలిగిస్తుందని మేము స్పష్టంగా తెలియజేయాలనుకుంటున్నాము. ఈ ఒప్పందం భారత వ్యవసాయంపై, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై మరియు లక్షలాది మంది ప్రజల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. కాబట్టి ఈ ఒప్పందం రైతులకు మరణశాసనం లాంటిది, దీనిని ఏ పరిస్థితుల్లోనూ అంగీకరించము. దేశ్ బచావో మోర్చా మరియు భారతీయ కిసాన్ సంఘటన్ ఈ భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ ఒప్పందాన్ని మేము ఏ పరిస్థితుల్లోనూ అంగీకరించము. భారత్–అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని భారత ప్రభుత్వాన్ని మేము స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాము. దేశ రైతుల, సామాన్య ప్రజల ప్రయోజనాలను కాపాడాలి. భారత ప్రభుత్వం ఈ న్యాయమైన డిమాండ్ను పట్టించుకోకపోతే, "దేశ్ బచావో ఫ్రంట్" ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధమైన పద్ధతిలో భారీ దేశవ్యాప్త ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించవలసి వస్తుంది. దానికి భారత ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని భారతీయ కిసాన్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు భూపాలం సతీష్ బాబు, ఆల్ ఇండియా తన్జీమ్ ఈ ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాఫర్, సీనియర్ జర్నలిస్ట్ బాబాషా జిల్లా కలెక్టర్ని కోరారు.

# పీఆర్సీ లేదు... ఐఆర్ లేదు... సీపీఎస్ భారమే..!

**-ఏళ్లుగా పెండింగ్లో ఉద్యోగుల హక్కులు -21 డిమాండ్ల సాధనకు నేతల ప్రయత్నాలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్
ఒక్క శాఖ పోరాడితే ఫలితం పరిమితం... అన్ని శాఖల ఉద్యోగులు భుజం భుజం కలిపితేనే విజయం సాధ్యమవుతుంది. ఉద్యోగుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలి. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను చర్చల ద్వారా పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత. అదే సమయంలో ఉద్యోగుల ఐక్య ఉద్యమం ప్రజాసేవను దెబ్బతీయకుండా, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాగడం అవసరం. సమస్యలను విస్మరించడం కంటే పరిష్కార మార్గాన్ని ప్రభుత్వం అన్వేషిస్తే ఉద్యోగుల్లో నెలకొన్న అసంతృప్తికి తెరపడే అవకాశం ఉంది. కొత్త పీఆర్సీ నియామకం లేదు, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించలేదు, పెండింగ్ డీఏలు, పీఆర్సీ బకాయిలు చెల్లింపులు నిలిచిపోయాయి, కొత్త పెన్షన్ విధానం (సీపీఎస్) రద్దు కాలేదు, ఉద్యోగుల హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో పనిచేయడం లేదు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల భవిష్యత్ ఇంకా ప్రశ్నార్థకంగానే ఉంది. ఇలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ముమ్మరం చేస్తోంది. ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వ శాఖలను సందర్శిస్తూ ఉద్యోగులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. శాఖలు, సంఘాల భేదాలు పక్కనబెట్టి ఉద్యోగులందరూ ఒకే వేదికపైకి రావాల్సిన అవసరాన్ని వివరిస్తున్నారు.

**ఉద్యోగుల 21 డిమాండ్లలో ప్రధానమైనవి ఇవే...**

ఏపీ జేఏసీ అమరావతి ప్రభుత్వం ముందుంచిన 21 డిమాండ్లలో ఉద్యోగుల వేతనాలు, సేవా భద్రత, పెన్షన్, వైద్య సౌకర్యాలు, మహిళా ఉద్యోగుల సంక్షేమం వంటి కీలక అంశాలకు ప్రాధాన్యం ఇచ్చింది. ముఖ్యంగా వెంటనే కొత్త పీఆర్సీ కమిషన్ను నియమించి మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించడంతో పాటు, పెండింగ్లో ఉన్న డీఏలు, పీఆర్సీ బకాయిలు, సరెండర్ లీవ్ నగదును విడుదల చేయాలని డిమాండ్ చేస్తోంది. అదేవిధంగా కొత్త పెన్షన్ విధానం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతోంది. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందేలా హెల్త్ కార్డులను పూర్తిస్థాయిలో అమలు చేసి క్యాష్లెస్ చికిత్సను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు అమలవుతున్న రెండేళ్ల చైల్డ్ కేర్ లీవ్ను రాష్ట్ర మహిళా ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని, ఉద్యోగులకు రావాల్సిన అన్ని ఆర్థిక బకాయిలను పే స్లిప్లో పారదర్శకంగా చూపించే విధానం అమలు చేయాలని కోరుతోంది. అలాగే వారానికి ఐదు రోజుల పనివిధానాన్ని అమలు చేయడం, ప్రతి ఏడాది సరెండర్ లీవ్ నగదును సకాలంలో చెల్లించడం, గతంలో తగ్గించిన రిటైర్డ్ ఉద్యోగుల అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ను పునరుద్ధరించడం వంటి డిమాండ్లు కూడా ఉద్యమంలో కీలకంగా ఉన్నాయి. ఇవి అదనపు ప్రయోజనాల కోసం చేసే డిమాండ్లు కావు... ఉద్యోగులకు రావాల్సిన చట్టబద్ధమైన హక్కులను అమలు చేయాలని చేస్తున్న విజ్ఞప్తులే అని ఏపీ జేఏసీ అమరావతి నాయకులు స్పష్టం చేస్తున్నారు.





ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

**-ఏపీ జేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ దివాకర్**

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి పలు మార్లు తీసుకెళ్లినప్పటికీ ఫలితం రాలేదు. అడుగుతున్న ప్రత్యేక ప్రయోజనాలు కావు. ఉద్యోగుల సేవా నిబంధనల ప్రకారం రావాల్సిన హక్కులు మాత్రమే. ప్రభుత్వ యంత్రాంగం సమర్థంగా పనిచేయాలంటే ఉద్యోగుల్లో విశ్వాసం, భద్రత ఉండాలి. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం.

**ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలి– ఏపీ జేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ షైనుద్దీన్**

ఉద్యోగుల హక్కులను పరిరక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరూ సంఘటితంగా ముందుకు రావాలి. ఐక్య ఉద్యమంతోనే సాధించుకోవాలి. అందువల్ల శాఖలు, సంఘాల భేదాలకు అతీతంగా ప్రతి ఉద్యోగి ఉద్యమంలో భాగస్వామి కావాలి. ఉద్యోగుల ఐక్యతే మన బలం..అదే మన హక్కుల సాధనకు మార్గం.

# మండల సర్వసభ్య సమావేశానికి కీలక శాఖల అధికారుల డుమ్మా

- **అధికారుల తీరుపై ఎంపీడీవో దామోదరమ్మ ఆగ్రహం**
- **గ్రామీణ ప్రాంతాలకు బస్సులు పెంచాలని సభ్యుల డిమాండ్.. -ఫాగింగ్, క్యాన్సర్ స్క్రీనింగ్పై కీలక ఆదేశాలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్
ప్రజల సమస్యలను నేరుగా చర్చించి పరిష్కార మార్గాలు కనుగొనే వేదికగా భావించే మండల సర్వసభ్య సమావేశానికే కీలక శాఖల అధికారులు గైర్హాజరు కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ అత్యంత కీలక సమావేశానికి హాజరు కాకపోవడాన్ని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) దామోదరమ్మ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజా ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలను వినేందుకు కూడా అధికారులు ఆసక్తి చూపకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, సమావేశానికి రాలేని పరిస్థితుల్లో సంబంధిత శాఖ నుంచి తప్పనిసరిగా అధికార ప్రతినిధిని పంపాలని హెచ్చరించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బుధవారం మండల పరిషత్ అధ్యక్షురాలు రత్నమ్మ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని సుమారు 20 శాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా, విద్యుత్, సాంఘిక సంక్షేమ, అటవీ, స్వయం సహాయక సంఘాలు (సెర్ప్), గ్రామీణ మంచినీటి సరఫరా, రెవెన్యూ, పౌరసరఫరాలు, నీటిపారుదల, రోడ్లు–భవనాల శాఖ అధికారులు గైర్హాజరయ్యారు.



దీంతో ప్రజా సమస్యలపై సమగ్ర చర్చ జరగలేదని సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. హాజరైన శాఖల అధికారులు మాత్రం తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. సమావేశంలో రవాణా శాఖ పనితీరుపై సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా చౌడేశ్వరి కాలనీలో ఏర్పాటు చేసిన అధికారిక బస్టాప్ వద్ద అన్ని ఆర్టీసీ బస్సులు ఆగాల్సి ఉన్నప్పటికీ, అనేక బస్సులు ఆగకుండా వెళ్లిపోతున్నాయని సభ్యులు మండిపడ్డారు. దీంతో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీలకు సరిపడా ఆర్టీసీ బస్సులు నడపడం లేదని, గ్రామీణ ప్రజలు తప్పనిసరిగా ఆటోలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ఛార్జీలు చెల్లించడమే కాకుండా ఆటోలలో పరిమితికి మించి ప్రయాణించడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అనేక మంది తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బస్సు సౌకర్యాన్ని పెంచి ప్రజలకు సురక్షిత రవాణా కల్పించాలని సభ్యులు రవాణా శాఖను కోరారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో దామోదరమ్మ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ఫాగింగ్ యంత్రాలను అందించిందని గుర్తు చేస్తూ, పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో చెత్త పేరుకుపోకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజల జీవనశైలిలో వస్తున్న మార్పులు, ఆహారపు అలవాట్లు, పర్యావరణ కాలుష్యం వంటి కారణాలతో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని తెలిపారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో చికిత్స అందించవచ్చనే ఉద్దేశంతో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రజలు అపోహలు విడిచిపెట్టి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. సమావేశం ముగింపులో ఎంపీడీవో దామోదరమ్మ మాట్లాడుతూ, సర్వసభ్య సమావేశాలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన వేదికలని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాలకు గైర్హాజరు కావడం ప్రజా ప్రయోజనాలను దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు. ఇకపై సమావేశాలకు ప్రతి శాఖ అధికారి తప్పనిసరిగా హాజరు కావాలని, రాలేని పరిస్థితుల్లో అధికార ప్రతినిధిని పంపాలని, లేదంటే సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు నివేదిక పంపి చర్యలు కోరుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ నాగభూషణం, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు శివకుమార్, నారాయణ, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎకరం డీకేటి భూమి కొనుక్కో, 100ఎకరాలు, ఆక్రమణ చేసుకో



ప్రజాభూమి పోరుమామిళ్ల : కడప జిల్లా కలసపాడు మండలంలో అధికార పార్టీ నాయకులు చేస్తున్న భూదందా ఇది. దీనకి రెవెన్యూశాఖ అధికారుల సహాయ సహకారాలు, అండదండలు సంపూర్ణగా ఉండడమే దీనకి కారణం.అని తెల్లపాడు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి మండిపడ్డాడు. 2007వ సంవత్సరంలో ఆ నాటి ముఖ్య మంత్రి దివంగతనేత వై యస్ ఆర్ పేదలకు భూపంపిణీలో భాగంగా, మండలంలోని, కలసపాడు 1బి, అయ్యవారి పల్లె, తదితర రెవెన్యూ విలేజ్ లలోవేలది ఎకరాల ప్రభుత్వ ఏ .డబ్ల్. భూములు గుర్తించినా మండలంలోని, వేలాది పేద ప్రజలందరికీ డికేటి పట్టాలు, పాసుబుక్కులు పంపినీ చేశారు. ఆభూములకు రెవెన్యూశాఖ అధికారులు ఇప్పటికి హద్దులు చూపించక పోగా,కలసపాడు 1బిలో సుమారు1000ఎకరాల విస్తీర్ణతకు, సుమారు 1300ఎకరాలు చేతివాటంతో ఆన్లైన్ లో పొందుపరచినారు. పైగా ఏపార్టీ అధికారంలో ఉంటే, ఆ పార్టీల నాయకులకు, వత్తాసు పలుకుతూ, అధికారులు, ఆధాయ వనరుగా, అధికార నాయకులకు సంపద సృష్టిలో ,సోలార్,హార్టీ కల్చర్ లాంటి వనరుల కోసం భూదందా చేయించుచున్నారు.అధికారుల సహాయ సహకరాలు లేక పోతే, అక్రమ భూదందాలకు పాల్పడిన,ఏ ఒక్కఅక్రమ దారునిపైగాని, వారికి, సహకరించిన అధికారుల పై గానీ ఎలాంటి చట్ట పరమైన చర్యలు లేక పోవడమే ఇందుకు నిదర్శనం. ఈ సమస్యను గతంలో కూడ పై అధికారుల దృష్టికి అనేక మార్లు ప్రజల తరుపున తీసుకెల్లినా ఎలాంటి చలనంలేదన్నారు. ఇప్పటికైనా పై అధికారులు పర్యవేక్షణ చేసి పేదలకు అందాల్సిన భూములను పేదలకు ఇవ్వాలి,.అలా కాకుండ అదికార పార్టీల నాయకులు చేస్తున్న అక్రమాలపై చోద్యం చూస్తున్నచో, వామపక్షపార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజలు కలసి రెవెన్యూ ఆఫీసుల ముందు ధర్నాలు చేసైనా మా పెద్దాయన, ఆశయం నెరవేరే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని హెచ్చరిక చేశారు.

# నిత్విక కుటుంబానికి ఆర్థిక సాయం

## వైయస్ జగన్ ఆదేశాలతో

## ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి చేయూత

## నిత్విక తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందజేసిన లింగాల మండలం వైఎస్ఆర్సిపి నాయకులు



ప్రజాభూమి లింగాల

లింగాల మండలం లోపట్నూతల గ్రామం లో గత నెలలో వ్యక్తిగత కక్షలు కారణంగా సృజన, రామాచారి దంపతులకు చెందిన చిన్నారి నిత్విక(4) అనే పాపను ఇంటి పక్కన ఉన్న స్వాతి అనే మహిళ నీటి డ్రమ్ములో ముంచి హత్య చేసిన విషయం విధితమే. ఈ సంఘటన అప్పట్లో సంచలనంగా మారింది. నాలుగు సంవత్సరాల పాప మృతి చెందడంతో లో పట్నూతల గ్రామం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా విషాదం చోటుచేసుకుంది. సంఘటనపై పలు రాజకీయ పార్టీలు, కుల సంఘాలు నిందితులకు కఠిన శిక్ష పడాలని ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ సంఘటనపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అప్పట్లో దిగ్భ్రాంతిని వ్యక్తం చేయడం జరిగింది. అంతేకాకుండా ఇటీవల కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నిత్విక కుటుంబాన్ని కలిసి ఓదార్చి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. భవిష్యత్తులో పాప హత్య పట్ల చిన్నారి తల్లిదండ్రులు చేసే నాయపోరాటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామన్నారు. అందులో భాగంగా బుధవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లింగాల మండలం వైఎస్ఆర్సిపి నాయకులు మండల కన్వీనర్ అంబకపల్లి బాబురెడ్డి , రైతు విభాగం జిల్లా కార్యదర్శి సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు నాగేంద్ర రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గ్రామ నాయకులు వెంగల్ రెడ్డి, ప్రతాపరెడ్డి, బాబు రెడ్డి, శివారెడ్డి, కొండప్ప చేతుల మీదుగా రెండు లక్షల ఆర్థిక సహాయాన్ని నిత్విక తల్లిదండ్రులకు అందజేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటామని పాప తల్లిదండ్రులకు తెలిపారు.

# నాణ్యత లోపించిన డ్రైనేజీ సైడ్ వాల్స్, పట్టించుకోని ఆర్, అండ్ బి, రెవిన్యూ అధికారులు సిపిఐ

ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో స్థానిక గాజుల్లా టీ అంగడి ఎదురుగా రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా డ్రైనేజ్ సైడ్ వాల్స్ లో ఎలాంటి ఇనుప రాడ్లు వేయకుండా బ్రిడ్జి రూపంలో మోరి ఏర్పాటు చేస్తే ఏ విధంగా మోరి ఉంటుందని సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు సఫా,లు మాట్లాడుతూ ప్రతినిత్యం ఈ రోడ్డుపై 50,60, ,టన్నులు వాహనాలు ఈ రోడ్డుపైన వెల్లాల్సిన పరిస్థితి, పోరుమామిళ్ల చెరువు కింద పండిన ధాన్యము, మొక్కజొన్న, ముఖ్యంగా ఇసుక లారీలు, టిప్పర్లు ఎన్నో వాహనాలు ఈ రోడ్డు మీద పైన వెళ్లాల్సిన పరిస్థితి కానీ ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా డ్రైనేజీ పనులు చేయడం మాకు బిల్లులు అయ్యేంతవరకు ఈ రోడ్డు ఉంటే చాలు, ఈ డ్రైనేజీ కాలువ కూలిపోకుండా ఉంటే చాలు అన్న రీతిలో కాంట్రాక్టర్ వ్యవహరించడం చాలా బాధాకరమని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు, మండల తాసిల్దారు రోడ్డు పనుల పైన కళ్ళుండి చూడలేని గుడ్డివాడి లాగా, చెవులు ఉండి వినలేని చెవిటి వాడిలాగా వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరం నిత్యం వందల వాహనాలు ఈ రోడ్డుపైన వెళ్లాల్సిన పరిస్థితి అలాంటిది ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు, కాంట్రాక్టర్ కు ఎందుకు నాణ్యతగా రోడ్డు వేయమని చెప్పలేకున్నారు, డ్రైనేజీ కాలువ పెద్ద వాహనాలు వెళ్లే ప్రధాన రోడ్ల అయినా రంపాడు రోడ్డు, గాజుల టీ అంగడి వద్ద రోడ్డు, పాత సినిమా హాల్ వెళ్లే దగ్గర రోడ్డు సైడ్ వాళ్లకు కడ్డీలు వేయకుండా కడ్డీ కడితే కొన్ని రోజుల లోపలే కూలిపోతుంది. ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఈ సైడ్ డ్రైనేజీ కాలువ లు ఉంటే ఉ ండని, పోతే పోనీ అన్న రీతిలో వ్యవహరించే సిగ్గుచేటని వారన్నారు వెంటనే అధికారులు చర్యలు తీసుకొని రోడ్డు పనులు పరిశీలన చేసి ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా అధికారులకు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి జెబీవుల, అధ్యక్షులు సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# శిధిలావస్థలో గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాల..

## - విద్యార్థుల్లో ఆందోళన



ప్రజాభూమి, సిద్ధవటం:

సిద్ధవటం మండలంలోని గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తరగతి గదుల పైకప్పు పెచ్చులు ఊడి కింద పడుతుండటంతో పాటు, వర్షం కురిసినప్పుడు గదుల్లోకి నీరు చేరి బోధనకు అంతరాయం కలుగుతోందని తెలిపారు. మరుగు దొడ్ల సౌకర్యం కూడా సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేష్ మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత దృష్ట్యా భవనానికి తక్షణమే మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ, పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటేనే భయంగా ఉందని, ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించలేకపోతున్నామని వాపోయారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో గొల్లపల్లి పాఠశాల అభివృద్ధికి కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై మండల విద్యాశాఖాధికారి ఆవుల అరుణను వివరణ కోరగా, పాఠశాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే మరమ్మతు పనులు ప్రారంభిస్తామని ఆమె వెల్లడించారు.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన కుప్పాల వెంకటసుబ్బయ్య



ప్రజాభూమి, సిద్ధవటం: కడప జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిసి పలు స్థానిక సమస్యలు, పార్టీ వ్యవహారాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సిద్ధవటం మండలం బొగ్గుడివారిపల్లె గ్రామంలోని తన నివాసంలో బుధవారం కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి నారా లోకేష్‌తో సమావేశమయ్యామని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల సమస్యలను వివరించగా, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని మంత్రి సూచించినట్లు వెంకటసుబ్బయ్య వెల్లడించారు.

# రంగసముద్రంలో స్వచ్ఛ పథకం




ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడవ జిల్లా పోరుమామిళ్ల లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా బుధవారం రంగసముద్రం గ్రామ పంచాయతీలోని గిరినగర్ కాలనీలో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పైప్లైన్ లీకేజీలు, రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెత్తాచెదారం తొలగించారు. రహదారుల పరిశుభ్రము చేసారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి విన్సెంట్ మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛత కార్యక్రమానికి సహకరించాలని కోరారు. పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రసాద రెడ్డి, మహిళా పోలీసులు, గ్రీన్ అంబాసిడర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగినది.

# దళితుల భూమిలో అక్రమ మట్టి తవ్వకాలపై రైతుల ఆందోళన



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలం పెద్దపల్లె గ్రామ పరిధిలోని సర్వే నం. 937లో అక్రమంగా మట్టి తవ్వకాలు, రవాణా జరుగుతున్నాయని దళిత రైతులు ఆరోపించారు. రైల్వే పనుల కోసం మట్టి తవ్వేందుకు కేటాయించిన సర్వే నం. 1163లో కాకుండా, దళితులకు చెందిన కోర్టు వివాదంలో ఉన్న భూమిలో హిటాచీ యంత్రాలతో తవ్వకాలు నిర్వహించి టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని గమనించిన మాధవరం-1 హరిజనవాడకు చెందిన ఎస్సీ రైతులు పనులను అడ్డుకుని నిలిపివేశారు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మట్టి తవ్వకాల వెనుక సంబంధిత గుత్తేదారుకు రాజకీయ అండదండలు ఉన్నాయా అనే అనుమానాన్ని కూడా రైతులు వ్యక్తం చేశారు. ఘటనపై అధికారులు స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# జూనియర్ ఎన్టీఆర్ పేరుతో వైసీపీ రాజకీయ డ్రామా

## - రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి కృష్ణ



ప్రజాభూమి, సిద్ధవటం: కూటమి ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు వైసీపీ కొత్త రాజకీయ ప్రయోగాలకు పాల్పడుతోందని రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ ఆరోపించారు. బుధవారం సిద్ధవటం ఆకులవీధిలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుపతిలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం పేరుతో మీడియా సమావేశం నిర్వహించడం వెనుక వైసీపీ పాత్ర ఉందని ఆయన విమర్శించారు. దీనిపై జూనియర్ ఎన్టీఆర్ కార్యాలయం ఇప్పటికే తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టమైన ప్రకటన విడుదల చేసిందని గుర్తుచేశారు. ప్రజల్లో గందరగోళం సృష్టించి కూటమి ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో వైసీపీ ఇలాంటి ప్రచారాలకు దిగుతోందని అన్నారు. అయితే జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల నేతలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఓటరు జాబితాల్లో అక్రమంగా చేర్చిన దొంగ ఓట్లను అధికారులు పరిశీలించి తొలగిస్తున్నారని అతికారి కృష్ణ పేర్కొన్నారు.

# కడపతో.. దాల్మియా భారత్ అనుబంధం మరింత బలపడుతోంది...!

## - దాల్మియా భారత్ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ పునీత్ యధు దాల్మియా

ప్రజాభూమి ప్రతినిధి,కడప : దాల్మియా భారత్ సంస్థకు ఆంధ్రప్రదేశ్ కేవలం వ్యాపార రాష్ట్రం మాత్రమే కాదని, ఏళ్ల నాటి సంస్థ ప్రయాణంలో కీలక భాగస్వామి అని దాల్మియా భారత్ మేనేజింగ్ డైరెక్టర్ పునీత్ యధు దాల్మియా అన్నారు. బుధవారం జమ్మలమడుగు నియోజకవర్గం, మైలవరం మండలం చిన్నకొమర్లలో నిర్వహించిన దాల్మియా భారత్ 2వ యూనిట్ విస్తరణ పనుల శంఖుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ప్రసంగించారు. పరిశ్రమల ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వేగవంతమైన విధానాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ప్రతి ప్రాజెక్టు పురోగతిని ప్రతి నెలా సమీక్షించడం, మంత్రివర్గం ఆమోదించిన ప్రాజెక్టుల కోసం ప్రత్యేక వాట్సాప్ బృందాలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు ప్రభుత్వ పనితీరులో కొత్త సంస్కృతికి నాంది పలుకుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య, సమాచార సాంకేతిక, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వం, పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహం పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచాయని చెప్పారు. పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ బాధ్యులు భూపేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కడప జిల్లా ప్రజలు, ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమ ప్రయాణంలో భాగస్వాములుగా నిలిచారని, వారి సహకారంతోనే సంస్థ మరింత ముందుకు సాగుతోందన్నారు. కడపలో సుమారు రూ.3,100 కోట్ల పెట్టుబడితో కొత్త ఉత్పత్తి విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. వార్షికంగా 36 లక్షల టన్నుల సమీకృత సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ విస్తరణతో దేశంలోనే దాల్మియా భారత్‌కు అతిపెద్ద సమీకృత సిమెంట్ కర్మాగారం కడపలో ఏర్పడనుందని తెలిపారు. ఈ విస్తరణ పూర్తయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో సంస్థ దాదాపు కోటి టన్నుల వరకు సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకుంటుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా పరిశ్రమల అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు, స్థానిక ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి విశేష ఊతం లభిస్తుందని పునీత్ యధు దాల్మియా తెలిపారు.

# గురు మహేష్ ను పరామర్శించిన మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ లోని గిరి నగర్ చెందిన జింకతోటి పెంచలమ్మ (అంగన్వాడి ఆయా)కుమారుడు గురు మహేష్ కు. ఇటీవల షుగర్ ఎక్కువ రావడంతో ఒక కన్ను పూర్తిగా కోల్పోవడం జరిగింది అలాగే కిడ్నీలు కూడా సరిగా పనిచేయకపోవడంతో ఇటీవల హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకున్న. మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి వారి ఇంటికి పోయి గురు మహేష్ ఆరోగ్యం గురించి తల్లితో మాట్లాడి తెలుసుకున్నారు. నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పుట్టుకతోనే చెవుడు .మూగి. అయినను చురుకైన వ్యక్తిగా ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ఉండేవాడు. పెళ్లి కూడాఅయినది ఇద్దరు చిన్నపిల్లలు. ఇంతచిన్న వయసులోనే ఇలా అనారోగ్యంకి గురికావడం చాలా బాధాకరమైన విషయం అని. గురు మహేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# జగన్‌ను ప్రజలకు దూరం చేసే కుట్ర

## భద్రత పెంచాలన్న జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్



ప్రజాభూమి,పులివెందుల:

మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటనల సమయంలో భద్రతా వైఫల్యాలు కనిపిస్తున్నాయని వైకాపా బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్లూరు సుదర్శన్ అన్నారు. జగన్‌ను ప్రజలకు దూరం చేయాలని కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నా, ప్రజలు మాత్రం జగన్ పర్యటనకు బ్రహ్మరథం పడుతున్నారు అని తెలిపారు. జగన్‌కు ఎన్ఎస్జీ, ఎస్ఎస్జీ భద్రత కల్పించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేస్తున్నాము అని ఆయన డిమాండ్ చేశారు.

# పంచలింగాల ఆలయ పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమం



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలం వంతాటిపల్లె గ్రామ సమీపంలోని లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజయ్య కోన పంచలింగాల ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించినట్లు ఇన్‌చార్జి ఎండోమెంట్ ఈవో సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆలయ పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తొలగించి, పరిశుభ్రత చర్యల్లో భాగంగా బ్లీచింగ్ పిచికారీ చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు, లంకమల అభయారణ్యంలో వన్యప్రాణుల సంరక్షణకు కూడా ఈ చర్యలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది చంద్రతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నూనె గింజల ఉత్పత్తిని పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహకాలు

## ఆముదం మినీ కిట్స్ సంచులు పంపిణీ చేసిన ఏవో చెన్నారెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలంలోని అచ్చువెల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా 6 క్వింటాల్ల ఆముదం మినీ కిట్స్ జాతీయ నూనె గింజల విత్తనోత్పత్తి పథకం ద్వారా రైతులకు బుధవారం ఉచితంగా పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులను ఆర్థికంగా భరోసా కల్పించి దిశగా నూనె గింజల ఉత్పత్తిని పెంచే దిశగా , ఆముదం సాగును మరింత పెంచే దిశగా ఉచితంగా ఆముదం సంచులను రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తద్వారా ఎక్కువ మోతాదులో విస్తీర్ణాన్ని పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. రైతులు ఆముదం పంటను తప్పనిసరిగా సాగు చేయాలని, అధిక దిగుబడి సాధించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పంట నమోదు కార్యక్రమం గురించి రైతులకు వివరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా తాము వేసిన పంటను రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు చేసుకున్న రైతులకే పెట్టుబడి రాయితీ పంటల బీమా, యూరియా డిఎపి, వంటి ఎరువులు లభిస్తాయని, పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సాగు చేసిన పత్తి పంటను పరిశీలించి పత్తి పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు వివరించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ విషరహిత ఆహార ఉత్పత్తులను పండించాలని, క్రిమిసంహారక రసాయనిక ఎరువులు వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని రైతులకు తెలిపారు. ఆరోగ్యకరమైన ఉత్పత్తులను ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భార్గవరెడ్డి, రైతులు , రైతు సేవా కేంద్ర సిబ్బంది , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# జమ్మలమడుగులో మంత్రి సవితను కలిసిన బీటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల

జమ్మలమడుగు నియోజకవర్గం లో దాల్మియా సిమెంట్ రెండో ప్లాంట్ విస్తరణ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ విచ్చేసిన సందర్భంగా, రాష్ట్ర మంత్రి సవిత ను మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) మర్యాదపూర్వకంగా కలిశారు.దాల్మియా సిమెంట్ ప్లాంట్ కార్యక్రమానికి వచ్చిన మంత్రి సవిత ను కూటమి నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలు,కూటమి బలోపేతానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జిల్లా అభివృద్ధికి మరింత నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు.ఈ భేటీలో కడప జిల్లాకు చెందిన పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ సూచనలు



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలం పొన్నవోలు గ్రామంలో బుధవారం "పొలం పిలుస్తోంది'' కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కే. రమేష్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి పలు వ్యవసాయ సంబంధిత సందేహాలను నివృత్తి చేశారు. అన్నదాత సుఖీభవ, పీఎం-కిసాన్ పథకాల అమలు విధానాలను రైతులకు వివరించారు. గ్రామంలో వరి ప్రధాన పంట కావడంతో వరి సాగులో గట్లు వెడల్పుగా ఉంచడం, కాలిబాటలు ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. అలాగే సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పొలాల్లో నల్లి పురుగు, పాముపొడ తెగులు లక్షణాలు గమనించామని పేర్కొంటూ, నల్లి నివారణకు ప్రాపర్‌గైట్ 2 మి.లీ., పాముపొడ తెగులు నివారణకు వాలిడామైసిన్ 2 మి.లీ.ని లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని రైతులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వై. ప్రభాకర్ రెడ్డి, వీహెచ్ఏ హసీనా, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి: ఏపీ మీడియా ఫెడరేషన్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, మీడియా ప్రతినిధుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివమూర్తి డిమాండ్ చేశారు. తిరుపతిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో లా అండ్ ఆర్డర్ అదనపు ఎస్పీ రవి మనోహర్ ఆచారికి శివమూర్తి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఇటీవల గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో జరిగిన రాజకీయ సమావేశాన్ని కవర్ చేస్తున్న జర్నలిస్టులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. వార్తల సేకరణ కోసం వెళ్లిన జర్నలిస్టులపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని శిక్షించేలా చూడాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మీడియా ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు జయశంకర్, సంయుక్త కార్యదర్శులు సురేష్, మునిచంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కళ్యాణ్, చంద్రకళ రెడ్డి, బాలమురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి పట్టణంలో లక్షల విలువైన పంచాయతీ స్థలం కబ్జా



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి గతంలో మూలస్థాన ఎల్లమ్మ ఆలయం వద్ద పంచాయతీ స్థలంలో ఆర్వో వాటర్ ప్లాంట్ పెట్టిన పంచాయతీ అధికారులు.కాలక్రమేనా ప్రణాళిక ప్రకారం పంచాయతీ స్థలంలో ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్ యంత్రాలు తొలిగించి భూ కబ్జా కు పాల్పడుతున్న వైనం.పంచాయతీ స్థలం కబ్జాకు పంచాయతీ అధికారులు సహకారం ఉన్నట్లు ఆరోపణలు. పంచాయతీ స్థలంలో అక్రమ కట్టడాలు జతుగుతున్నా చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు.గతంలో పంచాయతీ రెడ్డివీది దర్గా వద్ద మరుగుదొడ్ల స్థలం ఆక్రమణకు గురైనా పట్టించుకోని అధికారులు.రాజకీయ నాయకుల అండదండలతో రోజు రోజుకు లక్షలాది రూపాయలు విలువైన పంచాయతీ స్థలాలు కబ్జాకు గురవుతున్న పట్టించుకోని అధికారులు.

## కాపు--బీసీ--దళిత ఐక్యతకు ప్రతీక ముద్రగడ:

## -చిన్ని యాదవ్



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్ తిరుపతి రూరల్ మండలం వెంకటపతి నగర్‌లో రాష్ట్ర మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి వెంకటపతి నగర్ పంచాయతీ మాజీ సర్పంచ్ సుబ్రమణ్యం యాదవ్ అలియాస్ చిన్ని యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం ప్రజాసేవ, సామాజిక న్యాయం కోసం చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చిన్ని యాదవ్ మాట్లాడుతూ, కాపు, బీసీ, దళిత వర్గాల ఐక్యత కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత నాయకుడు ముద్రగడ పద్మనాభమని కొనియాడారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో మచ్చలేని నాయకుడిగా, విలువలకు కట్టుబడి ప్రజా జీవితాన్ని కొనసాగించిన వ్యక్తిగా ఆయన నిలిచిపోయారని పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం రాజకీయాలు చేసిన అరుదైన నాయకుడని, కాపు సామాజిక వర్గానికి పెద్దదిక్కుగా నిలిచి అలుపెరగని పోరాటం సాగించారని అన్నారు. నమ్మిన మాటకు కట్టుబడి, నిబద్ధతతో పనిచేసే నాయకుడిగా ముద్రగడ అందరికీ ఆదర్శంగా నిలిచారని చిన్ని యాదవ్ తెలిపారు. అనారోగ్యం నుంచి కోలుకుని మళ్లీ ప్రజల మధ్యకు వస్తారని ఆశించిన తరుణంలో ఆయన శాశ్వతంగా దూరం కావడం తీవ్ర విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ముద్రగడ కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# మనుబోలు పోలీస్ స్టేషన్‌లో దళిత యువకుడు బొల్లి. ఏడుకొండలు ను లాకప్ డెత్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం కెవిపిఎస్



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, మనుబోలు పోలీస్ స్టేషన్‌లో దళిత యువకుడు ఏడుకొండలును పోలీసు అదుపులో 3రోజులు వుంచుకొని లాకప్ లో తీవ్రంగా హింసించడంతో మృతి చెందడం అత్యంత బాదాకరమైనది, అమానుషమైనది. ఈ ఘటనపై కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య ఆలూరి తిరుపాలు రాష్ట్ర కమిటీ సభ్యులు జి సుధీర్ గూడూరులోని ఏరియా ఆసుపత్రికి వెళ్లి ఏడుకొండలు కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. మనుబోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ హనీఫ్, పొదలకూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివ రాకేష్ మరియు కానిస్టేబుల్ మాధవ్ లు మనుబోలు పోలీస్ స్టేషన్లో ఏడుకొండల ను తీవ్రంగా కొట్టడంతోనే బొల్లి ఏడుకొండలు మరణించడం జరిగిందని, పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తి ప్రాణాలకు పూర్తి బాధ్యత పోలీసు శాఖదేనని అన్నారు.



ఈ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి చేత న్యాయ విచారణ జరిపించాలని, వాస్తవాలను వెలికితీసి, బాధ్యులైన పోలీసు అధికారులపై హత్య కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుడు బొల్లి.ఏడుకొండలు కుటుంబానికి కనీసం 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలోని ఇద్దరు కుమార్తెలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, మరియు కుటుంబానికి 3 ఎకరాల సాగు భూమి ఇచ్చి, గట్టిల్లు నిర్మించాలని, వారి కుమార్తెకి విద్యా బాధ్యతను ప్రభుత్వం స్వీకరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితులపై పెరుగుతున్న దాడులు, కస్టడీ హింస, లాకప్ మరణాలను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి కెవిపిఎస్ అండగా ఉంటుందని , వీరికి న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. పరామర్శించిన వారిలో కెవిపిఎస్ గూడూరు ప్రాంతీయ కార్యదర్శి ఎంభేటి చంద్రయ్య , వెంకటాచలం ఏరియా కార్యదర్శి తలారి దేవదానం, సిపిఎం గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివ కుమార్, సిఐటియు నాయకులు పామాంజిమణి, కెవిపిఎస్ నాయకులు సందేపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక, కంకర (గ్రావెల్) అక్రమ తవ్వకాలు, రవాణా పై కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట. జిల్లాలో ఇసుక, కంకర (గ్రావెల్) అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నందు రెవెన్యూ, మైనింగ్, పోలీస్, రవాణా, నీటిపారుదల తదితర శాఖల అధికారులతో ఇసుక, కంకర తవ్వకాల నియంత్రణ, అనుమతులు, రవాణా, పర్యవేక్షణ, అమలు చర్యలపై జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు సంయుక్తంగా సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతి లేని ప్రాంతాల్లో ఇసుక, కంకర తవ్వకాలు, అక్రమ నిల్వలు, అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే తవ్వకాలు, రవాణా జరిగేలా క్షేత్రస్థాయిలో పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అనుమతులు పొందిన ఇసుక రీచ్‌లు, క్వారీల నుంచి ఖనిజాలను తరలించే ప్రతి వాహనానికి సంబంధిత అనుమతి పత్రాన్ని (పర్మిట్) విండ్ స్క్రీన్‌పై తప్పనిసరిగా ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనాల నమోదు సంఖ్యలతో కూడిన పూర్తి జాబితాను రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు అందజేయాలని సూచించారు. ప్రతి వాహనం ఆన్‌లైన్ బిల్లు, అనుమతి పత్రాలతోనే రవాణా చేయాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, మైనింగ్, పోలీస్, రవాణా శాఖలు పరస్పర సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అనుమతులు లేని వాహనాలు, అక్రమ తవ్వకాలపై తక్షణమే కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పునరావృతం కాకుండా సమర్థవంతమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దు ప్రాంతాలు, చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖలు సంయుక్త టాస్క్‌ఫోర్స్‌గా పనిచేసి అందిన ప్రతి సమాచారంపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెక్‌పోస్టులు, కీలక రహదారుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు. స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతంతో పాటు ఇతర జలవనరుల వద్ద అనుమతించిన హద్దులను దాటి ఇసుక తవ్వకాలు జరగకుండా నీటిపారుదల, రెవెన్యూ శాఖలు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన రీచ్‌లు, వాహనాలపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతి పొందిన రీచ్‌కు చెందిన వాహనం అక్రమ రవాణాలో పట్టుబడితే సంబంధిత రీచ్ అనుమతిని రద్దు చేయడంతో పాటు అవసరమైతే తాత్కాలికంగా సస్పెండ్ చేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. స్థానిక ప్రజల గృహ నిర్మాణ అవసరాల కోసం ప్రభుత్వ నిబంధనల మేరకు జరిగే చిన్నస్థాయి ఇసుక రవాణాకు ఇబ్బందులు కలిగించవద్దని, అయితే పెద్ద ఎత్తున అక్రమ నిల్వలు, డంపింగ్ చేసి టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు మాట్లాడుతూ అక్రమ ఇసుక, కంకర రవాణా పై జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. రెవెన్యూ, మైనింగ్ శాఖలతో సమన్వయం చేసుకుని సంయుక్త దాడులు నిర్వహిస్తామని తెలిపారు. అక్రమ రవాణా, తవ్వకాలలో పాల్గొనే వ్యక్తులు, వాహనాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎటువంటి ఒత్తిళ్లకు తావులేకుండా నిబంధనలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లాలో ఇసుక, కంకర అవసరాలు, ప్రభుత్వ అభివృద్ధి పనులకు సరఫరా, జాతీయ రహదారుల నిర్మాణ పనులకు అవసరమైన ఖనిజాల లభ్యత, అనుమతుల ప్రక్రియ, అక్రమ తవ్వకాల నివారణకు చేపట్టాల్సిన చర్యలు, శాఖల వారీగా బాధ్యతలు, నిరంతర పర్యవేక్షణ వ్యవస్థపై సవివరంగా చర్చించారు. ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీవోలు రామ్మోహన్, భానుప్రకాశ్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, జిల్లా రవాణా అధికారి మురళీ మోహన్, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ బాలాజీ నాయక్, ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్లు (తిరుపతి, చిత్తూరు నెల్లూరు, చెన్నై), నీటిపారుదల శాఖ ఎస్ఈ, ఈఈలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కార్పొరేట్లకు తాకట్టు పెడుతున్నాయి

## -ఎం. రామకృష్ణ ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతున్నాయని ఎమ్ రామకృష్ణ విమర్శించారు. స్థానిక గూడూరు బస్టాండ్ దగ్గర ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఐఎఫ్ టియు జిల్లా మూడో మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య వక్తగా హాజరైన ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో తలవగ్గి 4 లేబర్ కోడ్స్ అమల్లో భాగంగా అసెంబ్లీలో పనిగంటలు పెంచుతూ తీర్మానం చేయటం కార్మికుల శ్రమను కార్పొరేట్లకు పెట్టుబడిగా మార్చడమే అని విమర్శించారు. అంగన్వాడి, మున్సిపాలిటీ, భవననిర్మాణ కార్మికులు, మిడ్ డే మీల్స్ వర్కర్లు, ఆయాలు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో ఫార్మసీ తదితర ప్రైవేటు పరిశ్రమల్లో కార్మికులు ప్రమాదాలకు తరచూ గురవుతున్న వాటిపై చర్యలు నా మాత్రమే అన్నారు స్టీల్ ప్లాంట్ కడప ఉక్కు,విభజన హామీలు వాటికి సంబంధించిన బడ్జెట్ విషయంలో కూటమి ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేయడం లేదని తద్వారా ఐదు కోట్ల ఆంధ్రులు నష్టపోతున్నారని అన్నారు. మహాసభల స్వార్థ సందేశాన్ని మీ మమత ప్రగతి మహిళా సంఘం జిల్లా కన్వీనర్ డి నవకోటి బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ అరుణోదయ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీను సందేశాలు ఇచ్చారు. మహాసభ ప్రారంభం ముందు ఐఎఫ్టియు జెండాను చెంగలరావు ఆవిష్కరించారు. అమరవీరుల సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టగా సభ ఆమోదం తెలిపింది. అనంతరం మహాసభ 11 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఐఎఫ్ టియు నూతన కార్యవర్గ ఎన్నిక. జిల్లా అధ్యక్షులుగా డిపి. పోలయ్య, కార్యదర్శిగా డి. నవకోటి, కోశాధికారిగా శ్రీనివాసులు కార్యవర్గ సభ్యులుగా కృష్ణయ్య, అనిల్, రత్నయ్య, పోలయ్య, వెంకటరమణ, కే సుధాకర్, వెంకటేశ్వర్లు మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అనంతరం పలు తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై వచ్చే సోమవారం ధర్నా చేయాలని మహాసభ పిలుపునిచ్చారు.

# ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలి

- పెండింగ్‌లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్‌ను గడువులోపు పూర్తి చేయాలి
- విదేశీ పౌరుల ఓటు నమోదుపై క్షుణ్ణంగా విచారణ చేపట్టాలి
- భారత ఎన్నికల సంఘం కార్యదర్శి ఎస్.హెచ్. సంజీవ్ కుమార్ ప్రసాద్




ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి, ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ (సర్) కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిర్వహించి, ఓటర్ల జాబితాను మరింత ఖచ్చితత్వంతో రూపొందించాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి ఎస్. హెచ్. సంజీవ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఎన్నికల నమోదు అధికారులు సహాయ ఎన్నికల నమోదు అధికారులతో భారత ఎన్నికల సంఘం కార్యదర్శి ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ కార్యక్రమం పురోగతిని ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తిరుపతి జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, 3 పార్లమెంటు నియోజకవర్గాల పరిధి, 2,099 పోలింగ్ కేంద్రాలు, 17,00,096 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. 2027 గృహ సర్వే ప్రకారం జిల్లా జనాభా 20.63 లక్షలుగా నమోదైందన్నారు. జిల్లాలో లింగ నిష్పత్తి 1051, ఈపీ రేషియో 697గా ఉందని వివరించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా 166 కొత్త పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించి, 44 కేంద్రాలను విలీనం చేసినట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించిన గడువు మేరకు జూలై 24 వరకు ఇంటింటి ఓటర్ల ధృవీకరణ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. రాజకీయ పార్టీలతో జిల్లా, నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి వారి సూచనలను స్వీకరించామని, బీఎల్ఓలకు శిక్షణ పూర్తిచేసినట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ప్రతిరోజూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వయంగా సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభంలో ప్రీ-ఎస్ఎస్ఆర్ మ్యాపింగ్‌లో జిల్లా 66.6 శాతంతో వెనుకబడినప్పటికీ, ప్రస్తుతం దానిని 84 శాతానికి పెంచగలిగామని వివరించారు. మొత్తం 17 లక్షల ఓటర్లలో 14.78 లక్షల మంది వివరాల డిజిటలైజేషన్ పూర్తయిందని, మిగిలిన మ్యాపింగ్‌ను కూడా గడువులోగా పూర్తి చేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో 2,91,405 మంది ఏఎస్డీ జాబితాలో ఉన్నట్లు గుర్తించామని, ఇందులో తిరుపతి, చంద్రగిరి పట్టణ ప్రాంతాల్లో వలసలు, విద్యార్థుల తాత్కాలిక నివాసాలు, ఉద్యోగాల రీత్యా ఇతర ప్రాంతాలకు మారడం వంటి కారణాలతో ఈ సంఖ్య అధికంగా ఉందని వివరించారు. మరణించిన వారి వివరాలను సంబంధిత రికార్డుల ద్వారా ధృవీకరించి పూర్తి ఆధారాలతో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం కార్యదర్శి స్పందిస్తూ పెండింగ్‌లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్‌ను గడువులోగా పూర్తి చేయాలని, రాజకీయ పార్టీలకు పూర్తి సమాచారం అందిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి ఫిర్యాదులకు తావులేకుండా ప్రతి నమోదును ఆధారాలతో పరిశీలించాలని ఆదేశించారు. చంద్రగిరి నియోజకవర్గంలో నేపాల్‌కు చెందిన 16 మంది వ్యక్తులను గుర్తించిన విషయాన్ని అధికారులు సమావేశంలో వివరించారు. దీని పై స్పందించిన సంజీవ్ కుమార్ ప్రసాద్, వారి పౌరసత్వాన్ని పూర్తిగా పరిశీలించాలని, భారత పౌరసత్వం లేని వారు ఓటర్ల జాబితాలో ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే చట్టపరమైన నిబంధనల ప్రకారం వారి పేర్లను తొలగించే చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించి స్పష్టమైన ఎస్ఓపీ రూపొందించి డూప్లికేట్ ఓటర్ల నమోదును నివారిస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ పై జరిగిన చర్చలో చంద్రగిరి ఎన్నికల నమోదు అధికారి శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది పొడవునా ఓటర్ల నమోదు, ఓటు హక్కుపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి నెల ఒక నిర్దిష్ట రోజున పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్ఓలను అందుబాటులో ఉంచడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. ఉద్యోగ, ఉపాధి రీత్యా ఇతర ప్రాంతాల్లో నివసించే ఓటర్లకు సాంకేతికత ఆధారంగా సులభమైన ఓటరు బదిలీ విధానాన్ని భవిష్యత్తులో పరిశీలించాలని సూచించారు. ఈ సూచనలపై స్పందించిన భారత ఎన్నికల సంఘం కార్యదర్శి, ఇవి విధానపరమైన అంశాలని, భవిష్యత్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేసే దిశగా ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో క్షేత్రస్థాయి అధికారుల అనుభవం ఎన్నికల వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో తిరుపతి మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శారదా దేవి, జిల్లా రెవెన్యూ అధికారి జి. నర్సింహులు, ఎన్నికల నమోదు అధికారులు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్ మండ్, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభన్ బాబు, తిరుపతి అర్బన్, రూరల్ తహసీల్దారులు సురేష్ బాబు, జనార్ధన్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విందూరు పోటుపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, గూడూరు మండలంలోని విందూరు, పోటుపాలెం రైతు సేవాకేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి - గూడూరు వి. రమేష్ మాట్లాడుతూ సాగు చేసే ప్రతి రైతుకు ఏపీ ఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా యూరియా మరియు డి.ఏ.పి పంపిణీ చేయడం జరుగుతుందని , కావున రైతు సోదరులు అందుకు అనుగుణంగా సహకారం అందించాలని తెలిపారు. అనంతరం వరి పంటలో అనుసరించవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను గురించి వివరించడం జరిగింది. ప్రస్తుత ఎల్ నినో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రకృతి వ్యవసాయంలో ్రావీణా విత్తనాలు ఎంతగానో ఉపయోగపడతాయని కావున రైతులు తప్పకుండా వీటిని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో , వ్యవసాయ విస్తరణ అధికారిణి యు.కిరణ్మయి , గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి ప్రతాప్, మరియు రైతులు పాల్గొన్నారు..

# మన సంస్కృతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో విద్యా సామాగ్రి పంపిణీ..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి : చంద్రగిరి మండల పరిధి లోని రాయల పురం ప్రభుత్వ పాఠశాల నందు సుమారు 90 మంది పిల్లలకు పలకలు, నోట్ పుస్తకాలు, పెన్ లు, పెన్సిల్ లు ఇవ్వడం జరిగినది.ఎన్ ఆర్ ఐ కొమ్మినేని విజయ్ సహకారం తో, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు జి భానుప్రకాష్ రెడ్డి అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ కాయం హరినాధరెడ్డి మాట్లాడుతూ పిల్లలు అందరూ బాగా చదువుకొని భవిషత్తు లో ఉన్నతమైన ఆలోచన తో మన దేశం పట్ల, సమాజం పట్ల, ధర్మం పట్ల గౌరవం గా వుంటూ సమాజానికి, కుటుంబానికి, చదువుకున్న పాఠశాలకు కీర్తి ని పెంచేవిధంగా ఉండాలి అన్నారు. ఈకార్యక్రమానికి అతిధి గా విచ్చేసి పిల్లలకు పుస్తకాలు, విద్యా సామాగ్రి ని అందించి, ఆశీర్వదించిన భానుప్రకాష్ రెడ్డి కి, విద్యా సామాగ్రి అందించిన ఎన్ ఆర్ ఐ కొమ్మినేని విజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, కడవేటి వెంకటముని మరియు నాయకులు సునీల్ కుమార్, ప్రసాద్ ఇందుశేఖర్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

# "ఎస్ ఐ దాష్టికానికి నిండు ప్రాణం బలి- కాకాణి"

## -ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్య -మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా,మనుబోలు మండలం, చెరుకుమూడి గ్రామానికి చెందిన ఏడుకొండలను దొంగతనం కేసులో మనుబోలు ఎస్సై హనీఫ్ విచక్షణారహితంగా కొట్టి, హింసించడంతో ప్రాణాలు కోల్పోవడంతో , శాసనమండలి సభ్యులు మేరిగ మురళీధర్ తో కలిసి గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న ఏడుకొండలు మృతదేహాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి, అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించిన, మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా కాకాణి గోవర్ధన్ రెడ్డి . - కాకాణి ని చూసి బోరున విలపించిన ఏడుకొండలు కుటుంబ సభ్యులు- లితమకు ఎలాగైనా న్యాయం చేయాలని కాకాణిని వేడుకున్న ఏడుకొండలు బంధువులు

- మీకు న్యాయం జరిగే వరకూ నేను అండగా ఉంటానని హామీ ఇచ్చిన కాకాణి-శాసన మండలి సభ్యులు మురళీధర్ తో కలిసి ఏడుకొండలు మృతదేహాన్ని పరిశీలించిన కాకాణి

- లిజరిగిన ఘటన ను తెలుసుకొని గూడూరుప్రభుత్వ హాస్పిటల్ వద్దకు చేరుకొని సానుభూతి తెలిపిన, తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి.- ఈ సందర్భంగా కాకాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది వారి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి కూటమి ప్రభుత్వ పెద్దలు తమ కక్షసాధింపుల కోసం దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, అణగారిన వర్గాలతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను బలి చేస్తున్నారు. నెల్లూరు జిల్లా మనుబోలు మండలం, చెరుకుమూడి గ్రామ నివాసి అయిన ఏడుకొండలు అనే వ్యక్తిని మనుబోలు పోలీసులు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించిన ఏడుకొండలపై మనుబోలు పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు దీనివల్ల అతను ప్రాణాలు కోల్పోయాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి మరణించాడంటే, అది నూటికి నూరు శాతం లాకప్ డెత్ గానే భావించాల్సి ఉంటుంది. ఏడుకొండలు అనే వ్యక్తిని పోలీసులు పట్టుకొచ్చి, దాదాపు మూడు రోజుల పాటు నిర్బంధించి చితకబాదారు.

మృతునితో పాటు ఉన్నటువంటి సహ నిందితులు కూడా ఇదే విషయాన్ని వాంగ్మూలం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు

ఈ కేసును మసిపూసి మారేడుకాయ చేసి, ఎలాగైనా నీరుగార్చాలనే ఉద్దేశంతో పోలీస్ అధికారులు అందరూ ఒక్కతాటిపైకి వచ్చారు పోలీసులు ఒక దుర్మార్గమైన ఆలోచనతో, ఈ లాకప్ డెత్ ను కాస్త ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

మూడు రోజులుగా ఏడుకొండలు ను పోలీస్ స్టేషన్‌లో పెట్టి చితకబాదుతుంటే, ఆ కుటుంబ







సభ్యుల రోదనలు అక్కడ గోడలకు వినిపిస్తూనే ఉన్నాయి.

పోలీసులు మూడు రోజులు చితకబాదిన తర్వాత, అక్కడ పనిచేస్తున్న ఎస్ఐ హనీఫ్ అనే వ్యక్తి కాళ్ళ మీద ఆదివారం సాయంత్రం ఆ కుటుంబ సభ్యులు పడి ఏడిస్తేనే ఆ మృతుడిని విడిచిపెట్టారు. పోలీసులు దొంగతనం కేసులో పట్టుకొచ్చామని చెప్తున్నారు. మేము దొంగతనాన్ని సమర్థించడం లేదు. దొంగతనం చేస్తే విచారణ జరిపి న్యాయస్థానం ముందు నిలబెట్టాలి. శిక్షను న్యాయస్థానమే నిర్ణయించాలి. వాటన్నిటినీ పక్కన పెట్టి, మా ఇష్టారాజ్యంగా చంపేస్తాం అన్నట్టుగా ఏడుకొం డలను చంపే హక్కు ఎస్ఐ హనీఫ్‌కు గానీ, అక్కడ ఉన్న పోలీసులకు గానీ ఎక్కడి నుంచి వచ్చింది? ఏడుకొండలు అనే వ్యక్తిని ఆదివారం సాయంత్రం విడుదల చేశారు. "సోమవారం ఉదయానికల్లా స్టేషన్ లో ఉండకపోతే నీ అంతు చూస్తా" అని ఎస్ఐ వార్నింగ్ ఇచ్చారు. సోమవారం ఉదయం ఇద్దరు ముద్దాయిలు స్టేషన్‌కు వచ్చారు.పోలీసుల దెబ్బలు తాళలేక, తట్టుకోలేక ఏడుకొండలు అనే వ్యక్తి సోమవారం ఉదయం పోలీస్ స్టేషన్‌కు రాలేకపోయాడు. మంగళవారం ఏడుకొండలు ఊర్లో ఉన్నాడని తెలిసి, 'మాధవ్' అనే కానిస్టేబుల్‌కు సంబంధించిన ప్రైవేట్ కారులో పోలీసులు వెళ్లారు. చెరువు దగ్గర కాలువలో మునుగుతున్న ఏడుకొండలను పోలీసులు పట్టుకుని ఈడ్చుకుంటూ వెళ్లడం వల్ల ప్యాంట్ అంతా బురద అయిపోయింది. అలా ఈడ్చి, కొట్టి కారులో వేసుకున్నారు. తీవ్రంగా కొట్టి కారులో ఎక్కించుకునేటప్పటికే ఏడుకొండలు స్పృహ తప్పిపోయాడు. దారిలో కూడా కొడుతూ నేరుగా కారులో మనుబోలు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. మనుబోలు స్టేషన్‌లో అతను దిగలేకపోతుంటే మొహంపై నీళ్లు చల్లారు, దాంతో కళ్లు తెరిచాడు. ఆ తర్వాత మళ్లీ స్పృహ తప్పడంతో హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని బయటకు తీసుకొచ్చారు.

స్పృహ తప్పిన వ్యక్తిని హాస్పిటల్‌కు తీసుకురావడానికి అరగంట సమయం పడుతుంది. కానీ, మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం 6 గంటల వరకు హాస్పిటల్‌కు తీసుకురాకుండా బయట తిప్పారు. ఈ లోపు పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారా లేక తెలుగుదేశం నాయకులతో మాట్లాడారా అనేది తెలియాలి. సాయంత్రం 6 గంటల గూడూరు ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకురాగా, "మీరు తీసుకొచ్చేటప్పటికే ఇతను చనిపోయాడు" అని అక్కడి డాక్టర్లు నిర్ధారించారు. ఏడుకొండలు బ్రతికుండగా పరిగెడుతుంటే పట్టుకున్నామని పోలీసులు చెబుతున్నారు. కానీ అతన్ని ఈడ్చి ఈడ్చి కొట్టిన ఆనవాళ్లు స్పష్టంగా ఉన్నాయి. నేను, ఎమ్మెల్సీ మురళి గారు కలిసి వెళ్లి శవాన్ని చూశాం, మెడ మీద, వీపు మీద తీవ్రమైన గాయాలు ఉన్నాయి.

అధికారులు రకరకాలుగా మాట్లాడుతున్నందున, బాధితుడి కుటుంబ సభ్యులతో కలిసి డీఎస్పీ గారికి వినతిపత్రం ఇచ్చాం. మొత్తం వ్యవహారాన్ని వీడియో గ్రాఫింగ్ చేయించాలని, నిపుణుల పర్యవేక్షణలో పోస్టుమార్టం నిర్వహించాలని కోరాం చనిపోయిన వ్యక్తికి సంబంధించిన పోస్టుమార్టం నివేదికను మార్చడం లేదా మాయం చేయడం పెద్ద కష్టమేమీ కాదు

ఏడుకొండలు అనే వ్యక్తి గడ్డిమందు తాగాడని, అతని నోటి నుంచి నురగ కూడా వచ్చిందని కథలు అల్లారు )నేను, చనిపోయిన వ్యక్తి నోటి నుంచి నురగ వచ్చిందా అని వైద్యులను అడిగా..నురగ వచ్చినట్లు ఎక్కడా ఎలాంటి ఆధారాలు లేవని వారు స్పష్టం చేశారు

ఏడుకొండలు హత్యకు సంబంధించి పూర్తి ఆధారాలతో మాట్లాడుతున్నాం, వీటికి సంబంధించిన ఆధారాలు అన్ని మీడియా ముఖంగా బయటపెడతాం. సాయికృష్ణను లాకప్ డెత్‌లో హత్య చేసి, కనీసం శవాన్ని కూడా మాయం చేసి చివరకు బూడిదగా మిగిల్చారు,"కనీసం ఆ బూడిదనైనా ఇవ్వండి" అని కన్నతల్లి వేడుకునే దుస్థితికి తీసుకువచ్చారు. క్రాంతికుమార్ అనే వ్యక్తిని పోలీసులు చంపేస్తారనే భయంతోనే అతను ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడింది

క్రాంతి కుమార్ కుటుంబానికి జరిగిన అన్యాయానికి ఎవరు బాధ్యత వహిస్తారు ?టీడీపీ నాయకులు ఫోన్ చేసి మాట్లాడిన ఆడియో రికార్డులు మావద్ద ఉన్నాయి, వాటిని మీడియా ముందు వినిపిస్తాం. జరిగింది ఏదో జరిగిపోయింది, మేము ఎమ్మెల్యేతో మాట్లాడుతాం, ఆర్థిక లావాదేవీలు మాట్లాడి పూర్తి చేసి,మీ కుటుంబాన్ని ఆదుకుంటాం, పిల్లలకు పెళ్ళిళ్ళు చేయాలి కదా" అంటూ మాట్లాడిన ఆడియోలు మా వద్ద ఉన్నాయి. చనిపోయిన వ్యక్తి ఎలాగో చనిపోయాడు,తప్పు ఎవరిదో తెలియకుండానే ఆర్థిక సహాయం చేస్తామంటూ మాట్లాడి తప్పును కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో దళితుల ప్రాణాలకు కనీస విలువ లేదా?దళితుడు చనిపోతే ఏదో ఒక విధంగా ఇచ్చి నచ్చజెబుతామని టీడీపీ నాయకులు మాట్లాడుతున్నారు.సాయికృష్ణ అనే వ్యక్తిని హత్య చేసి, కనీసం బూడిద కూడా లేకుండా మాయం చేశారు.బెదిరింపులకు గురై క్రాంతి కుమార్ అనే మరో దళితుడు ప్రాణాలు కోల్పోయాడు. ఏడుకొండలు కుటుంబ సభ్యులు, వెంటనే స్పందించకపోతే ఈ శవాన్ని కూడా దహనం చేసి, మాయం చేసి, ఆధారాలు లేకుండా చేసేవారు.కుటుంబ సభ్యుల ధైర్యం, అక్కడ వారు నిలబడటం వల్లే ఈరోజు కనీసం శవమైనా దక్కింది. టీడీపీకి బలమైన నాయకత్వం ఉన్న చోట వైఎస్సార్సీపీ నాయకులను, కార్యకర్తలను నేరుగా హత్య చేస్తున్నారు.

టీడీపీ నాయకులు నేరుగా చంపలేకపోతే, పోలీసులను వాడుకుని చంపించే దుర్మార్గపు పరిస్థితి ఆంధ్రరాష్ట్రంలో నెలకొంది.

వైఎస్సార్సీపీ వారిపై టీడీపీ నేతలే స్వయంగా దాడులు చేస్తున్నారు,పోలీసుల చేత దాడులు చేయిస్తున్నారు. పోలీసుల వేధింపుల వల్ల చనిపోయిన ఆ బిడ్డ కుటుంబం పడుతున్న మానసిక క్షోభ చంద్రబాబు నాయుడికి తెలుసా? ఇదే పరిస్థితి మన కుటుంబాలకు జరిగితే తట్టుకుని నిలబడగలమా?

దళితులంటే మీకు అంత చులకనా? వారి ప్రాణాలంటే లెక్కలేదా?

మేము ఇక్కడికి వచ్చాం కాబట్టే ఈ దారుణం వెలుగులోకి వచ్చింది, లేదంటే దీనిని కూడా సాయికృష్ణ కేసులాగే మాయం చేసేవారు.

పోలీస్ స్టేషన్లలో విపరీతమైన అరాచకాలు తున్నాయి . ఎస్సై హనీఫ్ ఒక రైతును పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి, తీవ్రంగా కొట్టి వీడియో తీసి తెలుగుదేశం నాయకులకు చూపించాడు

గతంలో రైతుతో కలిసి పొదలకూరు పోలీస్ స్టేషన్ ఎదుట మేము ధర్నా చేశాం,అప్పుడు డీఎస్పీ గారు వచ్చి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

డీఎస్పీ గారి మాటను నమ్మి మేము వెనుదిరిగాం ఒకవేళ ఆ రోజే ఎస్సై హనీఫ్ మీద చర్యలు తీసుకుని ఉంటే.. ఈరోజు ఏడుకొండలు అనే వ్యక్తి చనిపోయేవాడు కాదు. ఆ రోజు పోలీసులు చర్యలు తీసుకోకపోవడం వల్లే.. "నేను ఏమి చేసినా నన్ను తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి ప్రభుత్వం కాపాడుతుంది" అనే ధీమాతోనే ఎస్ ఐ ఇంతటి దారుణానికి ఒడిగట్టాడు ఏడుకొండలు అనే వ్యక్తిని చంపేసినా కూడా కూటమి ప్రభుత్వం నిందితులకు అండగా గెలుస్తుంది. రైతు మీద దాడి జరిగినప్పుడు, అమానుషంగా కొట్టినప్పుడు.. ఆ రైతు వెంకటేశ్వర స్వామి పటం మీద ప్రమాణం చేసినప్పుడే ఆ ఎస్సైని సస్పెండ్ చేసి ఉంటే ఈరోజు ఆ కుటుంబానికి ఇంతటి పెద్ద కష్టం వచ్చేది కాదు. ఏడుకొండలు కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి, కుటుంబ సభ్య అనాథలుగా మారి రోడ్డున పడే పరిస్థితి వచ్చేది కాదు

# పంటల బీమా నమోదు ప్రక్రియ సులభతరం - రైతుల స్వీయ ధృవీకరణకే ప్రాధాన్యం

## వ్యవసాయ అధికారి కె. షణ్ముగం వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని వ్యవసాయ శాఖ వారు రైతులకు మరింత సౌకర్యవంతంగా పంటల బీమా పథకాల ప్రయోజనాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మండల వ్యవసాయ అధికారి కె. షణ్ముగం తెలిపారు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన మరియు పునర్వ్యవస్థీకృత వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాల అమలులో భాగంగా 2026-27 సంవత్సరానికి సంబంధించిన మార్గదర్శకాలను వ్యవసాయ శాఖ విడుదల చేసినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ కార్యాలయం జూలై 7, 2026న విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం ఖరీఫ్-2026, రబీ 2026-27 సీజన్లకు గతంలో అమలులో ఉన్న పంటల బీమా నోటిఫికేషన్లను యథాతథంగా పొడిగించినట్లు తెలిపారు. ఇప్పటివరకు వ్యవసాయేతర రుణ రైతులు పంటల బీమాలో నమోదు కావడానికి రైతు సేవా కేంద్రాల ద్వారా డిజిటల్ విస్తీర్ణ ధృవీకరణ పత్రం పొందాల్సి వచ్చేదని, దీంతో కొంత ఇబ్బంది ఏర్పడేదని పేర్కొన్నారు. రైతుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నమోదు విధానాన్ని సరళీకరించినట్లు చెప్పారు. ఇకపై అర్హులైన నాన్-లోనీ రైతులు తమ పంట, సాగు విస్తీర్ణ వివరాలను స్వయంగా ప్రకటిస్తూ "రైతు స్వీయ ధృవీకరణ పత్రం" సమర్పిస్తే సరిపోతుందని, ఈ పత్రాన్నే పంటల బీమా నమోదు కోసం అధికారికంగా అంగీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ కొత్త విధానం వల్ల రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గడంతో పాటు నమోదు ప్రక్రియ మరింత వేగవంతంగా, పారదర్శకంగా సాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఖరీఫ్-2026 సీజన్‌కు సంబంధించిన పంటల బీమా గడువులోపు రైతులందరూ నమోదు చేసుకుని పథకం ప్రయోజనాలను పొందాలని వ్యవసాయ అధికారి కె. షణ్ముగం విజ్ఞప్తి చేశారు.

# ఐతేపల్లిలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

**స్వయంగా బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే నాని..**

**ఫైనల్ విజేత జట్టుకు రూ. లక్ష ప్రైజ్ మనీ ప్రకటించిన మాజీ జెడ్పీటీసీ నరితా రమణామూర్తి..**

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:



చంద్రగిరి మండలం ఐతేపల్లి లో క్రికెట్ టోర్నమెంటును బుధవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా ప్రారంభించారు. 15 రోజులు పాటు సాగనున్న క్రికెట్ టోర్నమెంట్




గ్రౌండ్ లో స్వయంగా బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపిన ఎమ్మెల్యే పులివర్తి నాని. క్రికెట్ టోర్నమెంటులో ఫైనల్ విజేత జట్టుకు లక్ష రూపాయలు బహుమతి ప్రకటించిన మాజీ జెడ్పిటిసి సరితా రమణమూర్తి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని గ్రౌండ్‌లో లైటింగ్ సౌకర్యం కల్పించాలని స్థానిక యువత కోరారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రెండు నెలల్లో గ్రౌండ్‌లో లైట్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. యువత గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడలపై దృష్టి పెట్టాలని కోరారు. గంజాయి అలవాటుతో ఆరోగ్యం పాడవడమే కాకుండా కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని హెచ్చరించారు.

# పుల్లయ్య పల్లి- పాండురంగ వారి పల్లి లో పొలం పిలుస్తుంది కార్యక్రమం..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి మండల పరిధిలో బుధవారం ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కుచెందిన జిల్లా ఏరువాక కేంద్రం, చిత్తూరు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఑ కో-ఆర్డినేటర్, డా. ఎ. రామకృ ష్ణా రావ్, చంద్రగిరిమండల వ్యవసాయ అధికారి సి. విజయ భాస్కర్ , మరియు రైతు సాధికారిక సంస్థ, మండల రైతు శిక్షణ అధికారి శంకర్, హేమలత సంయుక్తంగా కలిసి ' చంద్రగిరి మండలంలోని ' పుల్లయ్య గారి పల్లి మరియు పాండురంగ వారి పల్లి, గ్రామాలలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా డా. ఎ.రామకృష్ణా రావుమాట్లాడుతూ:"ఎల్ నినో " ప్రభావం వల్ల వ్యవసాయ పంటలను ఎలా సంరక్షించుకోవాలి, వర్షాభావ పరిస్థితులలో పంటలను ఎలా పరిరక్షణ చేసుకోవాలో రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. రైతులు రసాయనిక ఎరువులు రసాయనిక పురుగుమందులు పంటల మీద విశేషణ రైతన్న పిచికారి చేస్తున్నారని అందువల్ల సారవంతంగా ఉన్న భూములన్ని కూడా నిస్సారమైపోతున్నాయని రైతులకు తెలియజేశారు. రసాయనకి ఎరువులకు ప్రత్యామ్నాయంగా 'జీవన ఎరువులు', పచ్చి రొట్ట పంటలు, (జనము, జీలుగా, పిల్లి పెసర) పి.ఎం. డి.ఎస్. పచ్చి రొట్టె పంటలు సాగు చేసుకుని భూములను సారవంతం చేసుకోవాలని రైతులకు తెలిపారు. రసాయనిక పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా 'జీవ సంబంధమైన మందులు' మరియు వృక్ష సంబంధమైన మందులు పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.పంటల మీద ఆశించే పురుగులను నివారణ చేసుకోవడానికి పురుగు మందులు పిచికారి చేయకుండా, ఎకరానికి 25 పసుపు రంగు జిగురు అట్టలు, 25 నీలిరంగు జిగురు అట్టలు మరియు 10 లింగాకర్షణ బుట్టలు విత్తన 15 నుంచి 20 రోజుల తర్వాత పెట్టుకోవాలని రైతులకు సూచించారు. చంద్రగిరి మండల వ్యవసాయ అధికారి సి. విజయభాస్కర్ మాట్లాడుతూ: వ్యవసాయ శాఖలో అమలుపరుస్తున్న పథకాలు మరియు రైతులు 'ఈ పంటను' తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాలకు ఎ.ఇ.ఓ లు భరత్ గణేష్, ప్రజ్ఞ, షారోన్, షర్మిల మరియు రైతులు పాల్గొన్నారు.




# హీరో మోటోకార్ప్ సి ఎస్ ఆర్ ద్వారా తిరుపతి జిల్లా పోలీసు శాఖకు 66 విడ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అందజేత

**• జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లకు వాహనాల కేటాయింపు. • శక్తి టీమ్ ద్వారా మహిళల భద్రత, అత్యవసర స్పందన, అవగాహన కార్యక్రమాలకు వినియోగం. • పాఠశాలలు, కళాశాలల్లో మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు. • పర్యావరణ హిత పోలీసింగ్‌కు మరో ముందడుగు. • జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్., మరియు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు చేతుల మీదుగా మహిళా పోలీసు సిబ్బందికి వాహనాల పంపిణీ.**

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

రాష్ట్రంలో మహిళల భద్రతను మరింత బలోపేతం చేయడం, పోలీసుల అత్యవసర స్పందన సామర్థ్యాన్ని పెంపొందించడం, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, పర్యావరణ హిత రవాణాను ప్రోత్సహించడం అనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టికి అనుగుణంగా, హీరో మోటోకార్ప్ లిమిటెడ్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కార్యక్రమంలో భాగంగా 66 విడ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను తిరుపతి జిల్లా పోలీసు శాఖకు అందజేసారు. ఈ వాహనాలను ఈ నెల 01-07-2026న శ్రీ సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు స్వీకరించారు. అనంతరం నేడు తిరుపతి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్., మరియు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., హీరో మోటోకార్ప్ ప్రతినిధులతో కలిసి ఈ వాహనాలను మహిళా పోలీసు సిబ్బందికి అందజేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత వేగవంతమైన, సమర్థవంతమైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్., ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., అధ్యక్షత వహించారు. కార్యక్రమం ప్రారంభంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతీకాత్మకంగా మహిళా పోలీసు సిబ్బందికి హెల్మెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, వైట్ టీ-షర్టును అందజేశారు. ఈ సందర్భంగా హీరో మోటోకార్ప్ ప్రతినిధులను తిరుపతి జిల్లా పోలీసు








శాఖ ఘనంగా సత్కరించగా, హీరో మోటోకార్ప్ సంస్థ కూడా జిల్లా పోలీసు అధికారులను సన్మానించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్., మాట్లాడుతూ.. హీరో మోటోకార్ప్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా పోలీసు శాఖకు 66 విడ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను అందించడం అభినందనీయమని తెలిపారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ప్రతిపాదనను సానుకూలంగా స్వీకరించి మహిళా పోలీసు సిబ్బంది అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ వాహనాలను అందించిన హీరో మోటోకార్ప్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాహనాలను అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా వినియోగించి మహిళల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు వేగవంతమైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ద్వారా ఆధునిక, సాంకేతికత ఆధారిత పోలీసింగ్‌కు మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మాట్లాడుతూ...హీరో మోటోకార్ప్ సంస్థ సి ఎస్ ఆర్ కార్యక్రమం ద్వారా తిరుపతి జిల్లా పోలీసు శాఖకు 66 విడ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను అందించినందుకు సంస్థ యాజమాన్యానికి జిల్లా పోలీసు శాఖ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాహనాలను జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లకు కేటాయించడం జరుగుతుందని, ముఖ్యంగా శక్తి టీమ్ వినియోగానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళల భద్రతకు సంబంధించిన సేవలను మరింత సమర్థవంతంగా అందించడంతో పాటు మహిళా పోలీసు సిబ్బంది పాఠశాలలు, కళాశాలల్లో మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, శక్తి యాప్, డయల్-112 సేవలు, మహిళల చట్టపరమైన హక్కులు, బాలికల రక్షణ తదితర అంశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా ఆపదలో ఉన్న మహిళలకు సకాలంలో చేరుకుని తక్షణ సహాయం అందించడం, అత్యవసర ఫిర్యాదులపై వేగంగా స్పందించడం, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడం, మహిళా భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం వంటి కార్యక్రమాల్లో ఈ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వల్ల ఇంధన వ్యయం, నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని తెలిపారు. ఈ వాహనాల ద్వారా మహిళా పోలీసు సిబ్బంది ప్రజలకు మరింత చేరువై, మహిళల భద్రత కోసం వేగవంతమైన సేవలు అందించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. తిరుపతి జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తిని వెంటనే సానుకూలంగా స్వీకరించి కార్యక్రమం ద్వారా ఈ వాహనాలను అందించిన హీరో మోటోకార్ప్ సంస్థ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్., కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ప్రభుత్వ శాఖలు, పరిశ్రమల భాగస్వామ్యంతో ప్రజా సంక్షేమం, మహిళల భద్రత, కమ్యూనిటీ పోలీసింగ్‌కు సంబంధించిన మరిన్ని కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ వాహనాలలో 53 వాహనాలను జిల్లా వ్యాప్తంగా ఉన్న 53 పోలీస్ స్టేషన్లకు ఒక్కోటి చొప్పున, మిగిలిన 13 వాహనాలను మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత కల్పించే ఉద్దేశంతో మహిళా పోలీస్ స్టేషన్లు/మహిళా పోలీసు విభాగాలకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. చివరగా జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, మరియు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., సంయుక్తంగా 66 విడా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీసు సూపరింటెండెంట్లు శ్రీనివాసులు (పరిపాలన), రవి మనోహర్ ఆచారి (శాంతి భద్రతలు), ఎం. శ్రీలత (మహిళా విభాగం), హీరో మోటోకార్ప్ తరఫున ప్రభు ఎస్. మనోహర చక్రవర్తి లెఫ్టినెంట్ కమాండర్ కె. కిరణ్ (రిటైర్డ్) హీరో మోటార్స్ షో రూమ్ ప్రతినిధి పృథ్వి రెడ్డి పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా సేవా స్ఫూర్తి -- గోవర్ధనపురం మాదీనా మసీదుకు బెంచీల విరాళం

### చాగణం లలితమ్మ భాస్కర్‌రావు స్మారక ట్రస్ట్ సేవలు ఆదర్శనీయం : మసీదు నిర్వాహకులు

ప్రజాభూమి ప్రతినిధి, వరదయ్యపాలెం:
తిరుపతి జిల్లా వరదయ్యపాలెంలో సామాజిక సేవకు కులమత భేదాలు అడ్డుకావని మరోసారి చాటుతూ చాగణం లలితమ్మ భాస్కర్‌రావు స్మారక ట్రస్ట్, పెళ్లకూరు వారు గోవర్ధనపురంలోని మాదీనా మసీదుకు బెంచీలను విరాళంగా అందించారు వరదయ్య పాలెం మండలం గోవర్ధనపురం గ్రామంలోని మసీదుకు వచ్చే వృద్ధులు సేదతీరేందుకు కూర్చునేందుకు వీలుగా



ఈ బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా మసీదు ముత్తవల్లి ఎస్.ఏ. నయీమ్ ఎన్ టీవీ రిపోర్టర్, మాట్లాడుతూమసీదుకు అవసరమైన బెంచీల కోసం కోరిన వెంటనే స్పందించి వాటిని అందించిన ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో ప్రజల సౌకర్యార్థం కులమతాలకు అతీతంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చాగణం లలితమ్మ భాస్కర్‌రావు స్మారక ట్రస్ట్ సేవా దృక్పథం నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. ట్రస్ట్ ప్రధాన ధర్మకర్త చాగణం గౌరీశంకర్ మాట్లాడుతూ, మసీదుకు నిత్యం వచ్చే వృద్ధుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని బెంచీలను అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా మసీదుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మానవతా దృక్పథంతో, సామాజిక బాధ్యతతో మసీదుకు బెంచీలను విరాళంగా అందించిన ట్రస్ట్‌కు గోవర్ధనపురం మసీదు గురువు హుస్సేన్ అలీబాయ్, జాఫర్, సిద్దిక్, రఫీ, అల్లావుద్దీన్ తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## గూడూరు నియోజకవర్గ సమస్యలను ఎస్టిమేషన్ కమిటీ దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
అమరావతి అసెంబ్లీ లోని కమిటీ హాల్ నందు జరుగుతున్న ఎస్టిమేషన్ కమిటీ సమావేశం 2వ రోజులో భాగంగా పాల్గొని నియోజకవర్గం అభివృద్ధి కొరకు పలు సమస్యలను కమిటీ ద్వారా సంబంధిత శాఖ వాళ్ళకి తెలపలని కమిటీ లో తెలుపుతున్న.... డాక్టర్ పాశిం సునీల్



కుమార్ శాసన సభ్యులు మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమాట్లాడుతూ....నియోజకవర్గంలో వెటర్నరీ హాస్పిటల్స్ అన్ని సిద్ధిలావస్థలో ఉన్నాయని, వాటి స్థానే నూతన హాస్పిటల్స్ మంజూరు చేయాలని, అవి కూడా గ్రామాలలో దూరంగా కాకుండా, గ్రామాలలో మధ్యలో కడితే ప్రజలు వారి పశువులను చూయించడానికి సులువుగా ఉంటుందని తెలిపారు. హాస్పిటల్స్ లో ఉన్నటువంటి ఖాళీ భర్తీచేయాలనీ అన్నారు.గతంలో మినీ గోకులాలు నిర్మించుకున్న వారికి ఇప్పటికి బిల్లు లు మంజూరు కాలేదని బిల్లులు మంజూరు చేయించేలా తెలపాలని అన్నారు.పూడిరాయి దొరవు నందు సముద్రం ముఖద్వారంకు గతంలో నిధులు మంజూరు చేసున్నారని అడిషనల్ గా నిధులు మంజూరు చేయించాలని అన్నారు.

## శ్రీ శక్తి పీఠంలో అత్యంత వైభవంగా వారాహి నవరాత్రి మహోత్సవాల ప్రారంభం

### మాతాజీ చేతుల మీదుగా 500 మందికి పైగా భక్తులకు వారాహి దీక్ష; వేలాది భక్తుల దర్శనం

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం
ప్రపంచంలోనే ఏకైక శ్రీ పాతాళ శ్వేత వారాహి మహాక్షేత్రమైన రామచంద్రపురం మండలం రాయలచెరువు శ్రీ శక్తి పీఠంలో బుధవారం వారాహి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వ్యవస్థాపకులు జగద్గురు శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి వారి ఆశీస్సులతో, పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతీ స్వామిని వారి పర్యవేక్షణలో జూలై 25 వరకు మహోత్సవాలు కొనసాగనున్నా



యి. ఉదయం 6:30కు దీపస్థాపన, గణపతి పూజ, కలశ పూజ, మహాసంకల్పం, మాతృకా పూజ, వారాహి మహాయంత్ర పూజలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 10:30కు, స్వామిజీ సమక్షంలో పూజ్యశ్రీ రమ్యానంద భారతీ స్వామిని వారి దివ్య కరకమలాల మీదుగా 500 మందికి పైగా భక్తులు వారాహి దీక్షను స్వీకరించారు. రోజంతా పంచామృతాభిషేకం, వారాహి అర్చన, ప్రత్యేక వారాహి మంత్ర హోమాలు, మహా హారతి కొనసాగగా, వేలాది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. సాయంత్రం కళా నివేదన, నవరాత్రి పూజ, దర్బార్ సేవ, ఏకాంత సేవ జరిగాయి. పీఠం సేవాభావానికి నిదర్శనంగా దాదాపు 2,000 మందికి అన్నదానం వితరణ చేశారు., సిమ్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

## సోమశిల ముంపు బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### - జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,
సోమశిల ముంపు బాధితులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం తిరుపతి కలెక్టరేట్ నందు కోడూరు నియోజక వర్గం లోని చిట్వేల్



మండలం మల్లెమడుగు గ్రామానికి సంబంధించిన సోమశిల ముంపు బాధితుల సమస్యల పై జిల్లా కలెక్టర్ ఇరిగేషన్, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మల్లెమడుగు గ్రామం మరియు మాలేమార్పూరం గ్రామాన్ని సందర్శించి నిర్వాసితుల వివరాలు, వారికి అవసరమైన మేరకు అందుబాటులో వున్న ప్రభుత్వ భూమి వంటి వివరాలను రెండు వారాల లోపు సమర్పించాలని తిరుపతి ఆర్డిఓ ను ఆదేశించారు. ముంపు గ్రామానికి చెందిన గ్రామస్తుల సమస్యలను సావదానంగా విని రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధితులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, అన్నమయ్య జిల్లా ఫారెస్ట్ అధికారి జగన్నాథ్ సింగ్, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, సోమశిల మల్లెమడుగు నిర్వాసితులు, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే బంగారు భవిష్యత్తు - యువతకు అధికారుల, నేతల సంయుక్త పిలుపు

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు భారీ యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి
– బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రంలో మత్తు పదార్థాల నిర్మూలన లక్ష్యంగా యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారుసత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జి కూరపాటి శంకర్ రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన ర్యాలీ బుచ్చినాయుడు కండ్రిగ ప్రధాన వీధుల గుండా బస్టాండ్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, యువత, నాయకులు డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, డ్రగ్స్ యువత జీవితాలను చీకట్లోకి నెట్టివేస్తున్నాయని, ఒకసారి మత్తుకు బానిసైతే కుటుంబంతో పాటు సమాజం కూడా తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ విక్రయాలు, వినియోగంపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, మత్తు పదార్థాలు వారి విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే




అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఎంపీడీవో వెంకటరత్నమ్మ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వ్యసనం యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా కుంగదీస్తుందని అన్నారు. విద్యార్థులు చదువు, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల వైపు అడుగులు వేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి ప్రతి ఇంటికీ డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి, పనబాక లక్ష్మి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. యువత తమ జీవితాలను సార్థకం చేసుకునేందుకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జర్నలిస్టులు

### జర్నలిస్ట్ నాగరాజు కు జర్నలిస్ట్ ల ఆర్థిక సహాయం ... కంటి ఆపరేషన్ కు రూ. 15వేలు అందజేసిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
గత కొంతకాలం గా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న జర్నలిస్ట్ తలారి నాగరాజు కు కంటి ఆపరేషన్ నిమిత్తం గూడూరు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సేకరించిన 15 వేల రూపాయలను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల చేతులు మీదుగా అందజేశారు. ఇటీవల కిడ్నీ సంబంధిత అనారోగ్యం కు గురైన నాగరాజు కు గూడూరు మీడియా ప్రతినిధులు కొంత మొత్తాన్ని సేకరించి ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సహకారం తో కలిపి 40వేల రూపాయలు అందజేశారు.కంటి ఆపరేషన్ కు మరి కొంత



మొత్తం అవసరం కావడం తో గూడూరు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు 15వేల రూపాయలను తోటి జర్నలిస్ట్ దాతలతో కలిసి సేకరించారు. ఈ మొత్తాన్ని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రాఘవేంద్ర(రఘు), వెంకటేశ్వర్లు,అనీల్,సలీం తదితరులు గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ జమాలుల్లా, ఉడతా శరత్ యాదవ్, బాలకృష్ణ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ భవానీ జర్నలిస్ట్‌లు పాశం రవి,కోటి, సురేష్, ఇబ్రహీం,మస్తాన్,విజయ్, ఇమ్రాన్ ల చేతులు మీదుగా నాగరాజు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తోటి జర్నలిస్ట్ లకు ఆపద కలిగినపుడు సహకరించడం తమ వంతు బాధ్యత గా భావిస్తున్నామన్నారు. నాగరాజుకు ఆర్థిక సహాయం అందించిన గూడూరు జర్నలిస్ట్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణం లోని దాతలు కూడా నిరుపేద కుటుంబానికి చెందిన నాగరాజుకు స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఇటీవల అనారోగ్యం కు గురై విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్ట్ అల్తాఫ్‌ను గూడూరు జర్నలిస్ట్ లు పరామర్శించారు.

## తిరుపతి సమగ్రాభివృద్ధే లక్ష్యంగా తుడా ప్రణాళికలు

- "నేను మాటలు చెప్పేవాడిని కాదు..పనులు పూర్తిచేసి చూపించేవాడిని"
- మీడియాతో ఇష్టాగోష్టిలో తుడా చైర్మన్ డా ॥ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి
తిరుపతి నగరంతో పాటు, తిరుచానూరు పరిసర ప్రాంతాల అభివృద్ధికి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తోందని తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి డా॥డాలర్స్ దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న మాస్టర్ ప్లాన్ రోడ్లు, చెరువుల సుందరీకరణ, తిరుచానూరులో మౌలిక సదుపాయాల కల్పనపై పలు కీలక అంశాలను వెల్లడించారు. తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఒకటి, రెండు పనులు మినహా దాదాపు అన్ని పనులను పూర్తి చేసి చూపించానని, ప్రారంభించిన ప్రతి పనిని పూర్తి చేసే వరకు విశ్రమించేది లేదని ఆయన ఉద్ఘాటించారు. అభివృద్ధి పనుల వల్ల ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదన్నదే ముఖ్యమంత్రి గారి ఉద్దేశమని, అందరికీ సంతోషంగా ఇళ్లు ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని వివరించారు. ప్రజలకు, నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. తిరుమల తర్వాత అత్యంత రద్దీగా ఉండే తిరుచానూరు అమ్మవారి ఆలయానికి ప్రతిరోజూ 30 వేల నుంచి 35 వేల మంది భక్తులు వస్తారని తెలిపారు. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని తితిదే చైర్మన్ గారితో సమన్వయం చేసుకుంటూ మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామన్నారు. లి ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు హైవే నుంచి అమ్మవారి ఆలయానికి 60 అడుగుల రోడ్డును అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే, కోర్టు కాంప్లెక్స్ నుంచి కోట్రమంగళం వెళ్లే రోడ్డుకు అనుసంధానంగా 100 అడుగుల రోడ్డు ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కేవలం వారం రోజుల వ్యవధిలోనే రూ. 1.75 కోట్లతో 1.1 కి.మీ రోడ్డు పనులను పూర్తి చేసి సుప్రీంకోర్టు సీజే రాక సందర్భంగా అందుబాటులోకి తెచ్చామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తిరుపతి జనాభా 8-9 లక్షలకు చేరుకునే అవకాశం ఉందన్నారు. భవిష్యత్ తాగునీటి అవసరాలు, భూగర్భ జలాల పెంపు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , శ్రీ నారా లోకేష్ ఆలోచనల మేరకు "సిటీ ఆఫ్ లేక్స్" అమలు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస మంగాపురం చెరువు నుంచి పేరూరు, తుమ్మలగుంట, అవిలాల,దామినేడు చెరువులను కలుపుతూ కాలువలు ఏర్పాటు



చేస్తున్నట్లు తెలిపారు. వృథా నీరు స్వర్ణముఖి నదిలోకి పోకుండా ఈ చెరువులన్నీ నిండే లా కాలువలు అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. కపిలతీర్థం వద్ద వృథాగా పోతున్న నీటిని సమీపంలోని చెరువుకు మళ్లించడం ద్వారా సుమారు 60-70 వేల మందికి గ్రావిటీ ద్వారా త్రాగునీరు అందించే ప్రాజెక్టును చేపడుతున్నట్లు చెప్పారు. 157 ఎకరాల్లో విస్తరించి ఉన్న అవిలాల చెరువును ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. లిఅవిలాల చెరువు ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి ట్యాంకుబండ్ గా అభివృద్ధి చేయాలని సంకల్పించరారన్నారు. తిరుపతి తూర్పు ప్రాంతం వరద ముంపునకు గురికాకుండా ఉండేందుకు, పశ్చిమ ప్రాంతం నుంచి వచ్చే నీటిని అవిలాల చెరువుకు మళ్లించేలా రూ. 8 కోట్లతో 4.8 కి.మీ ఛానల్ ఏర్పాటుకు టెండర్లు పూర్తయ్యాయని వెల్లడించారు. చెరువు కట్ట చుట్టూ 40-45 అడుగుల వెడల్పుతో వాకింగ్/జాగింగ్ ట్రాక్‌లు, బ్రాండెడ్ షాప్స్, ఫుడ్ కోర్టులు, 30-35 గదులతో మినీ కన్వెన్షన్ సెంటర్, హోటల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఆర్టీఏ ఆఫీస్ రోడ్డు పనులకు మోక్షం కల్పించామని, పైప్‌లైన్ షిఫ్టింగ్ కోసం తుడా నుంచి రూ. 3.10 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. మిగిలిన రోడ్డు పనుల కోసం రూ. 15 కోట్లతో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. లి రెండు జాతీయ రహదారులను కలుపుతూ..కళ్యాణి డ్యామ్ నుంచి మామండూరు వరకు 6.9 కి.మీ మేర 100 అడుగుల రోడ్డు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పాత మరియు కొత్త ఎయిర్‌పోర్ట్ రోడ్లను కలుపుతూ 7.25 కి.మీ మేర రోడ్డు నిర్మాణం చేపట్టబోతున్నట్టు, పెండింగ్ రోడ్లన్నీ రాబోయే ఒక ఏడాది కాలంలో పూర్తి చేసి తీరుతామని తెలిపారులి రోడ్ల విస్తరణ తదితర అభివృద్ధి పనుల్లో ఇళ్లు కోల్పోయే నిర్వాసితులకు అన్యాయం జరగకుండా చూసుకుంటామన్నారు. వారికి తగిన నష్టపరిహారంతో పాటు ప్రత్యామ్నాయ ఇళ్లు అందించేలా జిల్లా కలెక్టర్ తో కలిసి పక్కా ప్రణాళికను అమలు చేస్తున్నామని తుడా చైర్మన్ తెలిపారు. ప్రజల ఆనందమే లక్ష్యంగా, తుడా అధికారులు, ప్రణాళికా విభాగం పారదర్శకంగా ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన స్పష్టం చేశారు.

## వెటరన్ జర్నలిస్టుల పెన్షన్ కై శాంతి యాత్ర..!

### 20 రాష్ట్రాల్లో మంజూరు, - అమలుకు నోచుకోని,తెలుగు రాష్ట్రాలు.. -ధైన్యస్థితిలో సీనియర్ జర్నలిస్ట్ కుటుంబాలు..

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి :( తిరుపతి)
దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల్లో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్లు మంజూరు చేస్తున్నా ఎంతో విజన్ గల తెలుగు రాష్ట్ర అధినేతలు వెటరన్స్ కు పెన్షన్ మంజూరు చేయడంలో సాచివేత ధోరణి ప్రదర్శిస్తున్నారని సీనియర్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జె ఎఫ్ ఐ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ టీ.జనార్ధన్ పేర్కొన్నారు. బుధవారం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో వెటర్న్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులైన మణికుమార్ జయంతి సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పుష్ప గుచ్ఛం అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. సమావేశానికి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి 1000 మంది వెటరన్స్ కు ?20,000 పెన్షన్ అందజేస్తే నెలకు రెండు కోట్లు మాత్రమే భారం పడుతుందని పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఏపీలో 62 లక్షలు మందికి 2700 కోట్లు సామాజిక భద్రత కింద వివిధ వర్గాలకు పెన్షన్లు అందజేస్తున్న విషయం గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అసోసియేషన్ జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో నారావారిపల్లెలో ముఖ్యమంత్రికి, ఇతర జిల్లాలలో, మంత్రులు, శాసనసభ్యులు, ఇతర అధికారుల దృష్టికి పెన్షన్ మంజూరు విషయమై నిరంతరం తీసుకొస్తున్నా ప్రభుత్వంలో కదలిక లేకపోయిందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిలో రాష్ట్ర వ్యాప్తంగా వెటర్నన్ జర్నలిస్టుల తో సెప్టెంబర్ లో సీఎం కార్యాలయానికి శాంతి యాత్ర చేయడం తోనే సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు. తిరుపతికి చెందిన సీనియర్ ఫోటో జర్నలిస్టు గోపాలకృష్ణ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని కనీస



వృద్ధాప్య పెన్షన్ కూడా నేటికీ అందజేయక పోవడంతో వారి కుటుంబం గడ్డు పరిస్థితిలో కొనసాగుతోందని పేర్కొన్నారు. సత్వరం ఆయన సతీమణికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు యం.నరేందర్ రెడ్డి, కె.చంద్రశేఖర్ లు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో లాగా కృషి చేయాలని సీనియర్ జర్నలిస్ట్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జి శ్రీధర్ పేర్కొన్నారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు, రవికుమార్, కోశాధికారి వరదరాజులు మాట్లాడుతూ జర్నలిస్టులకు హెల్త్ స్కీమ్ ని రెండు లక్షల నుండి పది లక్షలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు ఏ. గిరిధర్, జి.సుకుమార్ పాల్గొని అసోసియేషన్ కు తమ సంఘీభావం తెలిపారు.

గోపాలకృష్ణకు 5 000 సహాయం
సీనియర్ ఫోటో జర్నలిస్ట్ గోపాలకృష్ణ దైన్యస్థితిని గుర్తించిన వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీ 5000 ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో బుధవారం ఉదయం అసోసియేషన్ నేతలు టి.జనార్ధన్, యం.నరేందర్ రెడ్డి ఎన్.వరదరాజులు ఆధ్వర్యాన వారి స్వగృహంలో దంపతులు గోపాలకృష్ణ, సులోచనమ్మ లకు అందజేశారు.

## 'తల్లికి వందనం'లబ్ధి పొందండి -ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
'తల్లికి వందనం' ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా అర్హులైన ప్రతి విద్యార్థి కుటుంబానికి లబ్ధి చేకూర్చడమే శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా అన్నారు. బుధవారం పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు పథకంపై ప్రజలకు విస్తృతంగా



అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి విద్యార్థి కుటుంబం ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పరిధిలోని గ్రామ,వార్డు సచివాలయాలను సందర్శించి, తల్లికి వందనం పథకానికి సంబంధించిన వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ముఖ్యంగా బ్యాంకు ఖాతా ఆధార్‌తో అనుసంధానమైందా, ఎన్‌పీసీఐ మ్యాపింగ్ పూర్తయిందా అనే అంశాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని తెలిపారు. వివరాల్లో ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సచివాలయ సిబ్బంది సహకారంతో సరిచేయించుకోవాలని, తద్వారా ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అర్హులైన ఒక్క కుటుంబం కూడా ఈ పథకానికి దూరం కాకుండా అందరూ తమ వివరాలను వెంటనే పరిశీలించుకుని ప్రభుత్వ లబ్ధిని పొందాలని రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా విజ్ఞప్తి చేశారు.

# ఆరోగ్య చైతన్యమే లక్ష్యం -కేజీబీవీలో డెంగ్యూ, కంటి ఆరోగ్యంపై అవగాహన

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం ద్వారా సమాజంలో ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చే అవకాశం ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కాలనీలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో డెంగ్యూ నివారణ మాసోత్సవాలు, జాతీయ అంధత్వ నివారణ, దృష్టిలోప నివారణ కార్యక్రమాల సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి విద్యార్థి పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని సూచించారు. పాఠశాలలు, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఆరోగ్యంపై అవగాహన కలిగిన విద్యార్థులు సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి శివన్న మాట్లాడుతూ, డెంగ్యూ నివారణకు దోమల ఉత్పత్తి కేంద్రాలను పూర్తిగా నిర్మూలించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, నీటి పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్ల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని తెలిపారు. ఆప్తాల్మిక్ అధికారి సుబ్బారావు ఆధ్వర్యంలో విద్యార్థినులకు



కంటి పరీక్షలు నిర్వహించారు. చిన్న వయస్సులోనే దృష్టిలోపాలను గుర్తిస్తే సకాలంలో చికిత్స అందించి భవిష్యత్తులో కంటి సమస్యలను నివారించవచ్చని వివరించారు. మొబైల్ ఫోన్లు, టెలివిజన్‌ను అధికంగా వినియోగించకుండా కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సీఓ శేఖర్ మాట్లాడుతూ, ఆరోగ్య శాఖ, విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆరోగ్యంపై బాధ్యతను పెంచుతాయన్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థినులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సాయి ప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు పుష్పలత, సుశీల, ఆశా వర్కర్ గాయత్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తాం

## రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎం. ఏ షరీఫ్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసిందని అలాగే గతంలోఎన్నడులేని విధంగా విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారులు ఎంఏ షరీఫ్ తెలిపారు. జిల్లా పర్యటన భాగంగా గార్లదిన్నె మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. అలాగే పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగి భోజనం వసతి ఏర్పాట్లు విద్యార్థుల విశ్రాంతి గదుల నిర్వహణ పరిస్థితులు, విద్యాబోధనల గురించి అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి, విద్యాభ్యాసం ఎలా ఉందో తెలపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు నూతనంగావిశ్రాంతి భవన





గదులనుఏర్పాటు చేయాలనిప్రస్తుతంవిద్యాభ్యాసం చక్కగా కొనసాగుతుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని, ముఖ్యంగా స్వయం ఉపాధి అవకాశాల కల్పన, మసీదులో ఇమాములు, మౌజన్లకు గౌరవవేతనాలు వంటి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను కేటాయించడం జరిగిందన్నారు. అలాగే విద్యకు పెద్దపీట వేసిందని విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఇప్పటినుండే ఇష్టపడి కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం, విద్యాభివృద్ధి కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నదని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం, ఉచిత విద్య అవకాశాలు, పేద విద్యార్థులకు తగినంతగా ప్రోత్సాహకాలు అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాఠశాలలో ఇంకామెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని దీనికై తన వంతుగా నిధులు మంజూరు కొరకు కృషి చేస్తామన్నారు. నాణ్యమైన విద్య భోజనం, ఇతర వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ బడులు జరిపించాలని విద్యాభివృద్ధికి విలువైన పథకాలు అందించడం జరుగుతున్న తరుణంలో అర్హులందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో నూతన ఒరవడికి శ్రీకారంచుట్టిందని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుత మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే భోజనశాల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాల సంస్థ అధ్యక్షులు గౌస్ మోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అనంత స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ - 2026

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంత స్పోర్ట్స్ ఛాంపి యన్ షిప్ - 2026 విడపనకల్ మండల స్థాయి క్రీడా పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్తూరు నందు బుధవారం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున విచ్చేశారు.





ఈ పోటీలలో మండలం నుండి మొత్తం 11 పాఠశాలలు 250 బాల బాలికలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వమంగళ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి శ్రీనివాసులు, మండల కోఆర్డినేటర్ ప్రసాద్, రమేష్, వరలక్ష్మి, లక్ష్మీ ప్రసన్న, రుద్రమ్మ, లక్ష్మీదేవి, రామకృష్ణ, జనార్ధన, శివ, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఫలితాల వివరాలు కబడ్డీ బాయ్స్ జడ్.పి.హెచ్.ఎస్ పాల్తూరు విన్నర్స్, జెడ్ పి హెచ్ ఎస్ విడపనకల్ రన్నర్స్, కబడ్డీ గర్ల్స్ జడ్.పి.హెచ్.ఎస్ పాల్తూరు విన్నెర్స్, జెడ్పిహెచ్ఎస్ గడేకల్ రన్నర్స్, వాలీబాల్ బాయ్స్ ఏపీ ఎంఎస్ విడపనకల్ విన్నర్స్, జడ్పీహెచ్ఎస్ పాల్తూరు రన్నర్స్, వాలీబాల్ గర్ల్స్ కేజీబీవీ మాలాపురం విన్నర్స్, ఏపీ ఎంఎస్ విడపనకల్ రన్నర్స్, ఖో ఖో బాలికలు జడ్.పి.హెచ్.ఎస్ వి కొత్తకోట విన్నర్స్ కాగా, జడ్.పి.హెచ్.ఎస్ విడపనకల్ రన్నర్స్ గా నిలిచారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మహాధర్న

## కోగిలి.మునిచందు ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి

ప్రజా భూమి ప్రతినిధి
శ్రీ కాళహస్తి

విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, జీవో నెం.77ను రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం వారి సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్య ప్రమాదంలో పడుతోందన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో తాగునీరు, పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనం, సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమి వంటి అనేక సమస్యలు కొనసాగుతున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల హక్కులకు భంగం కలిగించే జీవో నెం.77ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి. మునిచందు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, హాస్టళ్ల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు, వివిధ కళాశాలల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గ్రామీణ రోడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

## - టీడీపీ మండల కన్వీనర్ రామముని రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ రామముని రెడ్డి తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామముని రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని గ్రామీణ రహదారుల పరిస్థితిపై సమగ్ర నివేదిక రూపొందించి పార్టీ కేంద్ర కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన చోట సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అలాగే రహదారులకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. జీఎన్ఎస్ కాలువ నుంచి ముచ్చుకొన చెరువుకు నీటిని విడుదల చేసి పాపాగ్ని నదిలోకి కృష్ణా జలాలు ప్రవహించేలా నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. దీంతో భూగర్భ జలాలు పెరిగి సాగునీటి బోర్లకు నీటి లభ్యత మెరుగుపడటంతో పాటు తాగునీటి సమస్య కూడా తగ్గుతుందన్నారు. అలాగే నేడు గురువారం నందిపల్లెలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే జలహారతి కార్యక్రమాన్ని టీడీపీ కార్యకర్తలు, కూటమి నాయకులు, ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జి మహమ్మద్ ఇనాయతుల్లా, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లిఖార్జున, దక్కా రమేష్, గురివిరెడ్డి, ఫయాజ్, జబిబుల్లా, గిరి, ఆంజి, షరీఫ్, కరీముల్లా, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా టిడిపి బీసీ నాయకుడు బోడుగు వాసు యాదవ్ జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం



రామచంద్రాపురం మండల టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బీసీ నాయకుడు బొడుగు వాసు యాదవ్ జన్మదిన వేడుకలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. బొడుగు వాసు యాదవును శాలువలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ చౌదరి, బి వసంత నాయుడు, చేకూరు వెంకటప్రసాద్, మధుసూదన్ రెడ్డి, కే ధనంజయ రెడ్డి, గరుడాద్రి నాయుడు, అబ్బారు గిరీష్ కుమార్ నాయుడు, సోమశేఖర్ నాయుడు, బాలాజీ నాయుడు, జగదీష్ చౌదరి, కె ధనుంజయ నాయుడు, బాదురు కోటేశ్వర్ రెడ్డి, హరి ప్రసాద్, రవి, రామిరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మచెరువుకు మోక్షం - ఆక్రమణల తొలగింపు: సిపిఎం

ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి రూరల్



మండలంలోని అమ్మ చెరువుకు భూస్వామి చెర నుంచి విముక్తి లభించింది. పెద్ద ఎత్తున ఫిర్యాదులు, సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఎట్టకేలకు రెవెన్యూ యంత్రాంగంలో కదలిక వచ్చింది. ఇన్నాళ్లూ హెచ్చరికలతోనే సరిపెట్టిన అధికారులు బుధవారం ఒక అడుగు ముందుకేసి చెరువులో భూస్వామి నాటిన రాళ్ళను, పెన్సింగ్ ను తొలగించి హెచ్చరికబోర్డును ఏర్పాటు చేశారు. వివరాల్లోకి పోతే.. వెంకటగిరికి చెందిన రమేష్ అనే భూస్వామి సర్వే నెం.13లో ఉన్న కొంత చెరువు భూమిని తన పొలంలో కలుపుకుని ఏకంగా కంచె నాటి ఏళ్ల తరబడి అనుభవిస్తున్నారు. దీనిపై గ్రామస్తులతో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పీజీఆర్ఎస్ ద్వారా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇలా పలుమార్లు ఫిర్యాదులు అందిన అనంతరం ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు స్పందించారు. వీఆర్వో లోకేష్ గ్రామస్తుల సమక్షంలో పెన్సింగ్, రాళ్ళను తొలగించి హెచ్చరికబోర్డును ఏర్పాటు చేశారు. గ్రామంలో ఈ భూస్వామి ఆక్రమించిన ఇతర భూములను ఉమెత్తి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. రిసర్వే జరిగిన ఈ గ్రామంలో రైతుల భూములకు సంబంధించి అనేక సమస్యల్ని పరిష్కరించాలని కోరుతున్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీనివాసులు, గ్రామస్తులు పి సుబ్బారావు, ఓ .పెంచలయ్య, వి ఆదినారాయణ, స్వరూపరాణి, కె. మూగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్న ఒక్కసారి పులివెందులకు రా: లోకేష్‌కు విజయ్ కుమార్ రెడ్డి ఆహ్వానం

## లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన విజయ్ కుమార్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



కడప విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు టీడీపీ నాయకుడు అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ తనను పేరు పెట్టి పలకరించడం చాలా సంతోషాన్నిచ్చిందని విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. విజయ్, ఎలా ఉన్నావ్" అంటూ ఆప్యాయంగా పలకరించారన్నారు.. ఈ సందర్భంగా "అన్న ఒక్కసారి పులివెందులకు రా" అంటూ విజయ్ కుమార్ రెడ్డి ఆహ్వానించారు. దీనికి స్పందించిన మంత్రి లోకేష్ "కచ్చితంగా నూటికి నూరు శాతం త్వరలో పులివెందులకు వస్తా" అని నవ్వుతూ హామీ ఇచ్చారన్నారు. ఆ కొన్ని క్షణాలు తనకు ఎంతో సంతోషాన్నిచ్చాయని చెప్పారు.అంతకుముందు విజయ్ కుమార్ రెడ్డి మంత్రి లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

# ఆర్జీయూకేటీ అధ్యాపకుడికి అంతర్జాతీయ గుర్తింపు

## - మలేషియాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో బెస్ట్ ప్రజెంటేషన్ అవార్డు

ప్రజాభూమి, వేంపల్లె



ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో ఐటీ మెంటార్‌గా విధులు నిర్వహిస్తున్న డి. జ్ఞాన వెంకట్ కుమార్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఆయన కంప్యూటర్ సైన్స్ అండ్ కమ్యూనికేషన్ (సీఎస్‌సీ) విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. రవికుమార్



పర్యవేక్షణలో పీహెచ్‌డీ పరిశోధనలు చేస్తున్నారు. మలేషియాలోని కౌలాలంపూర్‌లో జూలై 6 నుంచి 8 వరకు నిర్వహించిన 39వ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఇండస్ట్రియల్, ఇంజినీరింగ్ అండ్ అదర్ అప్లికేషన్స్ ఆఫ్ అప్లైడ్ ఇంటెలిజెంట్ సిస్టమ్స్‌లో ఆయన పాల్గొన్నారు. క్వైరీ–గైడెడ్ కాంటెక్స్ట్–అవేర్ మల్టీమోడల్ అటెన్షన్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ట్రాఫిక్ సర్వైలెన్స్ వీడియో క్యాప్షనింగ్ అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించి, ప్రజెంటేషన్ ఇవ్వగా బెస్ట్ ప్రజెంటేషన్ అవార్డు లభించింది. ఆర్జీయూకేటీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన జ్ఞాన వెంకట్ కుమార్, ఎంటెక్ విద్యార్థిని కావ్య, పరిశోధన మార్గదర్శకుడు డాక్టర్ పి. రవికుమార్‌ను ఆర్జీయూకేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ మధుమూర్తి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్, ఆర్కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ్ ప్రకాష్ అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ అంతర్జాతీయ గుర్తింపు పొందే పరిశోధనలపై అధ్యాపకులు మరింత దృష్టి సారించాలని సూచించారు. ఈ విజయంపై అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

# అబాకస్‌లో ప్రతిభ చాటిన చరణ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పట్టణానికి చెందిన విద్యార్థి చరణ్ అబాకస్ లో ప్రతిభ కనబరుస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్వహించిన రీజనల్ ప్రాడజీ ప్రోఛాంపియన్ షిప్ పరీక్షకు రెండు రాష్ట్రాల నుండి 3200 అబాకస్ విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో హిందూపురం సామాజిక కార్యకర్త దేవాంగం శంకరప్ప మనవడు చరణ్ అసాధారణ ప్రతిభ ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచాడు. దీంతో చరణ్ కు నిర్వాహకులు ప్రశంసాపత్రంతో పాటు మెడల్ అందజేశారు. విద్యార్థి చరణ్ కు ప్రోత్సాహం అందిస్తున్న చరణ్ తల్లిదండ్రులు నవిత, రవికుమార్, అబాకస్ కేంద్ర నిర్వాహకులను అభినందించారు.

# పట్టపగలే వెలుగులు పంచుతున్న మున్సిపల్ వీధి దీపాలు




ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని స్థానిక రాజారెడ్డి పార్క్ వద్ద నుండి లయోలా పాలిటెక్నిక్ కళాశాల వద్ద గల శ్రీకృష్ణుని గుడి వరకు గల రహదారిపై వీధి దీపాలు పట్టపగలు కూడా నిరంతరాయంగా వెలుగుతున్నాయి.ఈ మార్గంలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పగటిపూట కూడా వీధి దీపాలు ఆఫ్ చేయకుండా వెలిగిస్తుండటంతో ప్రభుత్వ విద్యుత్ వృథా అవుతోంది. పొద్దున నుండి రాత్రి వరకు లైట్లు వెలుగుతూనే ఉండటంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ ఆదా చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని, అయినా ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని స్థానికులు అన్నారు. వెంటనే స్పందించి టైమర్ సిస్టమ్ ద్వారా దీపాలను నియంత్రించాలని కోరుతున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మేనమామ పుట్టినరోజు వేడుకలు మేనల్లుడు ఆధ్వర్యంలో

# ఘనంగా మాజీ జెడ్పీటీసి అబ్బురీదేవానందనాయుడు జన్మదిన వేడుకలు

ప్రజా భూమి
ప్రతినిధిరామచంద్రాపురం



ఆదర్శనీయుడు, ప్రజా నాయకుడు మా రాజకీయ స్ఫూర్తి దాయకుడు మాజీ జెడ్పిటిసి, సీనియర్ నాయకులు అబ్బూరిదేవానంద నాయుడుని మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి అన్నారు బుధవారం టిడిపి నాయకులతో కలిసి, మేనల్లుడు వసంత నాయుడు తమ మేనమామ దేవానందం నాయుడు జన్మదిన వేడుకలను తిరుపతి గ్రామీణ మండలంలోని అక్షయక్షేత్రంలో దివ్యాంగుల నడుము కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించాలి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమందిని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు రాజకీయాల్లో ఎంతో హుందాగా నడుచు కునేవారు ఎవరికి ఏ కష్టమొచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చే వారని, ప్రస్తుతం కూడా నగిరి నియోజకవర్గం, చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలకు అండగా నిలుస్తూ, అదేవిధంగా రమ్య డెవలపర్స్ ముందుకు సాగుతూ వ్యాపారం రంగంలో ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు ఆయన అడుగుజాడల్లో నడిచి ప్రజలకు మరింత సేవ చేయడానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లం గుంట ముని రామిరెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి, అబ్బారి గిరీష్,సింగ్ గరుడాద్రి నాయుడు, టిడిపి లీగల్ సెల్ ఓరుగంటి మునెయ్య,చేకూరి వెంకట ప్రసాద్, కిశోర్ రెడ్డి, చెరుకూరి రవిప్రసాద్, ధనంజయ నాయుడు, గోపి, సాయి తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభూమి

జనరల్

గురువారం, జులై 16, 2026

12


## ముద్రగడకు రాష్ట్ర కాపు సేన లీగల్ సెల్ ఘన నివాళులు



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కాపు రిజర్వేషన్ పోరాట సమితి యోధుడు పెద్దలు ముద్రగడ మరణం కాపు కుటుంబాలకు తీరని లోటు అని రాష్ట్ర కాపు సేన లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు లంకిశెట్టి బాలా జీ అన్నారు. బుధవారం మచిలీపట్నంలో బాలాజీ మాట్లాడుతూ శాసనసభ్యులుగా పార్లమెంట్ సభ్యుడిగా మంత్రిగా రాష్ట్రంలో అనేక ఉద్యమాలకు ముందుండి నడిపించిన ముద్రగడ త్యాగాలను కాపులు మర్చిపోలేరని బాలాజీ అన్నారు. కాపు కుటుంబాలలో తనకంటూ ఒక పేజీని ఏర్పాటు చేసుకున్న ముద్రగడ జీవిత చరమాంకంలో కొన్ని క్షుద్ర రాజకీయాల వలన కాపులకు దూరం కావడం బాధాకరమని బాలాజీ అన్నారు. ఏది ఏమైనా కాపులకు రిజర్వేషన్ ఉండాలి అని ఇచ్చిన ముద్రగడ నినాదం అందరికీ అన్ని రాజకీయ పార్టీలకు స్ఫూర్తిదాయకమని అన్ని రాజకీయ పార్టీలు కాపు రిజర్వేషన్ కోసం కృషి చేయాలని బాలాజీ అన్నారు. నీతి నిజాయితీతో తన రాజకీయ జీవితం నేటి తరానికి గుర్తుండే విధంగా ముద్రగడ కొనసాగించారని బాలాజీ అన్నారు.

## ఏఐఎస్ఎఫ్ మచిలీపట్నం ధర్నా చౌక్ వద్ద విద్యార్థులు నిరసన




**విద్యార్థుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి**

**విద్యాశాఖ మినిస్టర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి**

**ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయికుమార్ డిమాండ్**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్ర ప్రదేశ్ ఏఐఎస్ఎఫ్ కమిటీ పిలుపుమేరకు బుధవారం మచిలీపట్నంలోని ధర్నా చౌక్ వద్ద కృష్ణాజిల్లా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయికుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్. పెల్లించాలని పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ హాస్టల్స్ లో మెసేజ్ చార్జీలు పెంచాలని హాస్టల్స్ లో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తదితర డిమాండ్లతో ధర్నా నిర్వహించడం జరిగినది వీరికి మద్దతుగా ఏఐటీయూసీగా పాల్గొని మద్దతు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సిద్ధిక్. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్. మచిలీపట్నం నియోజకవర్గం ఏఐటియుసి కార్యదర్శి ఒంటి పులి లక్ష్మణరావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు ముద్రగడ పద్మనాభం మృతి పట్ల ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రగాఢ సంతాపం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

మంచి మనిషిగా, ముక్కుసూటి తత్వం కలిగిన నాయకుడిగా, మనసున్న మహారాజుగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన కీర్తిశేషులు ముద్రగడ పద్మనాభం అకాల మరణం ఎంతో బాధాకరమని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు.ఆయన మరణ వార్త తనను వ్యక్తిగతంగా ఎంతో కలచివేసిందని, సమాజం ఒక నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పట్ల ఆయనకు ఉన్న అంకితభావం, నిస్వార్థ సేవా దృక్పథం, నిరాడంబర జీవనశైలి, ముక్కుసూటితనం చిరస్మరణీయమని కొనియాడారు.ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, పరమేశ్వరుడు కీర్తిశేషులు ముద్రగడ పద్మనాభం ఆత్మకు సద్గతులు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ తీరని లోటును భరించే శక్తి, మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ముద్రగడ పద్మనాభం ప్రజలకు చేసిన సేవలు, సమాజం కోసం ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సి భాష, చిన్ను రాజశేఖర్, చపాటి నారాయణరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు వెన్నపూస భరత్ రెడ్డి, యువరాజు లు టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ అమర్నాథ్ యాదవ్ తో పాటు కూటమి నాయకులు కేక్ కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహిస్తూ పార్టీ బలోపేతానికి విశేష సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మార్కెట్



యార్డ్ సిబ్బంది, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ వేగవంతం చేయాలి: కలెక్టర్ డీకే బాలాజి

**రామవరప్పాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియ పరిశీలన**

ప్రజాభూమి బ్యూరో కృష్ణ జిల్లా

కృష్ణా జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి బుధవారం జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటైజేషన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావాలంటే ఓటర్లు తమ వివరాలను పూర్తిగా నమోదు చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను వేగంగా సేకరించాలని అధికారులను ఆదేశించారు.

ఫారాల సేకరణతో పాటు వాటి డిజిటైజేషన్ ప్రక్రియను కూడా ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ నిర్దేశించిన గడువులో లక్ష్యాలను సాధించాలని సూచించారు.ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు ఓటరు జాబితాలో ఖచ్చితంగా నమోదయ్యేలా అధికారులు, బీఎల్వోలు సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పరిశీలనలో



కలెక్టర్ తో పాటు గన్నవరం నియోజకవర్గ ఈఆర్వో సమగ్ర శిక్ష ఏపీసి ఆర్ కుముదిని సింగ్, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరిహరనాథ్, ఎస్ జి ఎస్ డబ్ల్యు సమన్వయ అధికారి రవికాంత్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవకు మరో పేరు "స్ఫూర్తి ఫౌండేషన్"

**ఏడాదిలోనే 119 సేవా కార్యక్రమాలు.. యువతకు ఆదర్శం!**

**అగ్నిప్రమాద బాధితులకు రూ. 20,000 ఆర్థిక సహాయం**

**ఘనంగా ప్రథమ వార్షికోత్సవ అభినందన సభ**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

"మానవ సేవే మాధవ సేవ" అనే నినాదాన్ని చేతల్లో చూపిస్తూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తోంది మచిలీపట్నానికి చెందిన "స్ఫూర్తి ఫౌండేషన్". కేవలం ఏడాది కాలంలోనే ఏకంగా 119 సేవా కార్యక్రమాలు నిర్వహించి, సేవా రంగంలో సరికొత్త రికార్డు సృష్టించిన ఈ సంస్థ ప్రథమ వార్షికోత్సవ అభినందన సభ బుధవారం మచిలీపట్నం భాస్కరపురంలోని 'ది ఎవిలిన్ ఫర్ గర్ల్స్ హాస్టల్' లో అత్యంత వైభవంగా జరిగింది. మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువత ఒకటై, సమాజ మార్పు కోసం ఈ ఫౌండేషన్ స్థాపించి ఇంతటి అద్భుత ప్రగతి సాధించడం పట్ల పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.ఆపదలో ఆదుకున్న 'స్ఫూర్తి'.. బాధితులకు తక్షణ సహాయంసభా వేదికపై మానవత్వం పరిమళించింది!ఇటీవల మచిలీపట్నం మల్కాపట్నంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయి రోడ్డున పడిన నాలుగు పేద కుటుంబాలకు స్ఫూర్తి ఫౌండేషన్ తక్షణ ఊరటనిచ్చింది. ఆ కుటుంబాల జీవనోపాధి కోసం రూ. 20,000 నగదు ఆర్థిక సహాయాన్ని వేదిక పై ప్రముఖుల చేతుల మీదుగా అందజేసి తమ ఉదారతను చాటు కుంది.ముఖ్య అతిథుల ప్రశంసల జల్లు:లంకిశెట్టి బాలా జీ (మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు):"మధ్యతరగతి యువత అంతా కలిసి ఒక సైన్యంగా ఏర్ప డి, ఏడాదిలోనే 119 సేవా కార్య క్రమాలు చేయడం అభినం దనీ యం. ప్రతి ఒక్కరూ తమ సంపా దనలో, జీవితంలో కొంత సమయాన్ని సమాజ సేవకు కేటాయించాలి."డాక్టర్ ప్రేమ్ (ప్రముఖ గుండె వైద్య నిపుణులు):"తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలను చదివించడం, వారిని ప్రోత్స హిం చడం నిజమైన మాధవ సేవ. స్ఫూర్తి ఫౌండేషన్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన సేవా కార్యక్రమాలు చేపట్టాలి."పి. శ్రీరామ్ (స్టార్ విద్యాసంస్థల డైరెక్టర్):"ప్రభుత్వ సహాయం కంటే స్వచ్ఛంద సంస్థల ద్వారానే బాధితులకు తక్షణ సాయం అందుతుంది. ఇలాంటి గొప్ప సంస్థ కార్యక్రమాల్లో భాగస్వామిని కావడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది."వేణు (మైత్రి ఫౌండేష న్ అధ్యక్షులు):"ఈ ఏడాది స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదుగురు వికలాంగులకు కృత్రిమ కాళ్లు ఏర్పాటు చేయడం నిజంగా అద్భుతమైన మరియు ప్రశంసనీయమైన కార్యం."సేవల్లో 'స్ఫూర్తి' అగ్రగామి:మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో ఈ ఏడాది కాలంలో స్ఫూర్తి ఫౌండేషన్ అందించిన సేవలు అనన్యసామాన్యం: సేవా విభాగంచేసిన కార్యక్రమాలుఆహార వితరణనిరుపేదలకు నిరంతర అన్నదాన కార్యక్రమాలుఆరోగ్యంఅత్యవసర సమయాల్లో రక్తదాన శిబిరాలువిద్యా సహాయంపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, పుస్తకాల పంపిణీనిత్యావసరాలు నిరుపేద కుటుంబాలకు సరుకులు, బట్టల పంపిణీప్రత్యేక సేవలువృద్ధుల సంరక్షణ, వికలాంగులకు కృత్రిమ కాళ్ల అమరికఈ అభినందన సభలో చిలకలపూడి సీఐ షేక్ అబ్దుల్ నబీ, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.ఎస్.ఎన్. రాధిక తదితరులు పాల్గొని ప్రసంగించారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారిలో స్ఫూర్తి ఫౌండేష న్ అధ్యక్షుడు ఎన్. ఫణికుమార్, కార్యద ర్శి బి. రాము, సభ్యులు కే. స్వర్ణలత, ఐ. సుధాకర్, కే. మణిబాబు, టి. నరేష్, జి. భాను, న్యాయవాది లంకిశెట్టి సాయి ఫణి సంతోష్, మాదిరెడ్డి అంజిబాబు తదితరులు ఉన్నారు. యువతకు రోల్ మోడల్గా నిలుస్తూ, సమాజంలో వెలుగులు నింపుతున్న "స్ఫూర్తి ఫౌండేషన్" ప్రయాణం ఇలాగే సాగిపోవాలని కోరుకుంటున్నారు.







## మార్కెట్ యార్డ్‌లో ఘనంగా మారెడ్డి భరత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఘనంగా నిర్వహించిన టీడీపీ, జనసేన నేతలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ అమర్నాథ్ యాదవ్**

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నేత, పులివెందుల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి భరత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ అమర్నాథ్ యాదవ్, ఇతర నాయకులు కేక్ కట్ చేసి భరత్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజే శారు. ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి విశేష సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వెన్నపూస భరత్ రెడ్డి, యువరాజు, మార్కెట్ యార్డ్ సిబ్బంది, వ్యాపారస్తులు, రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ కూటమి ఐక్యతను చాటారు.



## శాసనసభ స్పీకర్ కి స్వాగతం పలికిన జిల్లా నాయకులు అధికారులు


ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట

రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న , శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు,కి ఘన స్వాగతం లభించింది.రేణిగుంట జూలై 15 : ఉమ్మడి జిల్లాల పర్యటన రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి ఘన స్వాగతం పలికిన. చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, జిల్లా రెవెన్యూ అధికారి, జి నరసింహులు, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ శివ శంకర్ నాయక్, రేణిగుంట తహసీల్దార్ తదితరులు స్వాగతం పలికారు.

## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపిన మిథున్ శాలి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట

గుర్రపు స్వారీ నుంచి జీవిత పాఠాలు.. గురుకులంలో ఆకట్టుకున్న మిథున్ శాలి ఉపన్యాసంరేణిగుంట, జూలై 15 విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఉన్నత లక్ష్యాలను పెంపొందించే ఉద్దేశంతో గురుకుల పాఠశాలలో నిర్వహించిన ప్రేరణాత్మక ఉపన్యాస కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన యువ కిషోరం మిథున్ శాలి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా "గుర్రపు స్వారీ – జీవితానికి నేర్పే పాఠాలు" అనే అంశంపై ప్రసంగిస్తూ, భయాన్ని జయించడం, మనస్సును అదుపులో ఉంచుకోవడం, ఓటమిని విజయానికి మెట్టుగా మలచుకోవడం, చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఆయన ప్రసంగం విద్యార్థులను ఆకట్టుకుంది.




Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

## రేకపల్లి ఏ ఎస్ డి ఎస్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి.



ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.
1/70 చట్టం రక్షణకై, జీవో నెంబర్ 3 పునరుద్ధరణకై ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం రేకపల్లి ఏ ఎస్ డి ఎస్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్ష కార్యదర్శులు పూనెం ప్రదీప్ కుమార్, కారం సుందరయ్య పిలుపునిచ్చారు. రేకపల్లిలో జరిగే అన్ని ఆదివాసి సంఘాలు వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న ఆదివాసి నాయకులు, నిరుద్యోగ యువత, మేధావి వర్గం, ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందనీ, అధిక సంఖ్యలో ఆదివాసి నిరుద్యోగులు ఆదివాసి ప్రజానీకం పాల్గొని ఆదివాసి చట్టాలు హక్కులు రక్షణకై అందరు చేయి చేయి కలిపి జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిరుద్యోగ యువతకు రంపచోడవరంలో 22న జరిగే సభలో స్పష్టమైన హామీని ప్రకటించాలనీ, అదేవిధంగా 1/70 చట్టం రక్షణకై స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

### కోనసీమ కాయిర్ కాన్క్లేవ్-2026 ఏర్పాట్లను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్: డా. రావిరాల మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం
డా. బి.ఆర్. అంబేద్కర్ కొనసీమ జిల్లాలో జూలై 16, 17 తేదీలలో నిర్వహించనున్న కొనసీమ కాయిర్ కాన్క్లేవ్-2026 ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. రావిరాల మహేష్ కుమార్ బుధవారం అనాతవరం వేదిక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కార్యక్రమ వేదిక, అతిథుల వేదిక (డయాస్), ప్రదర్శన స్టాల్స్, సమావేశ మందిరం, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్, భద్రత, మీడియా సదుపాయాలు తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కాయిర్ పరిశ్రమ అభివృద్ధి, పారిశ్రామికవేత్తలకు వ్యాపార అవకాశాల కల్పన, ప్రభుత్వ పథకా



లపై అవగాహన, ఎగుమతుల ప్రోత్సాహం లక్ష్యంగా ఈ కాన్క్లేవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు విచ్చేసే ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.కార్యక్రమానికి హాజరయ్యే అతిథులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రదర్శన స్టాల్స్‌ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట హార్టికల్చర్ అధికారి బి. వి. రమణ బాబు సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

### రికార్డ్ స్థాయిలో...

## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న హుండీ ఆదాయం రూ.2.14 కోట్లు

### 27 రోజుల్లో భక్తుల కానుకలతో రికార్డు స్థాయి ఆదాయం.. రోజువారీ సగటు వసూళ్ల పెరుగుదల.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట
కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో భక్తుల కానుకలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో 27 రోజుల కాలానికి మొత్తం రూ.2,14,33,242 ఆదాయం వచ్చినట్లు దేవస్థాన అధికారులు వెల్లడించారు. దేవస్థాన ఛైర్మన్, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి ప్రధాన ఆలయం, శ్రీ విశ్వేశ్వర స్వామివారి ఆలయ హుండీల ద్వారా రూ.1,66,13,656,



అన్నప్రసాదం హుండీల ద్వారా రూ.48,19,586 ఆదాయం సమకూరగా, మొత్తం హుండీ ఆదాయం రూ.2.14 కోట్లకు చేరింది. గత హుండీ లెక్కింపుతో పోలిస్తే రోజువారీ సగటు ఆదాయం రూ.7,18,736 నుంచి రూ.7,93,823కు పెరగడం విశేషమని అధికారులు తెలిపారు. హుండీలలో 19 గ్రాముల బంగారం, 1 కిలో 237 గ్రాముల వెండి, అలాగే 11 దేశాలకు చెందిన 94 విదేశీ కరెన్సీ నోట్లు లభించినట్లు వెల్లడించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ధర్మకర్తలు చి. రాంబాబు, టి. సాయిప్రసాద్, చి. సత్యనారాయణ, ఎం. త్రిమూర్తులు, అర్చకులు వి. సుందర శేషావతారం పాల్గొన్నారు. పర్యవేక్షణాధికారులుగా అసిస్టెంట్ కమిషనర్ డి. సురేష్ బాబు, ఎం. రాధాకృష్ణ, బి. కిరణ్, ఎం. సత్యనారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు, వేదపండితులు, గ్రామస్థులు, పత్రికా ప్రతినిధులు, పోలీసులు, శ్రీవారి సేవకులు, కరూర్ వైశ్య బ్యాంక్ ప్రతినిధులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## నీతి నిజాయితీకి మారు పేరు ముద్రగడ.

### కోలంకలో ముద్రగడ పద్మనాభ మృతికి సంతాపం.

ప్రజాభూమి ప్రతినిధి,కాజులూరు.
నమ్మిన సిద్ధాంతం కోసం రాజీలేని పోరాటం చేసిన నేతగా తన సొంత ఆస్తులను ఖర్చుచేసి ప్రజలకి సేవ చేసిన మహోన్నత వ్యక్తి ముద్రగడ పద్మనాభ అని కోలంక గ్రామంలో పలువు కొనియాడారు.ఈమేరకు బుధవారం మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభ మృతికి కోలంక గ్రామంలో కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు సంతాపం వ్యక్తం చేశారు.పేద ప్రజల దేవుడుగా పిలువబడే మహోన్నత వ్యక్తి గుండె చప్పుడు ఇక్కడితో ఆగిపోయిందిని నాయకా మీకు జోహార్లు.. జోహార్లు... అంటూ నినాదాలు చేశారు.మీరు స్వార్థం లేకుండా చేసిన సేవ మా గుండెల్లో ఎప్పటికీ చిరస్మరణీయమని రాజకీయాలకు అతీతంగా కాజులూరు మండలం కోలంక



గ్రామ ప్రజలు తరుపున మీకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మచ్చలేని రాజకీయ నాయకుడు జి.ఎస్. రావు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి
కొవ్వూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ మాజీ అధ్యక్షుడు జి.ఎస్. రావు మృతికి సంతాపం తెలుపుతూ తాళ్లపూడి మండలానికి చెందిన పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు, మాజీ ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడుతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జి.ఎస్. రావు రాజకీయ జీవితమంతా నిజాయితీ, నిబద్ధత, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిందని కొనియాడారు. రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని, నేటి రాజకీయ నాయకులు ఆయన ఆదర్శాలను అనుసరించాలని పేర్కొన్నారు. ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన జి.ఎస్. రావు సేవలు చిరస్మరణీయమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వేగేశ్వరపురం గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరుశరామారావు, కొవ్వూరు నియోజకవర్గ కాపు సంఘం అధ్యక్షుడు సిద్ధన రాధాకృష్ణ, చెన్నా శ్రీనివాసరావు, తెలగంశెట్టి పోసిబాబు, తాళ్లపూడి మానవత టీమ్ తదితరులు పాల్గొన్నారు.



## పారాక్వాట్ గడ్డి మందు నిషేధానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధం

- రైతుల ఆరోగ్య పరిరక్షణకు స్వాగతించదగిన నిర్ణయం.
- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.
పారాక్వాట్ గడ్డి మందు వినియోగాన్ని నిషేధించే దిశగా కేంద్ర వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ ముసాయిదా ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,



పారాక్వాట్ అత్యంత విషపూరిత కలుపు నివారణ మందులలో ఒకటని,దీని వినియోగం వలన రైతులు, వ్యవసాయ కార్మికుల ఆరోగ్యంతో పాటు పర్యావరణం,నేల సారంపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.రైతుల సంక్షేమం, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య అభినందనీయమని అన్నారు. శాస్త్రవేత్తలు,వ్యవసాయ శాఖ అధికారులు సూచించే సురక్షిత ప్రత్యామ్నాయ కలుపు నివారణ పద్ధతులను రైతులు అవలంబించాలని,ప్రధాని మోదీ పిలుపు మేరకు సేంద్రీయ,ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా వరల్డ్ యూత్ స్కిల్ డే వేడుకలు

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం
మండలంలోని సున్నంవారిగూడెం గ్రామంలోని ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు బొర్రా రమేష్ అధ్యక్షతన వృత్తి విద్య అధ్యాపకులు ఎం నాగబాబు, సునీల్ ఆధ్వర్యంలో వరల్డ్ యూత్ స్కిల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఐటీ--ఐటీఈఎస్, అగ్రికల్చర్ విభాగాలకు చెందిన విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలను నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బొర్రా రమేష్ మాట్లాడుతూ, "విద్యార్థుల్లో నైపుణ్యాలే



భవిష్యత్‌కు బలమైన పునాది. వృత్తి విద్య ద్వారా ఉపాధి అవకాశాలు విస్తరించి, స్వయం ఉపాధికి మార్గం సుగమమవుతుంది" అని పేర్కొన్నారు. డిప్యూటీ ప్రధానోపాధ్యాయులు రవ్వ సుబ్బారావు విద్యార్థులకు వృత్తి విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. వృత్తి విద్య బోధకులు సునీల్, నాగబాబు తమ విభాగాల్లో విద్యార్థులు భవిష్యత్‌లో ఎలా ప్రణాళికలు రూపొందించుకోవాలో వివరించారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు జల్లి బాబురావు, తుర్రం వెంకటయ్య, ఇతర ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు బ్యాంకు సేవలపై అవగాహన

### డిపాజిట్ పథకాలు, రుణాలు, మహిళా సంఘాలకు ప్రత్యేక రాయితీలపై వివరాలు



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ గుడివాడ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ఆగిరిపల్లి శాఖలో ఖాతాదారుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ మేనేజర్ కె. ఆంజనేయులు మాట్లాడుతూ అధిక రాబడి అందించే డిపాజిట్ పథకాలతో పాటు వ్యవసాయ,



గృహ, విద్య, స్వయం ఉపాధి, చిన్న పరిశ్రమల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు దరఖాస్తు రుసుము మినహాయింపు, వడ్డీలో ఒక శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. రుణాలను సకాలంలో చెల్లించి మంచి రికార్డు కొనసాగించాలని, అలాగే డిజిటల్ బ్యాంకింగ్, బీమా, పెన్షన్, ప్రభుత్వ పథకాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ ఆర్ ఎం సంజీవరావు బి ఎం ఎం లోవరాజు ఏపిఎం దయాల రాజశేఖర్ రైతులు, మహిళా సంఘ సభ్యులు, యువత, వ్యాపారవేత్తలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించాలని, 1/70 చట్ట పరిరక్షణ కొరకు ఈనెల 20న రంపచోడవరంలో జరిగే భారీ బహిరంగ సభకు ఆదివాసీలంతా వేలాదిగా తరలిరండి.

-ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత.రామారావు పిలుపు.




ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం
ఆదివాసిల ఉద్యోగాలకు మరియు జీవన పరిరక్షణ కొరకు ఉన్న హక్కులు చట్టాలను పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించాలని అదేవిధంగా 1/70 చట్ట పరిరక్షణ కొరకు ప్రతి ఆదివాసి, అన్ని ఆదివాసి సంఘాల నాయకులు,యువత, మహిళలు కదం తొక్కుతూ ఈనెల 20న రంపచోడవరం జరిగే భారీ సభకు తరలి రావాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు పిలుపునిచ్చారు.బుధవారం నాడు స్థానిక భాస్కర థియేటర్ ప్రాంగణంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నాలుగు మండలాల విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లె రెడ్డి అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని లోత రామారావు మాట్లాడటం జరిగింది. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అధికారంలో రాగానే జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించి నిరుద్యోగ ఆదివాసీ యువతకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, నేడు దానిని పూర్తిగా మరిచిపోయారని ఆదివాసీలను మోసం చేయడం తప్ప మరొకటి కాదని మండిపడ్డారు. రంపచోడవరం జిల్లాకు వస్తున్న సందర్భంగా జీవో నెంబర్ 3 పై, 1/70 చట్ట పరిరక్షణకు తక్షణమే ప్రకటన చేయాలని ఆయన కోరారు. ఈ నెల 20 న జరిగే రంపచోడవరం లో జరిగే మహా సభకు తరలిరావాలని పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కమిటీ సభ్యులు కాక అర్జున్,, వి. ఆర్ పురం కారం లక్ష్మి, జిల్లా నాయకులు సున్నం రాజులు సీసం సురేష్, పూనెం ప్రదీప్ కుమార్, బాబు బొర్రయ్య, కారం నాగేష్, సుందరయ్య, రాజయ్య, తెల్లం తమ్మయ్య, ఇర్పా అజయ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు

## 1/70 చట్టం పరిరక్షించే భాద్యత ప్రభుత్వానిదే...




ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం
గిరిజన సంఘం నాలుగు మండలాల విస్తృత స్థాయి సమావేశం మండలంలోని స్థానిక ఉదయ భాస్కర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జాతీయ ఆదివాసీ రాష్ట్రీయ మంచ్ జాతీయ వైస్ చైర్మన్ మిడియం బాబురావుఈ హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం నాయకులు బాబు బొర్రయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నాయకులు మిడియం బాబు రావు మాట్లాడుతూ 1/70 చట్టాన్ని పరిరక్షించే భాద్యత ప్రభుత్వానిదే అని అన్నారు. చట్టాన్ని కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు లో పిటిషన్ వేయాలని డిమాండ్ చేసారు. ఆంధ్ర, తెలంగాణ ల్లో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పిటిషన్లు ఇస్తున్నాయని అన్నారు. రాజ్యాగబద్ధమైన హక్కులు సైతం పాలక ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని అన్నారు.2014 బీజేపీ ప్రభుత్వం వచ్చాక పూర్తిగా చట్టాలను సవరిస్తున్నాయని అన్నారు.ఆదివాసీలకు అన్ని హక్కులు కల్పిస్తున్నాం అని పాలక ప్రభుత్వాలు చెపుతున్నా అవి మాటలు వరకేనని చేతల్లో శూన్యం అని అన్నారు.రాజ్యాగం అనుసరించి చేయకుండా ప్రభుత్వాలు ఇష్టారీతిన వ్యవహారిస్తున్నాయని దుయ్యాబట్టారు. ప్రభుత్వం మెడలు వంచైనా తమ హక్కులు పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.


## పాఠశాల విద్య కమిటీ ఆధ్వర్యంలో యూనిఫామ్ పంపిణి :-



ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం
మండలంలోని చినార్కూరు పంచాయితీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జిన్నెలగూడెంలోని విద్యార్థులకు పాఠశాల విద్య కమిటీ ఆధ్వర్యంలో విద్యా సంవత్సరం 2026-2027కు సంబంధించిన విద్యార్థుల యూనిఫామ్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. కన్నారావు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ బడికి ప్రతి రోజు పంపించాలనీ, అలాగే మన గ్రామంలో బడిబయట పిల్లలు లేకుండా చూడవలసిన బాధ్యత మీ అందరి పై ఉందని తెలిపారు మీ పిల్లల భవిష్యత్ ను మార్చే అక్షరాలు లక్షలు కన్న మిన్న అని చెప్పారు. ఈ కార్యక్రమం పాఠశాల విద్య కమిటీ చైర్మన్ కుంజా. లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు తుష్టి. నాగరాజు, పాయం. కస్తూరి, పొడియం. కన్నారావు, పాయం. సీతారామయ్య, ధర్ముల. వెంకమ్మ, కుంజా. ముత్తమ్మ, పాయం. లక్ష్మి, పూసం. ఆనంద్ పాల్గొన్నారు.ద

## ఘనంగా శ్రీ బాలాత్రిపుర సుందరి సమేత అగస్త్యేశ్వరస్వామి పుష్పరోత్సవం.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం
రామచంద్రాపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవంలో భాగంగా చివరిరోజుగా స్వామివారి శ్రీ పుష్పరో త్సవం కార్యక్రమాలను వేద పండితులు వీరావధాని బ్రహ్మత్వంలో , ఆలయ అర్చకులు కొత్త లంక ఎర్రయ్య శాస్త్రి వారిచే పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినారు. ఈమేరకు బుధవారం సాయంత్రం అక్కిరాజు చే భక్తి సంగీత



విభావరి కార్యక్రమం,తదుపరి శ్రీ పుష్పోత్సవం కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాలొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. ఈ కార్యక్రమాలన్నీ ఈవో సత్యనారాయణ, ఆలయ ధర్మకర్తల మండలిచైర్మన్ చెరుకుపల్లిగణేష్ శర్మ , సభ్యులు వెంకట వరహగిరి, సుతాపల్లి వీరబాబు, బద్రి, ఆదివరపు దుర్గాప్రసాద్, వాసంశెట్టి సత్యనారాయణ, శాఖ వీరన్న, లంక సత్యనారాయణ, సత్యవాడ శ్రీహరిపంతులు, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజాభూమి

జనరల్ 14

గురువారం 16 జూలై 2026


## ఔషధ మొక్కల ప్రోత్సాహంలో గాడ్సన్ సొసైటీకి ఉత్తమ సేవా అవార్డు




ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

సుగంధ, ఔషధ మొక్కల సాగు రైతులకు అదనపు ఆదాయంతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుందని, ఈ రంగంలో స్వచ్ఛంద సంస్థలు మరింత ముందుకు రావాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సులో సుగంధ, ఔషధ మొక్కల పెంపకం, మార్కెటింగ్ రంగంలో విశేష సేవలు అందించినందుకు గాడ్సన్ సోషల్ సర్వీస్ సొసైటీకి ఉత్తమ సేవా అవార్డును ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్ సుగంధ, ఔషధ మొక్కల బోర్డు ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆవుల చంద్రశేఖర్ చేతుల మీదుగా ఈ అవార్డును సంస్థ డైరెక్టర్ కోలేటి పాల్ రమేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా కాసా సంస్థ మాజీ రీజినల్ కోఆర్డినేటర్ పి.ఎస్. వరకుమార్, పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్ రమేష్‌ను అభినందించారు.

### గుండె దడను నిర్లక్ష్యం చేయొద్దు..

## ప్రాణాపాయం తప్పదని వైద్యుల హెచ్చరిక




ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

గుండె స్పందనలో అసాధారణతలు (అరిథ్మియాలు) కనిపించినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ కార్డియాక్ ఎలక్ట్రోఫిజియాలజిస్ట్, హార్ట్ ఫెయిల్యూర్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎం.ఎస్. చంద్రమౌళి హెచ్చరించారు. బుధవారం ఏలూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుండె దడ, వేగంగా లేదా నెమ్మదిగా కొట్టుకోవడం, తల తిరగడం, స్పృహ కోల్పోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. యశోద ఆసుపత్రిలో అత్యాధునిక ఎలక్ట్రోఫిజియాలజీ సేవల ద్వారా క్యాథెటర్ అబ్లేషన్, పేస్‌మేకర్ అమరిక, ఐసీడీ, కార్డియాక్ రీసింక్రొనైజేషన్ థెరపీ వంటి చికిత్సలను విజయవంతంగా అందిస్తున్నట్లు తెలిపారు. సరైన సమయంలో పరీక్షలు, చికిత్సలు చేయించుకుంటే గుండె లయ సమస్యల నుంచి పూర్తిస్థాయిలో కోలుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ మార్కెటింగ్ మేనేజర్ బాల వీరభద్ర నల్లం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ప్రవీణ్ అబ్బదాసరి పాల్గొన్నారు.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి నారా లోకేష్



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కుటుంబాన్ని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బుధవారం పరామర్శించారు. ఇటీవల మరణించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నానమ్మ, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తల్లి పుట్టా పోలమ్మ మృతి పట్ల ఆయన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కడప జిల్లా మైలవరం మండలం చిన్న కొమ్మర్ల సమీపంలో దాల్మియా సిమెంట్ రెండో ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా ప్రొద్దుటూరుకు చేరుకుని పుట్టా సుధాకర్ యాదవ్ నివాసానికి వెళ్లారు. అక్కడ పుట్టా పోలమ్మ చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. అనంతరం పుట్టా సుధాకర్ యాదవ్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌తో మాట్లాడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మంత్రి సవిత, పొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి, జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి భూపేష్ రెడ్డి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవని వంటిదని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థ సారథి అన్నారు. ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామ సచివాలయంలో ఇటీవల వైద్యం చేయిం చుకున్న సుమారు 20 మంది బాధిత కుటుంబాలకు రూ.11 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్య భద్రతకు వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. 109 ఆరోగ్య సేవల ద్వారా గ్రామ స్థలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. నూజివీడు నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు రూ.15 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య పరికరాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్. వేణు, తహసీల్దార్, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చెయ్యాలి

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

మండల పార్టీ అధ్యక్షులు గద్దె రఘుబాబు ఆధ్వర్యంలో ముసునూరులో మండల పార్టీ సమావేశం నిర్వహించబడింది. ఇందులో ముఖ్యంగా రెండు తీర్మానాలను బలపరచడం జరిగినది. మొదటిగా చింతలపూడి ఎత్తిపోతల ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి రైతులకు త్వర తగ తి న సాగునీరు ఇవ్వాలని తీర్మానించారు. రెండవది నూజివీడు నుండి ఏలూరు వెళ్లే ప్రయాణికుల నుండి వచ్చిన వినతులను దృష్టిలో పెట్టుకుని రోడ్డును వెంటనేవేయించవలసిందిగా తీర్మానించడం జరిగింది. ముఖ్యంగా మరో మూడు నెలల్లో జరగబోయే



పంచాయతీ ఎన్నికల్లో ప్రతి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగరవేయాల్సిందిగా ఆదేశించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అందరూ కలిసికట్టుగా పనిచేసే ఏకతాటి మీదకు రావాల్సిందిగా కోరారు. కొంతమంది రైతులు ట్రాన్స్ఫార్మర్ల కొరత ఉందని తెలియజేయగా వారికి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి 16 గ్రామాల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు జిల్లా అనుబంధ కమిటీలు నాయకులు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లు అందరూ హాజరై హర్షం వ్యక్తం చేశారు

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై ఎంపీడీవో తనిఖీ



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యాలు తదితర మౌలిక వసతులను పరిశీలించి నిర్దేశిత ప్రొఫార్మాలో నివేదిక పంపించేందుకు చేపట్టిన ప్రక్రియలో భాగంగా ఎంపీడీవో అబ్దుల్ సలాం బుధవారం తోటపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించి సంబంధిత వివరాలను నమోదు చేసి నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

## సీబీజీ పరిశ్రమతో అభివృద్ధి, ఉద్యోగాలే లక్ష్యం

ప్రజాభూమి ప్రతినిధి–అగిరిపల్లి

అగిరిపల్లి మండలం తోటపల్లిలో నిర్వహించిన గ్రామసభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, సీబీజీ పరిశ్రమ ఏర్పాటు ద్వారా ప్రాంతీయ అభివృద్ధితో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పరిశ్రమకు సంబంధించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడానికే గ్రామసభ నిర్వహించామని, పరిశ్రమ వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. సీబీజీ ప్లాంట్లను పరిశీలించిన ప్రాంతాల్లో ఎలాంటి దుర్వాసన లేదా ఆరోగ్య సమస్యలు లేవని వివరించారు. స్థానికుల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తామని, ప్రజల నిర్ణయాన్ని గౌరవిస్తామని మంత్రి పేర్కొన్నారు. చర్చికి



సంబంధించిన అంశంలో కూడా చర్చ్ ప్రతినిధుల అభిప్రాయాన్నే గౌరవించామని తెలిపారు.

## నిద్రిస్తున్న భార్యాభర్తలపై మచ్చుగొత్తితో దాడి

### ఇరువురికి తీవ్ర గాయాలు

ప్రజాభూమి ప్రతినిధి–పులివెందుల

పట్టణంలోని అంబకపల్లి రోడ్డు చాకలి కాలనీలో మిద్దెపై నిద్రిస్తున్న భార్యాభర్తలు రవి, ముని కాంతలపై మచ్చుకొత్తి తో దాడి చేయడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు రజక కాలనీకి చెందిన రవి,మునికాంతమ్మలు భార్యాభర్తలు. రవి చిన్నమ్మకు అనారోగ్యంగా ఉండడంతో ఆమెకు హైదరాబాదు తీసుకుపోయి మెరుగైన చికిత్స చేయించాలని చిన్నాన్న ఓబులేసును రవి మందలించాడు. దీంతో ఓబులేసు మా కుటుంబ విషయంలో జోక్యం చేసుకోవడానికి నువ్వు ఎవరు అంటూ ఆగ్రహంతో మిద్దెపై నిద్రిస్తున్న రవి,మునికాంతమ్మలను మచ్చుగొత్తితో దాడి చేశారు. ఈ దాడిలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. రవి కుటుంబ సభ్యులు స్థానికులు హుటాహుటిన వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించినట్లు ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు. దాడి అనంతరం రవి కుటుంబ సభ్యులు ఓబులేసు పై దాడికి



పాల్పడ్డారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన ఆశాకిరణం - యువనేత దండి నరేంద్ర

- ప్రతి గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలకు పరిష్కారమవుతున్న జనసేన నేత –
- ఇన్చార్జ్ పదవికి అర్హుడంటూ జనం బల్లగుద్ది చెబుతున్న మాట.

ప్రజా భూమి ప్రతినిధి–శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి నియోజకవర్గ రాజకీయాల్లో జనసేన పార్టీకి కొత్త జోష్ నింపుతూ, ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్న యువనేతగా దండి నరేంద్ర దూసుకెళ్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ.. సమస్యలపై పోరాటం: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వారానికి మూడు గ్రామాల చొప్పున ప్రణాళికాబద్ధంగా పర్యటిస్తూ ప్రతి గ్రామానికి, ప్రతి గడపకు వెళ్లి ప్రజల కష్టసుఖాలను స్వయంగా తెలుసుకుంటున్నారు. ప్రజలు చెప్పే సమస్యలను



ఓపికగా విని, వాటిని వెంటనే ప్రభుత్వ అధికారుల దృష్టికి, అదేవిధంగా జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తున్నారు.

గిరిజనులకు అండగా: మారుమూల గిరిజన తండాలు, కాలనీల్లోని చిన్న చిన్న సమస్యలను సైతం చిన్నచూపు చూడకుండా తన సొంత ఖర్చులతో, తన పలుకుబడితో పరిష్కరిస్తూ గిరిజనులకు పెద్ద అండగా నిలుస్తున్నారు. అందుకే ఆయన వస్తే చాలు తమ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని గిరిజన ప్రజలు భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు నిజమైన వారసుడు: జనసేన కండువాను కేవలం భుజాన వేసుకోవడం కాదు, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో దండి నరేంద్ర ముందుంటున్నారు. పదవుల కోసం కాకుండా సేవ కోసమే రాజకీయం చేస్తున్న ఆయన నిబద్ధత, నిజాయితీ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు అందుకుంటోంది. దీంతో పవన్ కళ్యాణ్ దృష్టిలో సైతం ఈ యువనేత మంచి మార్కులు కొట్టేస్తున్నారు.

ఇన్చార్జ్ గా దండి నరేంద్రనే కావాలి – రాబోయే రోజుల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ గా బాధ్యతలు చేపట్టేందుకు అన్ని అర్హతలు ఉన్న నాయకుడు దండి నరేంద్ర అని నియోజకవర్గ ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. "ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు, మా కష్టంలో తోడుగా ఉండే నాయకుడు దండి నరేంద్ర లాంటి వ్యక్తి మాకు ఇన్చార్జ్ గా వస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది. సమస్యలన్నీ పరిష్కారమవుతాయి" అని ప్రజలు కోరుకుంటున్నారు. కాబట్టి జనసేన అధిష్టానం, ముఖ్యంగా పవన్ కళ్యాణ్ గారు ఈ యువనేత సేవలను, ప్రజల్లో ఉన్న ఆదరణను గుర్తించి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ గా దండి నరేంద్రకు తగిన బాధ్యతలు అప్పగించాలని నియోజకవర్గ ప్రజలు, జనసైనికులు, వీరమహిళలు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

## రొయ్యల రైతుల సంక్షేమమే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత

- రొయ్యల సాగు రంగంలో పారదర్శకత, శాస్త్రీయ విధానాలతో స్థిరత్వం తీసుకొస్తాం
- వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి/విజయవాడ

రాష్ట్రంలోని రొయ్యల రైతుల సంక్షేమాన్ని పరిరక్షించడం కూటమి ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత అని వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రొయ్యల ఫీడ్ ధరలు, రొయ్యల కొనుగోలు ధరలు, ఆక్వాకల్చర్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రైతులు, ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులు, ఎగుమతిదారులు, శాస్త్రవేత్తలు, సంబంధిత శాఖల అధికారులతో బుధవారం పెనమలూరు లోని మత్స్యశాఖ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు సంక్షేమానికే పెద్దపీట వేస్తుందని, ముఖ్యంగా రొయ్యల రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు శాశ్వత పరిష్కారాల అమలుకు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. ఈ లక్ష్యంతో అన్ని వర్గాల భాగస్వాములతో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తూ, ఆచరణ సాధ్యమైన, శాస్త్రీయ ఆధారిత విధానాలను రూపొందించాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. రొయ్యల ఫీడ్ ధరల నిర్ణయంలో పూర్తి పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ముడి పదార్థాల వాస్తవ ధరలు, శాస్త్రీయ ప్రమాణాలు, నిపుణుల సిఫార్సుల ఆధారంగా ఫీడ్ ధరలను నిర్ణయించే పారదర్శక విధానాన్ని అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, వాస్తవ పరిస్థితులపై రైతులకు ఎప్పటికప్పుడు సరైన సమాచారం అందించాలని, అపోహలు, తప్పుడు ప్రచారానికి తావులేకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. రొయ్యల సాగు వ్యయాన్ని తగ్గించేందుకు అవసరమైన విధానపరమైన అంశాలపై కేంద్ర ప్రభుత్వంతో నిరంతర సమన్వయం కొనసాగించాలని సూచించిన మంత్రి, ఫీడ్ తయారీలో కీలకమైన సోయాబీన్ మీల్ దిగుమతులు, దేశీయంగా ఫిష్ మీల్ లభ్యత పెంపు వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర ప్రతిపాదనలు పంపి అవసరమైన విధానపరమైన మద్దతు పొందేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ఆక్వాకల్చర్ రంగం ప్రపంచస్థాయిలో మరింత పోటీతత్వాన్ని సాధించాలంటే రైతులు, ఫీడ్ తయారీ సంస్థలు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు, శాస్త్రవేత్తలు, ప్రభుత్వ యంత్రాంగం పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరగడం, ఉత్పత్తి వ్యయం తగ్గడం, ఆక్వాకల్చర్ రంగం దీర్ఘకాలికంగా స్థిరపడేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. చివరగా మంత్రి మాట్లాడుతూ, రైతు సంక్షేమం, ఆక్వాకల్చర్ రంగ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పారదర్శక విధానాలు, శాస్త్రీయ నిర్ణయాలు, అన్ని వర్గాల సహకారంతో ఆంధ్రప్రదేశ్‌ను రొయ్యల ఉత్పత్తి, ఎగుమతుల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## సమ్మిళిత పట్టణాభివృద్ధిపై ఏపీ ఎంఓయూ

- యూఎన్ హ్యాబిటాట్ తో ఏపీ ప్రభుత్వ ఒప్పందం
- సీఎం చంద్రబాబు– యూఎన్ హ్యాబిటాట్ ఈడీ సమక్షంలో ఎంఓయూ

ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

రాష్ట్రంలో సమ్మిళిత పట్టణాభివృద్ధిని ప్రోత్సహించేలా ఏపీ ప్రభుత్వం– ఐక్యరాజ్య సమితికి చెందిన యూఎన్ హ్యాబిటాట్ మధ్య కీలకమైన అవగాహనా ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, యూఎన్ హ్యాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనక్లాడియా రోస్బాక్ ల సమక్షంలో ఈ వ్యూహాత్మక ఒప్పందాన్ని ఏపీ పురపాలక శాఖ–యూఎన్ హ్యాబిటాట్ సంస్థలు కుదుర్చుకున్నాయి. ఆమె సింగపూర్ నుంచి వర్చువల్ గా ఈ ఎంఓయూ కార్యక్రమానికి హాజరయ్యారు. సర్జ్ ఏపీ, రైజ్ ఏపీ, అప్ లిఫ్ట్ ఏపీ విధానాల్లో భాగంగా అమరావతిలో పట్టణ వ్యవహారాలపై ఓ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటు చేయడంతో పాటు పేదరిక నిర్మూలన, పట్టణ పేదల జీవనోపాధిని మెరుగుపరచటం లాంటి అంశాలను చేపట్టేలా ఈ ఒప్పందం చేసుకున్నారు. ప్రాంతీయ ఆర్థిక వృద్ధి కోసం వ్యూహాత్మక పట్టణ ప్రణాళిక, వాతావరణ మార్పులను తట్టుకునేలా సుస్థిర పర్యావరణ వ్యవస్థల నిర్మాణం, డిజిటల్ గవర్నెన్సు, మున్సిపల్ ఫైనాన్స్ తో పాటు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై ఏపీ ప్రభుత్వం– యూఎన్ హ్యాబిటాట్ తో కలిసి పనిచేయనుంది. దీంతో పాటు 2028 లో మెక్సికోలో జరుగనున్న 14వ వరల్డ్ అర్బన్ ఫోరమ్ సదస్సులో ఏపీ విజయాలను ప్రపంచవేదికపై ప్రదర్శించాలని నిర్ణయించారు.

**అమరావతిలో గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీసెస్**

అమరావతి రాజధాని నిర్మాణంలో ప్రపంచంలోని అత్యుత్తమ విధానాలను అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గ్రీన్ ఫీల్డ్ నగరంగా అమరావతిని నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. సర్జ్ ఏపీ, రైజ్ ఏపీ, అప్ లిఫ్ట్ ఏపీ సహా పట్టణ పేదరిక నిర్మూలనపై యూఎన్ హ్యాబిటాట్ తో కుదుర్చుకున్న ఒప్పందం చారిత్రాత్మకం అవుతుందని సీఎం అన్నారు. జీరో పావర్టీ పై ఓ రోడ్ మ్యాప్ నిర్దేశించుకుని ఏపీ ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం అన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని యూఎన్ హ్యాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు సీఎం వివరించారు. అర్బన్ ప్లానింగ్ సహా ఆర్థికాభివృద్ధి పై మంత్లీ ఎకనామిక్ రిపోర్టుల ద్వారా ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకుంటున్నట్టు తెలిపారు. బయోడైవర్సిటీని సంరక్షించేలా గ్రీన్ ఎనర్జీ విద్యుత్ ఉత్పత్తి కోసం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టామన్నారు. అర్బన్ ప్లానింగ్, లివబిలిటీ, డిజిటల్ గవర్నెన్సులో ఏపీ అగ్రస్థానంలో ఉందని సీఎం వివరించారు. డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. బెస్ట్ ప్రాక్టీసెస్ బ్రాండ్ అంబాసిడర్ గా తాను వ్యవహరిస్తానని



సీఎం అన్నారు. మరోవైపు రాజధాని అమరావతి నిర్మాణం సీఎం చంద్రబాబు విజన్ కు ప్రతిరూపంగా ఉందని, ఏపీ -యూఎన్ హ్యాబిటాట్ మధ్య కుదిరిన ఒప్పందం చారిత్రాత్మకమని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనక్లాడియా రోస్బాక్ వ్యాఖ్యానించారు. వ్యర్థాల నిర్వహణ, వాయు కాలుష్య నియంత్రణ, బహిరంగ ప్రదేశాల అభివృద్ధి తదితర అంశాలపై ఏపీతో కలిసి పనిచేస్తామని అన్నారు. 2036 నాటికి పునరుత్పాదక ఇంధన రంగంలోనూ సమూల మార్పులు వచ్చేలా ఒప్పందం సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.